




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 117: శనివారం 13 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## విజన్‌తో ముందుకెళ్తున్నాం..

### అద్భుతాలు సాధిస్తున్నాం

అద్భుత ఐటీ నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి

గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం

కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు




**విశాఖపట్టణం :** ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు

మిగతా 2 లో



## 10 మంది

## లోయలో పడ్డ బస్సు..

# దుర్మరణం

### అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

### చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

అల్లూరిజిల్లా : అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూ-సుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను



మిగతా 2 లో

## బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి



మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్, మంత్రులు



## భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య

.. వివరాలు 2లో



## లోకాయుక్త అమలులో విఫలం

మరోమారు దీక్షకు అన్నా హజారే నిర్ణయం

స్వగ్రామం రాలేగావ్ సిద్ధిలో 30న దీక్ష

.. వివరాలు 2లో



## దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కు బిగ్ షాక్

అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ

మద్యం బాటిళ్లు, హుక్కాలు స్వాధీనం

.. వివరాలు 2లో

## దేశంలో రెండుదశల్లో

# జన గణన

### రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం



.. వివరాలు 3లో

### డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం

పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు

బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు

పీఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం

నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్

ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు

రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక

కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు.. వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు.





## విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

### నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు

### లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ :** విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో

మిగతా 3 లో

## అంధుల మహిళా క్రికెటర్లకు

# పవన్ అభినందనలు

ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున చెక్కుల అందచేత

శిక్షకులకు 2లక్షల చొప్పున చెక్కులు పంపిణీ

క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ

కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు



**అమరావతి :** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు

# విజన్‌తో ముందుకెళ్తున్నాం..

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం‘అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు

అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది.



కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

### కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్

ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టెక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెటెడ్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం

మొదటి పేజీ తరువాయి

బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని,





పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాంరతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి

## మృథుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

## ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్, మంత్రులు

**అల్లూరిజిల్లా :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు.అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంపై ఆంధప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# మరోమారు ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. డిసెంబర్ 18,19 తేదీల్లో ఆయన న్యూఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు వెలగపూడి సచివాలయంలోని హెలిప్యాడ్ నుండి విజయవాడ ఎయిర్‌పోర్టుకు ఆయన చేరుకుంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఎయిర్‌పోర్టు నుండి ఢిల్లీకి సీఎం చంద్రబాబు బయలుదేరి వెళ్లనున్నారు. ఆ రోజు రాత్రి 7.45 గంటలకు ఆయన ఢిల్లికి చేరుకుంటారు. అనంతరం 8.30 గంటలకు వన్ జనపథ్‌కు చేరుకుంటారు. ఆ రాత్రి అక్కడే ఆయన బస చేయనున్నారు. 19వ తేదీ సాయంత్రం 6.40 గంటలకు ఢిల్లీ నుండి తిరిగి విజయవాడకు సీఎం చంద్రబాబు పయనం కానున్నారు. 18వ తేదీ రాత్రి.. కేంద్రంలోని పలువురు కీలక నేతలతోపాటు.. ఉన్నత స్థాయి అధికారులను సీఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ మరునాడు సాయంత్రం వరకు సీఎం చంద్రబాబు ఢిల్లీలోనే ఉండనున్నారు. పార్లమెంట్ హౌస్‌లో పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశం కానున్నట్లు సమాచారం. ఎపీకి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్రానికి అవసరమైన కేంద్ర నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులతోపాటు ఆమోదం తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 18వ తేదీ రాత్రి కేంద్రంలోని పలువురు అత్యున్నత స్థాయి నేతలతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారని తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు సీఎం చంద్రబాబు నాయుడు న్యూఢిల్లీ చేరుకోనున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకొంది.

# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు



మొదటి పేజీ తరువాయి

రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# పర్సనల్ రైట్స్ కాపాడండి

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన పవన్ కళ్యాణ్

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పర్సనల్ రైట్స్ కాపాడుకోవడానికి న్యాయస్థానంలో పవన్ తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపింది హైకోర్టు. ఈ సందర్భంగా సోషల్ మీడియా సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హక్కులను ఉల్లంఘించే విధంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో ప్రచారం జరుగుతోందని పిటిషన్‌లో పేర్కొనడంతో, ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. వ్యక్తిత్వ హక్కులను కాపాడటం అత్యంత అవసరం, హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన సోషల్ మీడియా అకౌంట్లపై వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలని ఆయా కంపెనీలకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే, పవన్ తరపు న్యాయవాది రెండు రోజుల్లోగా ఈ ఉల్లంఘనలకు సంబంధించిన వివరాలు, లింక్‌లు, స్క్రీన్‌షాట్లు తదితర సమాచారాన్ని సోషల్ మీడియా సంస్థలకు అందజేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వివరాలు అందిన వెంటనే ఆ కంపెనీలు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 22కి వాయిదా వేసింది

# దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్

## అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ

## మద్యం బాటిళ్లు, హుక్కాలు స్వాధీనం

**హైదరాబాద్ :** దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్ తగిలింది. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ ద పెండెంట్ ఫామ్‌హౌస్‌లో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరైనట్లు సమాచారం. ఈ క్రమంలో బర్త్ డే పార్టీని రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు నిలిపివేశారు. జన్మదిన వేడుక జరుపుకోవడానికి పోలీసుల నుంచి దువ్వాడ మాధురి శ్రీనివాస్ ఎలాంటి పర్మిషన్ తీసుకోకపోవడంతోనే భగ్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పార్టీలో అక్రమ మద్యాన్ని కూడా పోలీసులు పట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బర్త్ డే పార్టీలో 10 స్కాచ్ బాటిళ్లు, ఐదు హుక్క బాటిళ్లను ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దువ్వాడ మాధురి శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

# దేశంలో రెండుదశల్లో జనగణన

**డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం**
**పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు**
**బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు**
**పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు**
**పీఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం**
**నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్**
**ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు**
**రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక**
**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు.. వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ :** చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ పక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన పక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ పక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్‌ఆర్‌ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది. కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.


# విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

మొదటి పేజీ తరువాయి

సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ ఈ సందర్భంగా ప్రస్తావించారు. కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభ సమయంలోనూ టికెట్ ధరలను నియంత్రించిన సంగతిని పార్లమెంట్‌కు తెలియజేశారు. ఈశాన్య, దక్షిణాదిలోని 25 రూట్లలో టికెట్ల ధరలను స్థిరంగా ఉంచేందుకు 'ఫేర్ సే ఫుర్సత్' స్కీమ్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

# లోకాయుక్త అమలులో విఫలం

**మరోమారు దీక్షకు అన్నా హజారే నిర్ణయం**
**స్వగ్రామం రాలేగావ్ సిద్దిలో 30న దీక్ష**



**పుణె :** మరోమారు నిరాహారదీక్షకు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే సిద్ధమవుతున్నారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే వెల్లడించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఈ చట్టం చాలా కీలకమని.. అయితే పదే పదే హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు 88 ఏళ్ల హజారే తెలిపారు. ఇప్పుడు తాను చేపట్టే నిరాహార దీక్షయే తన ఆఖరి నిరసన అవుతుందేమోనన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్నా హజారే 2022లో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేశారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో నిరసనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఓ కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర శాసనసభలోని ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాయి. అయితే.. ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఫడణవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో తాను నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఇన్నేళ్లవుతున్నా మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయట్లేదో తెలియట్లేదని విమర్శించారు.

# భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

**సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం**
**అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ :** ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీంకోర్టు శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది.

భూకంపం సంభవించినప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

# 75లోకి అడుగిడిన తలైవా రజనీకాంత్

**ప్రధాని మోడీ ప్రత్యేక అభినందనలు**

**చెన్నై :** సూపర్ స్టార్ రజనీకాంత్ శుక్రవారం 75వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తలైవాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం రజనీకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. '75వ పుట్టినరోజు సందర్భంగా తిరు రజనీకాంత్‌జీకి శుభాకాంక్షలు. ఆయన నటన ఎన్నోతరాలుగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. తన స్టైల్‌తో ఎన్నో ప్రశంసలు పొందారు. విభిన్న పాత్రలు చేస్తూ సినిమా ఇండస్ట్రీలో శాశ్వత స్థానాన్ని సొంతం చేసుకున్నారు. 75వ పుట్టినరోజు చేసుకుంటోన్న సంవత్సరంలోనే ఆయన ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు పూర్తికావడం విశేషం. ఆయన ఇలానే మంచి ఆరోగ్యంగా ఉంటూ ప్రేక్షకులను అలరించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# పాక్‌లో సంస్కృతం పట్ల మోజు

**లాహోర్ వర్సిటీలో బోధన**

**లాహోర్ :** పాక్‌లో ఆసక్తికర పరిణామం వెలుగులోకి వచ్చింది. దేశ విభజన తరువాత తొలిసారిగా లాహోర్ యూనివర్సిటీ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్‌లో సంస్కృతం కోర్సును ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు మహాభారతం, భగవద్గీతలోని సంస్కృత శ్లోకాలను నేర్చుకుంటున్నారు. ఈ కోర్సును ఫోర్మన్ క్రిస్టియన్ కాలేజ్ ప్రొఫెసర్ షహీద్ రషీద్ ముందుండి నడిపిస్తున్నారు. మొదట్లో సంస్కృతంపై మూడు నెలల పాటు నిర్వహించిన వర్క్‌షాపునకు మంచి స్పందన రావడంతో పూర్తిస్థాయి యూనివర్సిటీ కోర్సును ప్రారంభించామని తెలిపారు. 2027 నుంచి ఏడాది కాల వ్యవధి గల పూర్తిస్థాయి కోర్సును కూడా అందించే యోచనలో ఉన్నామని అన్నారు. దక్షిణాసియా ఉమ్మడి సాహిత్య చరిత్ర తెలుసుకునే దిశగా ఇది కీలక ముందడుగు అని వ్యాఖ్యానించారు. సంస్కృతం అంటే ఏదో ఒక మతానికి సంబంధించినది కాదని, ఈ ప్రాంత ఉమ్మడి సాంస్కృతిక చరిత్ర అని అన్నారు.

# భారత పౌరసత్వం వదులుకున్న 9లక్షల మంది

**పార్లమెంటుకు వెల్లడించిన విదేశీ వ్యవహారల మంత్రి**

**న్యూఢిల్లీ :** గత ఐదేళ్లలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంటులో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విదేశీ పౌరసత్వాన్ని పొందుతున్న భారతీయుల సంఖ్య మరింత పెరిగిందని.. గడిచిన ఐదేళ్లలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని కేంద్రమంత్రి కీర్తివర్ధన్ సింగ్ పేర్కొన్నారు. భారత పౌరసత్వం విషయంలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదులుకొనే వ్యక్తుల వార్షిక రికార్డులను ప్రభుత్వం భద్రపరుస్తోందని తెలిపారు. ఆ రికార్డుల ప్రకారం.. 2011-2019 మధ్య 11,89,194 మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని తెలిపారు. గత 14 సంవత్సరాల్లో భారత్‌లోని 20 లక్షలకు పైగా ప్రజలు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నట్లు డేటా సూచిస్తోంది. దీంతో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్యలో పెరుగుదల కనిపిస్తున్నట్లు విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాల కోసం భారత్ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్లకు ఆకర్షితులై అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల బారిన పడుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇటీవల ఇటువంటి కేసులు తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటిలో చాలావరకు సోషల్ మీడియాలో ఉద్యోగ ఆఫర్లను నమ్మడంతోనే మొదలవుతున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటివి నివారించడానికి సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ప్రకటనల ద్వారా విదేశాంగ శాఖ యువతకు అవగాహన కల్పిస్తోందన్నారు. నమోదు కాని ఏజెంట్లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 2025 నాటికి 3,505 నమోదుకాని ఏజెంట్ల వివరాలను ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచామన్నారు.

# కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

**సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు**



**ముంబై :** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు. పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

# పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

**కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?**

**న్యూఢిల్లీ :** ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్లముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది. సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.



సంపాదకీయం

# పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్

తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవరు గెలిచినా గ్రామ అభివృద్ధిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢల్లీ, చెన్నె, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటంÑ 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటంÑ చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్ధిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# వెలగిండ పూర్తి కాకుండానే జాతికి అంకితం



- జగన్ నిర్వాకానికి ఇది పరాకాష్ట
- రైతులతో కలిసి ప్రాజెక్టు పనులను పరిశీలన
- పరిస్థితిని రైతులకు వివరించిన మంత్రి నిమ్మల

ఒంగోలు,డిసెంబర్12:

జగన్ వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే నాటికి ఇంకా రూ.4వేల కోట్ల విలువైన పనులు పెండిరగ్‌లో ఉన్నాయని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానా యు డు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే, పూర్తి చేసినట్టు జాతికి అంకితం చేసి దగా, మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని అన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా.. జగన్ విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ లైనింగ్ పనులను రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. టన్నెల్‌లో 18 కి.మీ ప్రయాణించి క్లిష్టమైన లైనింగ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు.'వెలిగొండ ప్రాజెక్టులో జగన్ చేసిన తప్పిదాలు, దగా, మోసం, జిల్లా రైతులకు తెలియాలనే.. రైతులతో కలసి సమీక్ష నిర్వహించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెడ్ రెగ్యులేటర్‌లో 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు, 18 నెలల్లోనే టన్నెల్‌లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశాం. ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా, గ్యాంట్రీల సంఖ్య పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం. ఫీడర్ కెనాల్‌లో 45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా.. ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తి చేశాం. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.456 కోట్లతో టెండర్లు పూర్తి చేశాం. ఈ డిసెంబర్‌లోనే పనులు మొదలు పెట్టి, సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం. తీగలేరు కెనాల్‌కు సంబంధించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి, గేట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నల్లమల సాగర్ ముంపుతో 9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టాం. మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి, లైనింగ్ పనులు చేస్తున్నాం.

# ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై బాబు ఏరియల్ సర్వే



## అధికారులో పనుల ప్రగతిపై ఆరా

విశాఖపట్టణం,డిసెంబర్12 :

ఉత్తరాంధ్రలో నిర్మితమవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం హెలికాప్టర్ ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాల్ని ఆయన పరిశీలించారు. అలాగే విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో జరుగుతున్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో మాట్లాడి ఆరా తీశారు. ఇక భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్‌పూర్ ` విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టులపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు.పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో కీలకమైన ప్రాజెక్టుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్‌పూర్ ` విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టుల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర సీఎస్ విజయానంద్, శ్రీకాకుళం,

విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీఈఆర్ మాస్టర్ ఎª`లాన్ అజెండాపై సమావేశంలో చర్చించారు.

# ఆర్టీసీని గాడిలో పెడుతున్నాం

- ఎంది ద్వారకా తిరుమల రావు వెల్లడి

విజయవాడ,డిసెంబర్12 :

ప్రభుత్వ సహకారంతో పలు సంస్థల నుంచి ఆర్టీసీ తీసుకున్న రుణాలను సకాలంలో తీర్చుతున్నామని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను క్రమంగా పరిష్కరిస్తూ వస్తున్నట్లు చెప్పారు. గతంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంతో అనేక సమస్యలు వచ్చాయన్న ఎండీ.. కూటమి ప్రభుత్వ సహకారంతో సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ప్రధాన ఉద్యోగ సంఘం ఎన్ఎంయూఏ ద్వితీయ రాష్ట్ర మహాసభలకు తిరుమలరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ సహా అన్ని జిల్లాల ఎన్ఎంయూఏ నేతలు, పెద్దఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న స్త్రీ శక్తి పథకాన్ని ఆర్టీసీ ఉద్యోగులు విజయవంతం చేశారన్న ఎండీ ద్వారకా తిరుమలరావు.. స్త్రీ శక్తి పథకం సమర్థంగా అమలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు అభినందించినట్లు చెప్పారు. స్త్రీ శక్తి పథకం విజయవంతం చేయడంలో డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది కృషి అమోఘమని ప్రశంసించారన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు 7శాతం పెరిగాయన్న ద్వారకా తిరుమలరావు.. ఏపీఎస్ ఆర్టీసీలో మాత్రం ప్రమాదాలు 9 శాతం తగ్గాయన్నారు. సీఎం చంద్రబాబు అంగీకరించడంతో ఆర్టీసీలో 7వేల మందికి పదోన్నతులు వచ్చాయని, రిటైర్డ్ ఉద్యోగులకు విలీనం తర్వాత ఇఊªూా రద్దు చేయగా.. ఈ ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు.

## కాగ్నిజెంట్ లో 25 వేల మందికి ఉద్యోగాలు

- తొలి విడతలో 8వేలమందికి అవకాశం
- కాగ్నిజెంట్ సిఇవో రవికుమార్ వెల్లడి

విశాఖపట్నం,డిసెంబర్12 :

విశాఖపట్నం రావడం తన సొంతింటికి వచ్చినట్లుగా ఉందని కాగ్నిజెంట్ సంస్థ సీఈవో రవికుమార్ వెల్లడిరచారు. విశాఖపట్నం నగరం భవిష్యత్తులో ఎ.ఐ హబ్‌గా మారుతుందన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో కాగ్నిజెంట్ టెక్నాలజీ సంస్థ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలోని కాగ్నిజెంట్ సంస్థలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడిరచారు. ముందుగా 8 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఒప్పందం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. తాము జీసీసీ సెంటర్ సైతం ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్, సత్వా సంస్థతోపాటు మరో ఏడు ఐటీ సంస్థలకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తోపాటు కాగ్నిజెంట్ సంస్థ ప్రతినిధులు కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందన్నారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారామన్నారు.

# ఇండిగో వ్యవహారంపై సిసిఐ దృష్టి

న్యూఢల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ):

విమానాల రద్దుతో దేశీయ విమాన రంగంలో కలకలం రేపిన ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టి సారించింది. మార్కెట్‌లో న్యాయబద్ధమైన పోటీకి సంబంధించి ఇండిగో ఏవైనా నిబంధనలు ఉల్లంఘించిందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ప్రాథమిక పరిశీలన ప్రారంభించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇండిగో విషయంలో సీసీఐ సుమోటోగా దృష్టి సారించింది. మార్కెట్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్స్‌గా ఉన్న ఇండిగో తన స్థాయిని దుర్వినియోగ పరిచిందా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అయితే, ఈ అంశంలో ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు దాఖలు కాలేదు. స్థూలంగా మార్కెట్‌లో ఇండిగోకు ఉన్న ఆధిపత్యంతో పాటు వివిధ మార్గాల్లో సంస్థ స్థితిని కూడా పరిశీలిస్తున్నామని అధికారి ఒకరు తెలిపారు. అధిక ధరలు, ఇతరులకు మార్కెట్‌లో స్థానం దక్కకుండా చేయడం వంటి ఉల్లంఘనలు జరిగాయో లేదో తేల్చేందుకు రంగంలోకి దిగారు. మార్కెట్‌లో ఆధిపత్య సంస్థగా ఉండటంలో తప్పు లేదని, ఈ స్థానాన్ని దుర్వినియోగ పరిస్తేనే తప్పు అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం, సీసీఐ తొలుత ప్రాథమిక సమాచారం ఆధారంగా పరిశీలన నిర్వహిస్తుంది. ఉల్లంఘన జరిగినట్టు ప్రాథమికంగా తేలితే పూర్తి స్థాయి దర్యాప్తు మొదలవుతుంది. ఇప్పటికే ఇండిగోపై డీజీసీఏ దృష్టి పెట్టింది. ªª`లట్ల రద్దుకు గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది.





# మంగళగిరిలో టిడిపి శిక్షణ

వి మాడుగుల డిసెంబర్ 12 (మనసులో మాట).. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, చరిత్ర పై పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయం లో మండల పార్టీ ప్రెసిడెంట్ మరియు ప్రధాన కార్యదర్సులు శిక్షణ కార్యక్రమం లో భాగంగా కాఫీకబుర్లు కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తో మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు నందరపు సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1న నర్సీపట్నం మరిడిమాంబ అమ్మవారి జాతర

## - ఏర్పాట్లపై అధికారులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష -



నర్సీపట్నం ,డిసెంబర్ 12 (మనసులో మాట) నర్సీపట్నం గ్రామ దేవత శ్రీమరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మంగళవారం అమ్మవారి ఆలయ ఆవరణలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉత్సవ ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ 1వ తేదీన (పౌర్ణమి) అమ్మవారి జాతర జరిగే అవకాశం ఉందని తెలిపారు. నర్సీపట్నానికే తలమానికమైన ఈ పెద్ద పండుగకు దేశ విదేశాల్లో ఉన్న స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని పేర్కొన్నారు. పండుగకు ఇంకా మూడు నెలల సమయం ఉన్నందున, ఇప్పటి నుండే ఆలయ అభివృద్ధి పనులు, రంగులు, ఇతర మరమ్మతు పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. జాతరను విజయవంతం చేసేందుకు గాను ఆర్అండ్బి, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి లాలం మురళీకృష్ణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, దుర్గా మల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ నాగేంద్ర రాజు, నూకాంబిక ఆలయ కమిటీ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్, టీడీపీ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఉత్తమ మహిళా కానిస్టేబుల్ గా

# దేవికి అవార్డు

అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ చేతుల మీదగా అవార్డు అందుకుంటున్న దేవి

మునగపాక, డిసెంబర్ 12, మనసులో మాట.. మునగపాక పోలీస్ స్టేషన్లో ఉమెన్ కానిస్టేబుల్ గా సేవలు అందిస్తూ కంప్యూటర్ ఆపరేటర్ గా ఉత్తమ సేవలు అందిస్తున్న ఎం దేవికి శుక్రవారం అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ చేతులమీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మునగపాక ఎస్ ఐ దేవికి అభినందనలు తెలియజేశారు.



## చెత్త నుండి సంపద కేంద్రాలకు

# పూర్వ వైభవం తీసుకురావాలి

## - స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం ,డిసెంబర్ 12 (మనసులో మాట).. నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకురావాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. నర్సీపట్నం స్పీకర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్ట ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు ఆదాయాన్ని సమకూర్చే ఈ కేంద్రాల పనితీరు మెరుగుపరచాల్సిన అవసరం ఉ ందన్నారు. ప్రతీ మండలంలో సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఈ కేంద్రాల నిర్వహణపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కేంద్రాల్లో చెత్త ద్వారా తయారైన వర్మీ కంపోస్టును స్థానిక రైతులకు విక్రయించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీని వల్ల పంచాయతీలకు ఆదాయం రావడంతో పాటు రైతులకు తక్కువ ధరకే సేంద్రియ ఎరువులను అందుబాటులోకి వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో డివిజనల్ అభివృద్ధి అధికారి నాగలక్ష్మి, ఆర్డీవో వివి.రమణ, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, తహశీల్దార్ రామారావు, డివిల్పిఒ మూర్తి, జెడ్పీటీసీ సుకల రమణమ్మ, మున్సిపల్, డిడిఓ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# గాజువాక లో మెగా జాబ్ మేళాకు విశిష్ట స్పందన





గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 12.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏ పి యస్ యస్ డి సి) సహకారంతో టీఎస్ఆర్, టిబికె డిగ్రీ కాలేజీ డిగ్రీ కాలేజ్, గాజువాకలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు యువత నుంచి అద్భుతమైన స్పందన లభించింది. కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి యువత భారీగా తరలివచ్చి టీఎస్ఆర్, టిబికె డిగ్రీ కాలేజ్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ జాబ్ మేళాకు 55కి పైగా ప్రముఖ కంపెనీలు వచ్చి యువతకు విస్తృత ఉపాధి అవకాశాలను అందించడంతో, సుమారు 5,000 వేల మంది పైగా రిజిస్ట్రేషన్ చేసి పాల్గొనడం విశేష స్పందనకు నిదర్శనం అని అన్నారు.ప్రముఖ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 1,200 మందికి పైగా అభ్యర్థులు వెంటనే ఎంపిక కావడం ఈ మేళాను ప్రత్యేకంగా నిలబెట్టింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావు ఈ పోటీ ప్రపంచంలో 12-14 గంటలు కష్టపడగలిగితేనే విజయం సొంతమవుతుంది. కష్టపడే వ్యక్తికి నైపుణ్యం సహజంగానే వస్తుంది. నిత్యం మీరు నిన్నటి కంటే ఏమి కొత్తగా నేర్చుకున్నారు అన్నదే మీ అభివృద్ధికి అసలు ప్రమాణం అని అన్నారు. యువత నైపుణ్యాన్ని పెంచుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. మీరు ఏ రంగంలో ముందుకు వెళ్లాలనుకుంటున్నారో స్పష్టంగా నిర్ణయించుకుని, ఆ దిశగా ప్రతిరోజు ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూ ముందుకు సాగాలి. అవకాశాలు సిద్ధంగా ఉండవుసిద్ధంగా ఉన్నవారికే అవకాశాలు దక్కుతాయి. ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రవ్యాప్తంగా యువతకు అనేక అవకాశాలు తెరుచుకుంటున్నాయి. వాటిని పట్టుకుని కెరీర్ను నిర్మించుకోవాలి అని చెప్పారు.

ప్రతి అభ్యర్థినీ వ్యక్తిగతంగా పలకరించి, వారి ప్రొఫైల్స్ను స్వయంగా సేకరించారు. ఈరోజు ఎంపిక కాని వారు కూడా ఎలాంటి నిరుత్సాహం చెందకూడదు. మీ పూర్తి వివరాలను మా కార్యాలయం సిబ్బంది సేకరిస్తున్నారు. రాబోయే ఆరు నెలల్లో రాష్ట్రంలోని అన్ని కంపెనీలకు మీ వివరాలను పంపించి, ఒక్కొక్కరికి ఉద్యోగం వచ్చేలా నేను వ్యక్తిగతంగా కృషి చేస్తాను. హాజరైన చివరి అభ్యర్థికి కూడా ప్లేస్మెంట్ వచ్చేలా పూర్తి బాధ్యత వహీ స్తామని అని స్పష్టం చేశారు.

పల్లా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ , ఐటీ మంత్రి నారా లోకేష్ ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా వేగంగా అడుగు వేస్తున్నారు అని తెలిపారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్, టెక్‌తమ్మిన, నాన్‌రెల్ టెక్నాలజీస్, ఎ సి యన్ ఇన్ఫోటెక్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ టెక్నోసాఫ్ట్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెడుతూ, కార్యకలాపాలు విస్తరించడం వల్ల భారీగా ఉద్యోగావకాశాలు కలుగుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన విశాఖ పెట్టుబడుల సదస్సులో 613 ఎం యూ ఓ ల ద్వారా రూ 13.5 లక్షల కోట్ల పెట్టుబడులు ప్రకటించగా, ఇవి పూర్తిగా అమల్లోకి వస్తే దాదాపు 23 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. కేవలం 17 నెలల్లోనే రూ 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించబడడం, గూగుల్, టీ సి యస్, టాటా, ఆర్సెలార్ మిట్టల్ వంటి గ్లోబల్ దిగ్గజాలు విశాఖను ఎంచుకోవడం ఇది రాష్ట్ర యువతకు భారీ ఉపాధి అవకాశాలతో పాటు అభివృద్ధి వేగాన్ని చూపిస్తోందిఅని అన్నారు.

ఈ పురోగతికి కారణం దేశంలో అత్యుత్తమ అడ్మినిస్ట్రేటర్గా, విజనరీ లీడర్గా పేరుగాంచినముఖ్య మంత్రి చంద్రబాబు దూరదృష్టి, ప్రణాళికా సామర్థ్యం మరియు అలాగే,ఐటీ మంత్రి నారా లోకేష్ టెక్ పరిజ్ఞానం, స్పష్టమైన విజన్, యువతపై ఉన్న నిబద్ధత మరియు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న రోడ్‌షోలు, ఇన్వెస్టర్ మీటింగ్స్ ఉద్యోగాలను తీసుకువచ్చేలా కృషి చేస్తున్నాయి అని తెలిపారు. వారి సుస్థిర దిశానిర్దేశం వల్లే విశాఖ 2047 నాటికి భారతదేశంలో నంబర్ వన్ ఐటీ హబ్గా అవతరించడానికి సన్నద్ధమవుతోంది. ప్రధానముగా గూగుల్ రూ 87,500 కోట్లతో నిర్మిస్తున్న డేటా సెంటర్ క్లస్టర్ సైబర్ విశాఖశకానికి నాంది పలుకుతూ, నగరానికి కొత్త పరిశ్రమలు, ఆధునిక నైపుణ్యాధారిత ఉద్యోగాలు మరియు ప్రపంచ స్థాయి డిజిటల్ ఎకోసిస్టమ్ను అందించే గేమ్ ఛేంజర్గా నిలుస్తోంది అని అన్నారు.

మెగా జాబ్ మేళా ముగింపు కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పక్కుర్తి మురళీకృష్ణ , జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్, ఏపీ ఈపీడీసీఎల్ చైర్మన్ %ఉ% మేనేజింగ్ డైరెక్టర్,పృథ్వి తేజ్ ఇమ్మడి, ఐఏఎస్, ఐఏఎల్ఏ కమిషనర్ కిషోర్, లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ లీలారాణి, టీఎస్ఆర్%-%టిబీకే కళాశాలల వ్యవస్థాపకులు టి. బాలరామకృష్ణ, బీజేపీ ఇన్‌చార్జ్ కేఎన్ఆర్, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ కోన తాతారావు, జివిఎంసి డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీను, పాఠశాల కరెస్పాండెంట్ ఉమా మహేశ్వరరావు, కూటమి కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# సర్వసిద్ధి లో ఎన్టీఆర్ విగ్రహం

## - ఆవిష్కరించిన మాజీ ఎంపి పప్పల



ఎస్. రాయవరం, డిశంబర్ 12,(మనసులో మాట ): స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మండలంలోని సర్వసిద్ధి గ్రామంలో మాజీ టిటిడి చైర్మన్, మాజీ ఎంపి పప్పల చలపతిరావు అవిష్కరించారు. శుక్రవారం స్థానిక టిడిపి నేతలు ఆధ్వర్యంలో ఏర్పాటుఅయిన ఈ కార్యక్రమం లో చలపతిరావు మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియ చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. పేదవాడికి కూడు, గూడు, నీడ ఉండాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. అటువంటి మహానేతను స్మరించుకోవలిసిన అవశ్యకత తెలుగుప్రజలందంరిది అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు పడమట సతీష్, జి. సత్యనారాయణ, అమలకంటి అబద్దం, తుంపాల నాగేశ్వరావు, ఎన్. వెంకట్రాజు, వీసం అప్పలస్వామినాయుడు తదితరులు పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహం కు నివాళులర్పించారు.

# 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం

## - జాయింట్ కలెక్టర్ ఎస్.సేథు మాధవన్

విజయనగరం(మనసులోమాట )డిసెంబరు 12 : ఈ నెల 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేథు మాధవన్ ఆదేశించారు. దీనిలో భాగంగా ఈ నెల 18 నుంచి వారోత్సవాలను నిర్వహించాలని సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవంపై తమ ఛాంబర్లో సంబంధిత అధికారులు, సభ్యులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్ధ సత్వర పరిష్కారం అన్న ఇతివృత్తంతో ఈ ఏడాది వినియోగదారుల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా పాఠశాల, ఇంటర్ విద్యార్ధులకు తెలుగు, ఇంగ్లీషులో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తామని ప్రకటించారు. జిల్లా స్థాయిల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల క్రింద రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతులు సాధించినవారిని విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని చెప్పారు. వారోత్సవాల్లో భాగంగా వినియోగదారులకు అవగాహన కల్పించేవిధంగా ర్యాలీలు, ఫోటో ప్రదర్శనలను నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రతీరోజూ ప్రతిజ్ఞ ఉంటుందన్నారు. ఈ వారోత్సవాల్లో విద్యార్ధులకు అవగాహన కల్గించి, వారిని భాగస్వాములను చేసే ఉద్దేశ్యంతో ఈ సారి వినియోగదారుల దినోత్సవాన్ని పాఠశాల లేదా కళాశాలలో నిర్వహించనున్నట్లు జెసి చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరా అధికారి జి.మురళినాధ్, డిఈఓ యు.మాణిక్యంనాయుడు, లీగల్ మెట్రాలజి డిసి బి.మనోహర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి.వెంకటరమణ, వివిధ వినియోగదారుల సంఘాలలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు చదలవాడ ప్రసాద్, పిఎస్‌బి నాయుడు, ఎం.ఎస్.శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మునగపాక మండల కార్యకర్తల సమస్యలను పట్టించుకోండి

## నారా లోకేష్ కు వినతిపత్రం అందిస్తున్న భీమరశెట్టి శ్రీనివాసరావు




మునగపాక, డిసెంబర్ 12, మనసులో మాట.. మునగపాక మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక సమస్యలతో సతమతమవు తున్నామని, పార్టీ క్యాడర్ అనేక అవమానాలకు లోన్ అవుతున్నామని, తెలుగుదేశం పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు అందజేశారు. మంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా యలమంచిలి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పడుతున్న కష్టాలు మరియు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక నివేదిక రూపంలో అందజేయడం జరిగింది. ముఖ్యంగా మునగపాక మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పై జరుగుతున్న అన్యాయాలు మరియు అక్రమ కేసులు కోసం మండల నాయకులు చేసిన తీర్మానంను యువ నాయకులు నారా లోకేష్ కి అందించడం జరిగింది. దీనిపై నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలోనే దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

## విజయనగరం జిల్లా పోలీసులు డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో

# 27 మందికి జరిమానా, ఇద్దరికి జైలుశిక్ష

## - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ -



విజయనగరం (మనసులోమాట) డిసంబర్ 12: విజయనగరం పట్టణంలో ఇటీవల చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 29 మందిని కోర్టులో హాజరుపరచగా 27 మందికి ఒక్కొక్కరికి రూ.10,000లు జరిమానా, ఇద్దరికి జైలుశిక్ష విధిస్తూ అడిషనల్ జుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. ఎస్. హెచ్. ఆర్. తేజ చక్రవర్తి డిసెంబరు 11న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు జిల్లాలో ఆకస్మికంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఇటీవల పట్టణంలో విజయనగరం ట్రాఫిక్ సిఐ సిహెచ్. సూరినాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 29 మందిని కోర్టులో హాజరుపరచగా 27 మందికి ఒక్కొక్కరికి రూ.10,000లు జరిమానా చొప్పున రూ.2,70,000లు, ఇద్దరికి జైలుశిక్ష (ఒకరికి 4 రోజులు, మరొకరికి 9 రోజులు) విధిస్తూ అడిషనల్ జుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ. ఎం. ఎస్. హెచ్. ఆర్. తేజ చక్రవర్తి గారు డిసెంబరు 11న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## బూర్జలో పశు వైద్య శిబిరం

**- 360 పశువులకు ఉచిత చికిత్స**

**హుకుంపేట డిసెంబర్ 12 (మనసులో మాట)..** మండలం మారుమూల బూర్జ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం పశువైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. బాకూరు పశువైద్య అధికారి వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో బూర్జ, జాకరవలసకాలని, తుంబవలస, వచనరంగిని గ్రామాలకు చెందిన సుమారు 360 పశువులకు వైద్యం, వ్యాధి నిరోధక టీకాలు, ఇంజెక్షన్లు అందించారు. ఈసందర్భంగా పశువైద్య అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ పశువుల్లో లంపి చర్మవ్యాధి (ఎల్ ఎస్ డి) లక్షణాలు గుర్తించినట్లు తెలిపారు. వ్యాధిగ్రస్త పశువులను వెంటనే ఐసోలేట్ చేసి కనీసం 28 రోజులు ఇతర పశువుల నుండి దూరంగా ఉంచాలి అని సూచించారు. వేరే షెడ్‌లో పెట్టడం, దోమలు–ఈగలు–టిక్కులను నియంత్రించడం తప్పనిసరి అన్నారు.

కీటకాలు ద్వారా వ్యాప్తి చెందే వైరస్‌ను అరికట్టేందుకు షెడ్‌లలో సైపర్‌మెత్రిన్, డెల్టామెత్రిన్, మాలాథియన్ వంటి కీటకనాశకాలను స్ప్రే చేయాలనారు, అవసరమైతే వైద్యుల సూచనతో పశువుల శరీరానికి కూడా అప్లై చేయవచ్చని చెప్పారు. పశువులకు పోషకాహారం, పచ్చిక/గ్రీన్ ఫాడర్, తగినంత నీరు మరియు మల్టీవిటమిన్ ం మినరల్ మిక్స్ ఇవ్వడం ఆరోగ్యానికి మంచిదని సూచించారు. వ్యాధి నిరోధం కోసం ప్రతి పశువుకీ తప్పనిసరిగా గోట్ పాక్ వంటి ప్రివెన్షన్ టీకాలు వేయాలని, 6 నెలలకిపైబడిన పశువులకు ఏడాదికి ఒకసారి టీకా రిపీట్ చేయాలని వైద్యులు సూచించారు. కొత్తగా వచ్చిన పశువులను 21 రోజులు క్వారంటైన్ చేయాలని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది దిలీప్, కుమార్, ప్రవీణ్, నవీన్, సందీప్, కొండబాబు, లోకేష్, మోహన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాదాబైనామా భూములకు చట్టబద్ధత



**కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్ 12:** సాదాబైనామా భూములను క్రమబద్ధీకరించి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు కోటవురట్ల తహసిల్దార్ తిరుమల బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక తహసిల్దారు కార్యాలయంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 4న జీవో జారీ చేసిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా పత్రాలపై రాసుకుని భూములు కొనుగోలు చేయడాన్ని సాదాబైనామాగా పేర్కొంటారన్నారు. ఈ విధంగా భూములు కొనుగోలు చేసిన వారు సంబంధిత సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు సాగులో ఉంటూ ఒరిజినల్ డాక్యుమెంట్ కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో విచారణ నిర్వహించి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. ఎటువంటి స్టాంపు డ్యూటీ లేకుండా రిజిస్ట్రేషన్ కూడా చేయించి ఇస్తామన్నారు. 2027 డిసెంబర్ 31వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే ఈ జీవో వర్తిస్తుందన్నారు. మండలంలో సుమారు ఇటువంటి కేసులు 300 వరకు ఉంటాయన్నారు.

## పన్నులు వసూలు తో పంచాయితీ అర్థిక వనరులు పెంచుకోవాలి



**ఎస్. రాయవరం, డిశంబర్ 12,(మనసులో మాట ):** గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రభుత్వ నిబంధనలు ప్రకారం సకాలంలో ఇంటి పన్నులు వసూలు చేయాలని డిప్యూటీ ఎంపిడిఓ బి. సత్యనారాయణ సూచించారు. శుక్రవారం మండలంలోని దార్లపూడి భీమవరం గ్రామాల్లో ఇంటిపన్నులు వసూలు ను పరిశీలించారు. ఇంటిపన్నులను ఆన్లైన్ లో మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. పన్నులు వసూలుతో పంచాయితీ అర్థిక వనరులు పెంచుకోవాలని, పంచాయితీ సిబ్బంది పన్నువసూలూపై శ్రద్ధ చూపాలని కోరారు.

# నగరపాలక సంస్థ లో.. అవినీతి ‘ప్లానింగ్’

# అవినీతిలో ‘అనిత’రసాధ్యం




**విజయనగరం (మనసులోమాట) డిసంబర్ 12:** బాగున్నప్పుడే నాలుగురాళ్ళు వెనకేసుకోమనే మాట.. వాళ్ళకి ఒంటపట్టింది. తనదగ్గరకు వచ్చినన ఫైలు ఏమాత్రం బరువుతూ గుతుందో పసిగట్టే కళకూడా అబ్బింది. అయితే నలుగురు కాస్త గుట్టుగా ఈ వ్యవహారం నడపడంలో కాస్త తడుముకున్నారు. దాంతో విసయం బాహాటంగా విమర్శలకు తావిచ్చింది. తేలుకుట్టిన దొంగలా ఉంది వారి పరిస్థితి. వివరాలలోకి వెళితే....:విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరు భ్రష్టు పట్టింది. ఈ విభాగంలో కొంతమంది అధికారుల అవినీతికి అడ్డూ అదుపు లేకుండా ఉంది. కొంతమంది ఉద్యోగులు కూడా చేయి తడపందే ఏ పని చేయడం లేదు. కమిషనర్ నల్లనయ్యకు తెలియకుండానే అనేక పనులు చకచకా జరిగిపోతున్నాయి. కీలకమైన ఫైళ్లు, అనుమతులకు సంబందించిన ఫైళ్లపై సంతకాల కోసం ఆయన బిజీగా ఉన్న సమయంలో సంతకాలు పెట్టిస్తున్నారు. ఒకవైపు వీడియో, టెలికానారేటన్లు, మరోవైపు సమావేశాలతో కమిషనర్ నల్లనయ్య బిజీగా ఉంటున్నారు. దీంతో కార్యాలయంలో ఏం జరుగుతుందో తెలియడం లేదు. ఈ నేపథ్యంలో అత్యంత కీలకమైన టౌన్ ప్లానింగ్ విభాగంలో కొంతమంది అధికారులు, ఉద్యోగులు ఇష్టానుసారంగా పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల మామూళ్ల పంపకాల విషయంలో ఓ అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) ఓ సూపర్ స్థాయి ఉద్యోగికి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగినట్లు తెలిసింది. నిబంధనల పేరిట ప్రతి ఫైల్ ను తొక్కిపెట్టడంతో వో(హ)రి నాయనో అంటూ ...ఆ అధికారికి ముడుపులు చెల్లించుకుంటున్నారు. ఇక అవినీతిలో మరో అధికారికి రా'రాజు' అనే పేరు ఉంది. మరో అధికారి ముడుపులు ‘అనిత’రంగా వసూలు చేస్తున్నారు. ఇప్పటికే వీరి బాధ పడలేక అనేకమంది ప్లానింగ్ సెక్రటరీలు శెలవులపై వెళుతున్నట్లు తెలిసింది.

# ఈనెల 15న భారీ ర్యాలీ

**- మజ్జిశ్రీనివాసరావు**




**విజయనగరం:(మనసులో మాట): డిసెంబర్ 12:** కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా జిల్లాలో ఏడు అసంబ్లీ నియోజకవర్గాల నుంచి సేకరించిన పంతకాల పేపర్లు జిల్లా కేంద్రానికి చేరాయని సుమారు 4 లక్షల సంతకాలతో ఈనెల 15వ తేదీన ర్యాలీ నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్‌ఆర్ సిపి అధ్యక్షులు, జిల్లా పరిషత& ఛ్కెయిర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. స్థానిక రైయిజింగ్ ప్యాలెస్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యవిద్య, వైద్యసదుపాయాలను ఉచితంగా ఇవ్వాలన్న అంబేద్కర్ ఆవయాలను ప్రక్కను పెట్టి విద్య, వైద్య ఆరోగ్య సేవలను ప్రజలకు దూరం చేయాలన్న ఆలోచన సరిఅయినది కాదని అన్నారు. ఉత్తరాంధ్రలో ఏ వ్యక్తి అనారోగ్యానికి లోను అయినా ముందుగా కె.జిహెచ్‌కే వెళతారని ప్రేవేటు ఆసుపత్రులను ఆశ్రయించరరని ఒకవేళ వెళ్ళినా...ఆ ఆర్థికభారం మోయలేక రిఫరెన్‌నస తీసుకుని కెజిహెచ్‌కు వెళ్తారని తెలిపారు. ఆమాన్యులకు ప్రభుత్వ ఆసుపత్రులంటే ఒక భరోసా అన్నారు. జిల్లాలో ఒక కొత్త వ్యాది వస్తే దానిమీద ఏమాత్రం మేరకు అప్రమత్తంగా ఉన్నారని ప్రశ్నించారు. ప్రధానంగా ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక ఫీజురిమంబరెన్సులేక ఎందరో వైద్య విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే కోటి సంతకా ఉద్యమంతో ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని పార్టీ నిర్ణయించిందని...ఈ మేరకు 15వ తేదీన స్థానిక సిఎంఆర్ జంక్షన్ నుంచి కన్యకాపరమేశ్వరి దేవాలయం మీదుగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జిలతో పాటు అనేకమంది విద్యార్థులు, ఇతర ట్రేడ్ యూనియన్ల నాయకులు... మా నాయకులు బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో మక్కువ శ్రీధర్, సూర్యనారాయణ (పులిరాజు) జ్కెహింద్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డైట్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



**అనకాపల్లి, డిసెంబర్ 12 (మనసు లో మాట):** అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్)అటానమస్ కళాశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథి దాడి విద్యాసంస్థలు చైర్మన్ దాడి రత్నాకర్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సెంటర్ సహకారం తో డైట్ ఎన్ఎస్ఎస్, డిఎల్ సిసి, డివిసి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో డైట్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 424 మంది రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పి.సత్యనారాయణ, డాక్టర్ కే. సోమశేఖర్ పర్యవేక్షణలో ఈ రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం చాలా గొప్పదన్నారు. రక్తదానం మహాదానమని, ఒకరు రక్తదానం చేయడం వల్ల మూడు ప్రాణాలు కాపాడచ్చని, ప్రస్తుత పరిస్థితుల్లో రక్తదానం చేయడం చాలా అవసరమని అది భవిష్యత్తులో ఎవరికైనా ఉపయోగపడుతుందని తెలియజేశారు. సమాజ సేవ పట్ల అవగాహనను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాల నిర్వహనని విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛందంగా ఉత్సాహంగా హాజరయ్యారు. రక్తదానం చేసిన విద్యార్థులందరికీ ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వారు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. విద్యార్థులు రక్తదాన శిబిరం లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ప్రశంసనీయమని కళాశాల ఛైర్మెన్ రత్నాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జై గణేష్ ప్రసాద్ రెడ్డి, డీన్ ఎకడమిక్స్ డాక్టర్ బి.వి ఫణిబాబు, వివిధ విభాగాధిపతులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఏ కిరణ్ కుమార్, డీఎల్ సి సి కన్వీనర్ ఎస్కే షబీనా , ఎన్ఎస్ఎస్, డి ఎల్ సి సి, డివిసి వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ముగింపు

## ప్రిన్సిపాల్ డాక్టర్ సివిఎస్ఎస్ శాస్త్రి అధ్యక్షో పన్యాసం



**వి మాడుగుల డిసెంబర్ 12 (మనసులో మాట)..** ప్రభుత్వ డిగ్రీ కళాశాల వి మాడుగుల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సాగరం కాలనీలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు విజయవంతంగా పూర్తి అయ్యింది. ఈనాటి ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సివిఎస్ఎస్ శాస్త్రి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఎన్ ఎస్ ఎస్ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలు వెలుగు లోకి వస్తాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ జి.జయలక్ష్మి విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. ముఖ్యఅతిథి గా హాజరైన కళాశాల సిపిడిసి చైర్మన్ దేవరాపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి,ఉన్నత స్థాయికి చేరుకొని కళాశాల కి మాతృభూమి కి సేవ చేయాలని సూచించారు.తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ పులవర్తి పైడిరాజు మాట్లాడుతూ ప్రత్యేక సేవా శిబిరం ద్వారా విద్యార్థుల్లో ఐక్యతా భావం, స్నేహబంధం దృఢంగా ఉంటాయన్నారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం రామ్ కుమార్ ఈ వారం రోజుల పాటు శిబిరం లో చేసిన వివిధ సేవా కార్యక్రమాలు వివరించారు. వాలంటీర్లు ఏసు కుమారి మహేశ్వరి మోహన్ తదితరులు శిబిరం ద్వారా వారు పొందిన అనుభవాలను తెలియజేశారు. సాగరం కాలనీ ఉపసర్పంచ్ శ్రీమతి లక్ష్మి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు అవగాహన ర్యాలీలు చేపట్టి గ్రామాన్ని చైతన్యవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, ఎస్ అంబేద్కర్ రాజు, బి రాజు, బి నారాయణ, డాక్టర్ వి అప్పలనాయుడు లు వారి విద్యార్థి దశల్లో ఎన్ఎస్ఎస్ అనుభవాలను వివరించారు.



## విశాఖ లో సిఎం చంద్రబాబునాయుడు కు స్వాగతం పలికిన అనకాపల్లి కూటమి నేతలు

**అనకాపల్లి, డిసెంబర్ 12 (మనసు లో మాట):** విశాఖపట్నం విమానాశ్రయం లో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర మర్యాద పూర్వకంగా కలిసి, స్వాగతం పలికారు. విశాఖపట్నం ఐటి హిల్స్ లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికడం జరిగింది.

## నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణం పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి



**కొయ్యూరు డిసెంబర్ 12. (మనసులో మాట):** బట్ట పనుకుల గ్రామంలో నిర్మాణంలో కొనసాగుతున్న నూతన పంచాయతీ కార్యాలయాన్ని ఈరోజు అల్లూరి జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల పురోగతి, అవసరమైన సదుపాయాల ఏర్పాటుపై అధికారులు ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.డి.వి. ప్రసాద్, సర్పంచ్ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జి. అప్పారావు, పేసా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు గ్రామ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కొత్త కార్యాలయం ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు.

## అన్ని ఒక చూరుక్రిందే!... నూతన ఎగ్జిబిషన్



**విజయనగరం (మనసులోమాట) డిసంబర్ 12:** విజయనగరం పట్టణంలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు జరగనున్న మెగా ట్రేడ్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని ట్రేడ్ ఫెయిర్ నిర్వహణ కమిటీ ప్రతినిధి ముఖేష్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని రింగ్ రోడ్ లో ఉన్న ఒక హెూటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ ట్రేడ్ ఫెయిర్ కి సంబంధించిన కరపత్రాలను, పోస్టర్లను విడుదల చేశారు. జిల్లాలోనేఈ ఎగ్జిబిషన్ మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. ఏ కేటగిరి వ్యాపారమయినా ఇందులో ఏ డిస్కౌంట్‌కు అభిస్తుందో తెలియజేస్తారని....స్థానిక వర్తకాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో దీనిని నిర్వహిస్తున్నామని అన్నారు. మేరకు ఆరిశెట్టి ముఖేష్ మాట్లాడుతూ పట్నంలోని రింగ్ రోడ్డు లీ పేరడ్కెజ్ లో జరిగే ఈ ట్రేడ్ ఫేర్14న ప్రారంభమై16వ తేదీన రాత్రి ముగుస్తుందని తెలిపారు. పట్టణంలోని అన్ని రకాల వ్యాపార సంస్థలు ఒకేచోట విక్రయాలు సాగిస్తాయన్నారు. ఆన్‌లైయిన్ వ్యాపారాలకు చాలామంది ప్రోత్సాహాన్ని అందిస్తున్నానరని..అయితే వినియోగదారుడు తనకు కావలసిన నాణ్యతని పరీక్షించుకుని వాటిని కొనుగోలు చేసే అవకాశం స్థానిక వ్యాపార సంస్థల వద్ద ఉంటుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్నారై హాస్పిటల్ ఎం.డి. దర్శిపూడి రమేష్, వ్యాపారవేత్తలు కృష్ణ తేజ, రాకేష్, ప్రదీప్ చెన్న, వెంకటేష్, బొడ్డు రాకేష్ బాబుతదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి




**చీడికాడ, డిసెంబర్ 12, (మనసులో మాట)** రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కృష్ణవేణి కోరారు మండలంలో చెట్టుపల్లి గ్రామంలో శుక్రవారం రైతులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది చుక్కపల్లి సచివాలయం పరిధిలో 80 మంది రైతులకు మట్టి నమునాలు సేకరించడం జరిగింది అన్నారు ఈ మట్టి నమూనాల వల్ల పంటలకు ఎంతవరకు ఎరువు వాడాలో తెలుస్తుందన్నారు ఎరువులు తగ్గించి రైతులు పంటలు పండించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్లి గణేష్ చుక్కపల్లి సచివాలయం వ్యవసాయ చుక్కపల్లి సచివాలయం వ్యవసాయ సహాయకురాలు ప్రియాంక పకృతి వ్యవసాయ సిబ్బంది సత్తిబాబు రామకుమారి రైతులు పాల్గొన్నారు



## శ్రీకాళహస్తిలో భక్తులకు రుచి, శుచి కరమైన భోజనాలు ఏర్పాటు

### శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బిలా స్రవంతి

మునగపాక, డిసెంబర్ 12, మనసులో మాట శ్రీకాళహస్తి దేవస్థానం లో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో రుచి, శుచి కరమైన అన్న ప్రసాదం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా బోర్డు ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తుందని బోర్డు డైరెక్టర్ బీలాస్రవంతి తెలిపారు. శుక్రవారం శ్రీకాళహస్తి దేవస్థానంలో గల అన్నదానం ఎంతమంది భక్తులు అన్నప్ర ప్రసాదం అందిస్తున్నారు. అన్న ప్రసాదం ఏ విధంగా ఉంటుంది భక్తులను అడిగి ఆమె తెలుసుకున్నారు. అన్న ప్రసాదం పై భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా పాలకవర్గం ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అభిప్రాయాలను స్వయంగా తెలుసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) సమావేశం



**కె.కోటపాడు, డిసెంబర్ 12 ( మనసులో మాట)..** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) మండల స్థాయి కౌన్సిల్ సమావేశం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో యూటీఎఫ్ కే కోటపాడు నూతన అధ్యక్షురాలుగా రొంగలి ఉమాదేవి, ప్రధాన కార్యదర్శి గా ఇమంది అశోక్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షునిగా సెల్వ రాజు, సహ అధ్యక్షులుగా ఎల్. పుష్పా, పి రమేష్ లను, కోశాధికారిగా సి.హెచ్ స్వామి నాయుడు ను, మండల కార్యదర్శులుగా కే. అరుణ కుమారి, కే రమాదేవి, ఆర్ శంకర్ రావు,కే.శాంతి లను, జిల్లా కౌన్సిలర్లుగా టి. సునీతా కుమారి సాహు, ఎమ్ రాణి లను, ఆడిట్ కమిటీ మెంబర్లుగా ఇ అనురాధ,జి స్వాతి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం శక్తివంచన లేకుండా సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## నర్సీపట్నంలో కారు దగ్ధం



**నర్సీపట్నం, డిసెంబర్ 12 (మనసులో మాట)..** నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలో పార్కు చేసిన బంతు స్వామికి చెందిన కారు శుక్రవారం తెల్లవారుజామున దగ్ధమైంది. స్థానికులు గుర్తించి నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రంకు సమచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఎగసిపడుతున్న మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్ సంఘటన స్థలానికి చేరుకొని దగ్ధమైన కారును పరిశీలించి స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కారు దగ్ధమైన విషయమై విచారణ చేపడుతున్నామని సీఐ అన్నారు.

## ఘనంగా తమ్మయ్యపేట పడమటమ్మ ఆలయ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు

### అమ్మవారి ని దర్శించుకున్న దాడి రత్నాకర్



**అనకాపల్లి, డిసెంబర్ 12 (మనసులో మాట):** అనకాపల్లి మండలం తమ్మయ్యపేట శ్రీ పడమటమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి కృప కటాక్షరాలు గ్రామ ప్రజలందరి పై ఉండాలని ప్రార్థించారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ ని సాలువ కప్పి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంబారి రమణ, ఇసరపు రమణ, పాము అప్పారావు, వురుకుటి సింహాద్రి , దాకారపు నాయుడు, చీర సంజీవీ, చీర సత్యరరావు , నంబారి శ్రీను, బర్నీకన అప్పలరాజు, వూరుకుటి సత్యరరావు, చీర శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్నా కూటమి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు

### మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్లో కొనసాగించు

### అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ వేడుకోలు



**మునగపాక, డిసెంబర్ 12, మనసులో మాట..** అనునిత్యం ప్రజలందరినీ నీ కంటిపాపలా చూచుకొనే సింహాద్రి అప్పన్న రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బాధలు అర్థం చేసుకోలేని నాయకులకు కళ్ళు తెరిపించు సింహాద్రి అప్పన్న అంటూ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ సింహాద్రి అప్పన్న వేడుకున్నారు. మండల కేంద్రం మునగపాక లో నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలు గురువారం సాగించారు. ఈ సందర్భంగా సింహాద్రి అప్పన్నకు అత్యంత ఇష్టమైన సేవ గరిడీని ఏర్పాటు చేసి రిలే నిరాహార దీక్ష ముందు కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లి అత్యంత దగ్గరలోఉన్న మునగపాక మండలాన్ని నక్కపల్లి మండలం రెవెన్యూ డివిజన్లో విలీనం చేయడానికి కూటమి ప్రభుత్వం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించిందని, దీనివలన సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కపల్లి మండలంలోకి వెళ్లి మునగపాక మండల వాసులు పనులు చేసుకోవడానికి పడరాని పాట్లు పడతారని, సుఖాన్ని ఉన్న ప్రాణాన్ని కష్టానికి గురి చేసుకోవడమే ఈ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనని బొడ్డేడ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించి, యధావిధిగా మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్లో కొనసాగించే విధంగా కూటమి నేతలకు బుద్ధిని ప్రసాదించాలని ప్రసాద్ ఆ సింహాద్రి అప్పన్నను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ.శిరసపల్లిగ్రామానికి చెందిన మహిళలు రిలే నిరాహార దీక్ష ముందు రెండు గంటలపాటు సేవా గరిడి నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు,వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, వెంకటాపురం సర్పంచ్ సుందరపు నీలకంఠ స్వామి, మండల వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు, ఆడారి రమణబాబు పలు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులు ఫోన్లకు దూరంగా వుండాలి

### - నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్



**నర్సీపట్నం ,డిసెంబర్ 12 (మనసులో మాట)..** మరి కొద్ది రోజుల్లో టెన్త్ పరీక్షలు ప్రారంభంకానున్నాయని, విలువైన సమయాన్ని వఅధా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్ సూచించారు. శుక్రవారం నర్సీపట్నం ఎంజేపీ ఏపీ బీసీ డబ్ల్యు బాలుర గురుకులంలో టెన్త్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా టెన్త్ విద్యార్థులు మొబైల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా వుండాలన్నారు. కేవలం మార్కుల కోసం కాకుండా, తమ జీవితం, భవిష్యత్ తమ చేతుల్లో వుందనే విషయాన్ని తెలుసుకుని ఇష్టపడి చదవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరాజ్ మాట్లాడుతూ వత్తిడి లేకుండా ప్రశాంతంగా తమ స్కూల్ విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాసేందుకు సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. కొన్ని సబ్జక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. అనంతరం పదో తరగతి విద్యార్థులందరికీ సీఐ షేక్ గఫూర్, ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరాజ్ నక్కపల్లి హెటెరో కంపెనీ సమకూర్చిన స్టడీ మెటీరియల్ను అందజేశారు. గత మూడేళ్ల నుంచి టెన్త్ విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ ప్రతినిధి దవరసింగి రాంబాబు స్టడీ మెటీరియల్స్ ఇస్తున్నారని అభినందించారు. విలువైన స్టడీ మెటీరియల్ను విద్యార్థులు వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని సీఐ గఫూర్ ఆకాక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరాజ్, గురుకులం టీచర్లు సీఐ గఫూర్ను సత్కరించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు కుమార్, తోట రాజు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహనా సదస్సు




**ఎస్. రాయవరం, డిశంబర్ 12 (మనసులో మాట):** ప్రజలుకు అవసరమైన ఆరోగ్య సేవలు తగినంత నాణ్యత తో, సమర్ధవంతంగా అందుబాటులో ఉండేలా చూసుకోవటం ఈ సేవలను ఉపయోగించుకోవటంలో ఆర్ధిక ఇబ్బంది కి గురికాకుండా ఉండేందుకే సార్వత్రిక ఆరోగ్యకవరేజ్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఎ అర్ది ఎస్ ప్రోజెక్ట్ మేనేజరు మంగమ్మ అన్నారు.శుక్రవారం ఎస్. రాయవరం ఎంపిడిఓ కార్యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలమంచిలి కోర్ట్ ఫానల్ లాయర్ టి. నూకరాజు చట్టాలు పై అవగాహాన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ మీనా కుమారి, డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ, గర్ల్స్ చైల్డ్ ప్రోజెక్ట్ అధికారితోపాటు పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వరి పంట సాగుపై సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తాం



**మునగపాక, డిసెంబర్ 12, మనసులో మాట..** మండలంలోని వాడ్రా పల్లి గ్రామాన్ని బీసీటీ, కె వి కె వారు దత్తత తీసుకొని వరి పంట సాగు చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించడం జరుగుతుందని బిసిటి, కెవికె శాస్త్ర నిపుణులు శ్రీకాంత్ తెలిపారు. వాడ్రాపల్లిగ్రామంలో రైతులతో సమాసం ఏర్పాటు చేసి ఈ మేరకు ఈ విషయాన్ని వెల్లడించారు. రైతులకు పూర్తిస్థాయి లో పంటలపై సాగు పరిజ్ఞానం లభించేలాగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వి ఎల్ సింధుజ, జిల్లా తెలుగు రైతు నాయకుడు మల్లవరహా నరసింహారావు, మండల తెలుగుదేశం అధ్యక్షుడు మల్ల శేషు, ఆడారి బాలాజీ, మల్ల శంకర్, మద్దాల నర్సింగరావు, మల్ల నాయుడు పలువురు రైతులు పాల్గొన్నారు

# మత్తుపదార్థాల దుర్వినియోగం నివారణ చర్యలపై అవగాహన




**నర్సీపట్నం ,డిసెంబర్ 12 (మనసులో మాట)..** నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా మండలంలోని గబ్బాడ హైస్కూల్లో శుక్రవారం మత్తుపదార్థాల దుర్వినియోగం నివారణ చర్యలు మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టౌన్ సీఐ షేక్ గఫూర్ మాట్లాడతూ యువత పాడైపోవడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలు, సెల్ ఫోన్లు అని అన్నారు. వీటికి యువత వీలైనంత దూరంగా ఉ ండాలని, వీరు సమాజానికి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు మాట్లాడుతూ పిల్లలు ప్రస్తుత సమాజంలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సమాజంలో ఏది మంచి ఏది చెడు అనేది నిర్ణయించుకొని ఆ దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సభ అనంతరం హైస్కూలు ఆవరణలో సీఐ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు కె.చక్రవర్తి, మజ్జి కొండలరావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

### ఎన్ఎస్ఎస్ శిబిరం సమావేశంలో మాట్లాడుతున్న ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫౌండర్ బ్రహ్మకుమారి




**హుకుంపేట డిసెంబర్ 12 (మనసులు మాట)..** మండలంలోని జ్ఞానసాగర్ వృత్తి విద్యా కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం శుక్రవారం మఠం పంచాయతీ గ్రామంలో ముగింపు సమావేశంతో ఘనంగా ముగిసింది. ఈ విషయాన్ని కళాశాల కరస్పాండెంట్ కేదార్ గౌరీ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఆమె మాట్లాడుతూ 8-12-2025 నుండి 12-2-2025 మధ్యకాలంలో విద్యార్థులుతో కలిసి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. శిబిరం భాగంగా పరిసర ప్రాంతాల పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు, చిత్రలేఖనం, జాతీయ బృందగాన పోటీలు నిర్వహించామని చెప్పారు. విజేతలకు సర్పంచ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మఠం సర్పంచ్ శాంతకుమారి మాట్లాడుతూ, విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజానికి చాలా ఉపయోగకరమని అన్నారు. వికసిత భారత్ – శ్రేష్ఠ భారత్ నినాదంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. గ్రామ పెద్దలు కూడా ఈ శిబిరాన్ని తమ గ్రామంలో నిర్వహించడం ఆ న ం ద ాయ క ం ని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాలతి పట్నా నాయక్, పాడేరు సాయి ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవికిరణ్ పట్నాయక్, వనవాసి మహిళల ఇన్ఛార్జ్ అచ్చమ్మ, సుభద్రమ్మ, దూరు వీధి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



### రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఐదవ రోజుకు చేరుకున్న

# వైసీపీ రిలే దీక్షలు

### మునగపాకను అనకాపల్లి రెవిన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి

**మునగపాక, డిసెంబర్ 12, మనసులో మాట..** మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రం మునగపాకలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 5 వ రోజుకు చేరుకున్నాయి. మండలంలో గంటవానిపాలెం, ఉమ్మలాడ, పల్లపు ఆనందపురం గ్రామాలకు చెందిన వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఐదవ రోజు దీక్షలో కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ సమయన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు, వైసీపీ నాయకులు మొల్లేటి నారాయణరావు, మొల్లేటి వినోద్, పల్లెల ప్రకాశరావు, శీరా రమణమ్మ, పెతకంశెట్టి రామజోగినాయుడు, పిట్లా మంగిరెడ్డి, ఎం.వేణు, మండలంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### 20 న ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో

# ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు

### - డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ హైమావతి



**అనకాపల్లి, డిసెంబర్ 3 (మనసు లో మాట):** అనకాపల్లి ఎన్టీఆర్ హస్పెటల్ లో ఈనెల 20 న ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించనున్నట్లు డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ హైమావతి పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయం లో శుక్రవారం ఆసుపత్రి డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, తాడి శాంతి కుమారి రామకృష్ణ, గొర్లి శేఖర్, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ప్రియాంక పట్నాయక్ (ఎన్నారై) లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ హైమావతి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఉరుకుల పరుగుల జీవితంలో సరైన ఆహారం నియమాలు పాటించని అనేక మందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా ఎముకలు, నరాలు, గుండె సంబంధిత వ్యాధులు బాధిస్తున్నాయని చెప్పారు. కాగా కొద్దిపాటి వ్యాయామంతో పాటు ఫిజియోథెరపీ ద్వారా ఇలాంటి సమస్య లను తేలికగా అధిగమించ వచ్చని డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ హైమావతి తెలిపారు. ఫిజియోథెరపీకి ప్రాచీన కాలం నుంచి మంచి ఆదరణ ఉందన్నారు. సకాలంలో సేవలు అందిస్తే ఖచ్చితంగా చక్కటి ఫలితాలు వస్తాయని ఆమె పేర్కొన్నారు. మెడ, నడుము, మోకాలు, తుంటి ఎముకలు తదితర నొప్పులతో ప్రస్తుతం అనేకమంది సతమతమవుతున్నారని తెలిపారు. 40 ఏళ్ల వయసు దాటిన వారిలో 60 నుంచి 70 శాతం మందిలో మోకాళ్ళ చిప్పలు అరుగుదల కనిపిస్తోందని చెప్పారు. వీటన్నిటికీ ఫిజియోథెరపీ శాశ్వత పరిష్కారం చూపుతోందని తెలిపారు. పక్షవాతం వంటి సమస్యలకు ఫిజియోథెరపీ లో చక్కటి ఫలితాలు లభిస్తున్నాయని వెల్లడించారు. కాగా మాజీమంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచనల మేరకు ఎన్నారై ఫిజియోథెరపీ వారి సౌజన్యంతో ఈనెల 20 న స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారికి నడుము, ముడుకులు, పక్షవాతంతో ఉన్నవారికి ఫిజియోథెరపీపై అవగాహన కలిగించి అవసరమైన వారికి వైద్య సేవలు కూడా అందించనున్నట్లు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ళ రామచంద్రరావు, తాడి శాంతికుమారి రామకృష్ణ, గొర్లి శేఖర్ పేర్కొన్నారు.

## కొత్త గా నియామకమైన పోలీస్ కానిస్టేబుల్ లను సన్మానించిన అరకులోయ సీఐ ఎల్ హిమగిరి, ఎస్సై జి గోపాల్ రావు



అరకులోయ, డిసెంబర్ 12 (మనసులో మాట): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు నిర్వహించిన పరీక్షలకు అరకులోయ సర్కిల్ పరిధిలో గల అరకులోయ మండలంనుండి 12 మంది డుంబ్రిగూడ మండలం నుండి08 మంది అనంతగిరి మండలము నుండి నలుగురు అరకులోయ సర్కిల్ పరిధిలో 24 మంది కొత్తగా పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపిక అయిన వారికి అరకు లోయ పోలీస్ సర్కిల్ కార్యాలయంలోసీఐ ఎల్ హిమగిరి మరియు అరకు లోయ ఎస్ఐ జి గోపాల్ రావు కానిస్టేబుల్ గా ఎంపికైనవారిని కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువ తో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో చదువుతున్నయువతి యువకులు కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ లను ఆదర్శనంగా తీసుకొని మరెన్నో ఉద్యోగాలు సాధించడానికి ప్రయత్నించాలని సిఐఎస్ఐలుతెలిపారు. గంజాయి డ్రెస్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రభుత్వం నిర్వహించే అర్హత పరీక్షల్లో ఉద్యోగాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల్లో ప్రతి ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులు వాటినిసద్వినియోగం చేసుకొని మంచి మార్గంలో ముందుకు వచ్చి తల్లిదండ్రులకు మంచి పేరు తో పాటు సమాజానికి సేవ చేయాలని సిఐ హిమగిరి,గోపాలరావులుతెలియజేశారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన వారి కుటుంబ సభ్యులు మరియు అరకులోయ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తాంగుల మోహన్ రావు మరియు రామారావు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో ఏకలవ్య విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

### మానవత్వం చాటిన ప్రిన్సిపల్ సన్యాసినాయుడు



**అరకులోయ, డిసెంబర్ 12 (మనసులో మాట):** సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలం ఏకలవ్య పాఠశాలలో ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తిస్తున్న సన్యాసి నాయుడు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రత్యేక దృష్ట్యా ప్రత్యేక చొరవతో అరకులోయ, అనంతగిరి మండలాల్లో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నూతనంగా ప్రవేశించిన 10వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్న55 మంది విద్యార్థులకు సిబిఎస్ఇ సిలబస్‌కు సంబంధించిన పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేకపోవడాన్ని గుర్తించిన అనంతగిరి ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సన్యాసినాయుడు సొంత ఖర్చులతో ఢిల్లీ నుంచి పుస్తకాలను కొనుగోలు చేసి తెప్పించి విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది ప్రిన్సిపల్ సన్యాసినాయుడును హృదయపూర్వకంగా ధన్యవాదములు అభినందనలు తెలియజేశారు.పాఠశాల చైర్మన్ మరియు తల్లిదండ్రుల సమక్షంలో పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపల్ సన్యాసినాయుడు చాటిన మానవత్వానికి ప్రశంసించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## 18 నుంచి జాతీయ వినియోగదారుల వారోత్సవాలు

- 24 న జాతీయ వినియోగదారుల దినోత్సవం
- ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహణ
- జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు

**అనకాపల్లి, డిశంబరు 12(మనసు లో మాట):** జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18 నుంచి 24 వరకు జాతీయ వినియోగదారుల వారోత్సవ వేడుకలు జరగనున్నాయని జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు తెలిపారు. ఈ నెల 24 న జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ 2025 సంవత్సరానికి 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం' అనే థీమ్ తో ఈ వేడుకలను రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 18 నుంచి24 వరకునిర్వహిస్తున్న జాతీయ వినియోగదారుల వారోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం' అంశంపై విద్యార్థుల కు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని తెలిపారు.వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో విజేతలకు ప్రథమ, బహుమతి గా పది వేలు రూపాయలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా 7,500, 5 వేలు రూపాయలు నగదు, ప్రశంసా పత్రాలను విశాఖపట్నం లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో విజేతలకు అందజేస్తారని, జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గా 5 వేలు రూపాయలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా 3 వేలు, 2 వేలు రూపాయలు నగదు, ప్రశంసా పత్రాలను జిల్లా స్థాయి కార్యక్రమంలో విజేతలకు అందజేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వినియోగ దారుల హక్కులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, కన్స్యూమర్ క్లబ్ విద్యార్థులతో వినియోగదారుల ప్రవర్తన, బాధ్యతా యుతమైన వినియోగదారునిగా వ్యవహరించడం మొదలగు అంశాలపై ప్రతిజ్ఞ ఉంటుందన్నారు. అదే విధంగా వారం రోజులపాటు జరగనున్న జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకల సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐఇసి (సమాచారం, విద్య, కమ్యూనికేషన్) సామగ్రితో ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలలో నిర్వహించే అన్ని కార్యక్రమాల ఫోటోలు ఎల్ఇఏపి (పాఠశాల విద్య), జ్ఞానభూమి (ఇంటర్మీడియట్ విద్య) డిజిటల్ ప్లాట్ఫారమ్లలో అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి, వాణిజ్య పన్నులు, లీగల్ మెట్రాలజీ, ఆరోగ్యం, విద్య, రవాణా, వినియోగదారు ల సంఘాలు, ఆహార భద్రత మొదలగు వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జాతీయ వినియోగదారుల వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సప్లయి అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావు నాయుడు, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాఅధికారి ఎం. వినోద్ కుమార్, తూనికల కొలతలశాఖ సహాయ కంట్రోలర్ బి.రామచంద్రయ్య, ఫుడ్ ఇనస్పెక్టరు కె.సతీష్ కుమార్, వినియోగదారుల సంఘాల అధ్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ, ఎన్. సంజీవరావు, బి.త్రినాధరాజు, రెడ్డి సత్యనారాయణ, పి. భువనేశ్వరరావు, ఆర్. రాంబాబు, ఆర్. శివసత్య నారాయణ, ఎం. యల్లారావు, పి.రాజు, ఇ.ఎస్.ఎన్. మూర్తి, డి.ఎన్.ఎస్.భవాని, కె.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్ట్ లా క్యాప్టలిస్ట్ లా

### - భారత్ ఆదివాసీపార్టీ



**గూడెం/సీలేరు డిసెంబర్ 12:(మనసు లో మాట)..** కమ్యూనిస్ట్ లా క్యాప్టలిస్ట్ లా (పెట్టుబడిదారులా), 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో మైనింగ్ బినామీలుగా కమ్యూనిస్ట్ లు వ్యవహరించడం సిగ్గుగా లేదా అని కమ్యూనిస్ట్ నాయకులను ఉద్దేశించి భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తీవ్రంగా విమర్శించారు.మన్యంలో మైనింగ్ తవ్వకాలకు వ్యతిరేఖమని,పోరాటం చేస్తామని,పోరాటానికి చిరునామా మేమేనని,గిరిజనులకు పోరాటం నేర్పింది మేమేనని చెప్పుకొనే కమ్యూనిస్టు,ఆదివాసైనా భారత కమ్యూనిస్ట్ పార్టీ అల్లూరి సీతరామరామజిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారయణ పేరుతో కొయ్యూరు మండలం బకులూరులో రంగురాళ్ళ క్వారీ లీజు వెనక పూర్తిగా కమ్యూనిస్ట్ పార్టీ ఉందని,బకులూరు రంగురాళ్ళ క్వారీ లీజుదారుడు పొట్టిక సత్యనారయణతో పాటు అసలు పెట్టుబడుదార్లు అయినా కొంతమంది గిరిజనేతరులు బకులూరు గ్రామసభకు వచ్చి 2013లో సబ్ కలెక్టర్ శివకుమార్ తవ్వకాలకు అనుమతి ఇచ్చారని,పీసా చట్టం,గ్రామసభలు ఈ తవ్వకాలకు చెల్లవని,గత ప్రభుత్వ హాయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి,ఈ ప్రభుత్వంలో తెలుగుదేశంపార్టీ వారికి ముడుపులు సమర్పించి అనుమతులు తెచ్చుకొన్నామని నిస్సిగ్గుగా చెప్పడం,గ్రామంలో చదువుకొన్న ఒక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆదివాసీ యువతకు ప్రలోభాలకు గురి చేయడం జరిగిందని,కమ్యునిస్టు మిగతా పార్టీలను పెట్టుబడిదారి(భూర్జావ)పార్టీలంటారు,ఇప్పుడు కమ్యూనిస్ట్ పార్టీని మిని భూర్జావపార్టీ అనొచ్చా అని,కమ్యూనిస్ట్ లు ఈ మైనింగ్ వెనక ఉండి నడిపించడం సబబుగా ఉందా అని, బకులూరు గ్రామస్తులతో పీసా చట్టం,గ్రామసభ ద్వారా ఈ రంగురాళ్ళ క్వారీని అడ్డుకొంటామని ఆయన స్పష్టం చేసారు.

### వేతనాలు పెంచాలని అంగన్వాడీ లు కలెక్టరేట్ ఎదుట ఆందోళన

# తక్షణమే అంగన్వాడీ ల సమస్య పరిష్కరించాలి

### - సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు






**అనకాపల్లి, డిసెంబర్ 12 (మనసు లో మాట):** అనకాపల్లి కలెక్టరేట్ ఎదుట శుక్రవారం వేలాదిగా అంగన్వాడీ లు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రసంగిస్తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుంచి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, అంగన్వాడీ లకి వేతనాల పెంపు, సమస్యల పరిష్కారం చేయాలని 2023 లో 42 రోజుల పాటు చేపట్టిన సమ్మె సందర్భంగా జూలై 2024 న అంగన్వాడీల వేతనాలు పెంచుతామని, ఇతర సమస్య లు పరిష్కారం చేస్తామని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదన్నారు. కష్టపడుతున్న కార్మికులకు వేతనాలు ఇవ్వటానికి చేతులు రాని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను దుయ్యబట్టారు. అంగన్వాడీ ల సంక్షేమ పథకాలు ఇవ్వని ప్రభుత్వం బడా కార్పొరేట్లకు భూములు, వనరులను కారు చౌకగా కట్టబడు తుందని విమర్శించారు. లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను విడిచి పెట్టుబడిదారులకు ఊడిగం చేయటానికి బిజెపి, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పన్నాగం పన్నిందన్నారు. లేబర్ కోడ్స్ , కార్మిక వ్యతిరేక విధానాలు, అంగన్వాడీ లకు వేతనాలు తదితర అంశాలపై విశాఖపట్నం లో ఈనెల 31 న జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలలో చర్చించనున్నామని ఆయన తెలిపారు. అలాగే ఫిబ్రవరి నెలలో దేశవ్యాప్త సమ్మె కూడా సన్నద్ధం అవుతున్నామని ఆయన హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్రావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .నాగశేషు మాట్లాడుతూ అంగన్వాడీలకు గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెరగలేదని 42 రోజులు సమ్మె సందర్భంగా సమ్మె శిబిరాలకు తెలుగుదేశం నాయకులు వచ్చి అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అనాడు వాగ్దానం చేశారన్నారు. అధికారం లోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా నేటికీ వేతనాలు పెంపు పై మాట్లాడటం లేదని, పైగా అంగన్వాడీలకు నష్టం కలిగించే చర్యలుచేపడుతున్నారని, ఫ్రీ స్కూలు జరగకుండా ఆన్లైన్ పనులు ఒత్తిడి చేస్తున్నారన్నారు.ఏదేమైనా అంగన్వాడి సెంటర్ల పిల్లలకు అమ్మఒడి వర్తింపజేసి, యూనిఫామ్ , పిల్లలకు స్నాక్స్ ఇవ్వలన్నారు. వేసవి సెలవుల్లో అంగన్వాడీ వర్కర్లకు హెల్పర్లకు ఒకేసారి సెలవులు ఇవ్వాలని, సూపర్వైజర్ల ప్రమోషన్లు వెంటనే భర్తీ చేయాలని, పిల్లలకు ఇచ్చే మెనూ పరిమాణాన్ని పెంచాలన్నారు. లేకుంటే అంగన్వాడీ లు భవిష్యత్తు పోరాటాలకి చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం. జగ్గనాయుడు, జిల్లా అధ్యక్షులు వి.వి. శ్రీనివాసరావు, అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.కుమారి, కోశాధికారి రమణమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి, రామలక్ష్మి, సత్యవేణి, మంగ, సామ్రాజ్యం, మహాలక్ష్మి, తనుజ, కృష్ణవేణి, ఆధికసంఖ్య లో అంగన్వాడీ లు తదితరుల పాల్గొన్నారు.

## ఎపియన్జిజిఓస్ సబ్బవరం తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం

### - అధ్యక్షులుగా జేసుదాస్




**సబ్బవరం, డిసెంబర్ 12, ( మనసులో మాట):** ఎపి యన్ జి జి ఓ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా సబ్బవరం తాలూకా యూనిట్ కార్యవర్గ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవమైంది. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం న శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్బవరం నందు జరిగినవి. ఈ సందర్భంగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు పరచగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి నక్కపల్లి తాలూకా ఎన్నికల అధికారి కే శ్రీనివాస్,ప్రెసిడెంట్ సహాయక అధికారి సత్యనారాయణ ప్రకటించారు మరియు ఎన్నికల పర్యవేక్షణ అధికారి ఏ జె సత్యనారాయణ వ్యవహరించారు.ఈ ఎన్నికలలో సబ్బవరం తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులు గా కే.జేసుదాస్,అసోసియేటెడ్ అధ్యక్షులు కే .నర్సింగరావు ఉపాధ్యక్షులు గా జి.శ్రీనివాసరావు,బి వి ఎస్. పణి కుమార్,కె.వి .రమణ రావు,కార్యదర్శి పి.కె.వి నారాయణరావు, సంయుక్త కార్యదర్సులు గా కె ఎల్ వి కిరణ్ కుమార్, కే.జానకి రామ్, టి.విజయ్ కుమారి, సంయుక్త కార్యదర్శి టి .రేణుక నాగిని దేవి,కోశాధికారి ఎన్.మురళి మోహన్ ల ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికలు పరిశీలకులు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన సబ్బవరం తాలూకా యూనిట్ కార్యవర్గవర్గ సభ్యులను, అనకాపల్లి జిల్లా ఏడిహెచ్ఓసి చైర్మన్ పీలా సూర్యనారాయణ(రవి) కన్వీనర్ శేషుకుమార్ కమిటి సభ్యులు సత్యనారాయణ, ఆనంద్ ఎన్నికైన కార్య వర్గ సభ్యులకు శుభాకాంక్షలు మరియు అభినందించారు.

### కూటమి ప్రజాప్రతినిధుల్లారా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై

# మీ మనసులో మాట వెల్లడించాలి

### అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ సూటి ప్రశ్న




**మునగపాక, డిసెంబర్ 12, మనసులో మాట..** పరిపాలన సౌలభ్యానికి ఎంతో అనుకూలంగా ఉండి అనకాపల్లి రెవిన్యూ డివిజన్ కి అతి దగ్గరలో ఉన్న మునగపాక మండలాన్ని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో విలీనం చేయడానికి కూటమి ప్రజాప్రతితులు ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ తమ అభిప్రాయాలను ప్రజల ముందు బహిర్గతం చేయాలని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడు ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు. మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్లోనే కొనసాగించాలని గత ఐదు రోజులుగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు స్పందన లేకపోవడం దురదృష్టకరమని, మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో విలీనం చేయడంలో తమ అభిప్రాయాలను ఇప్పటివరకు తేట తెల్లం చేయకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అభిప్రాయ సేకరణ చేసి కూటమి నేతలు మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించేలా నిర్ణయం తీసుకోవాలని లేనియెడల తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని ప్రసాద్ హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ అధికారులు దృష్టికి ఈ సమస్యపై ప్రత్యేకంగా చర్చించడం జరిగిందని, ప్రభుత్వ అధికారులు కూడా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ప్రసాద్ స్థానిక ఎంపీడీవో తో వాగ్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైయస్సార్సీపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, గ్రామ సర్పంచి దిమ్మల అప్పారావు, వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మూలపేట సర్పంచ్ బి శెట్టి గంగప్పల నాయుడు, పాటి పల్లి సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, నరాలశెట్టి సూర్యనారాయణ, ఆడారి కాశి బాబు పలువురు నేతలు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికే

# కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

### రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, డిసెంబర్ 12 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం జరిగింది. టీడీపీ శ్రేణులు, ప్రజల నుంచి ఏపీయుఎఫ్ డిసి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా పాస్ పుస్తకాల కోసం అనకాపల్లి మండలానికి చెందిన రైతులు వారికి పిర్యాదు చేయగా ఆయన తహసీల్దార్ తో మాట్లాడి వెంటనే పాస్ పుస్తకాలను మంజూరు చేయాలనీ కోరారు. అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామం నుంచి చోడవరం వరకు నడుపుతున్న ఆర్టీసీ బస్సు సమయపాలన మార్పులు చేసి పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నడపాలని వారు కోరగా ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడడం జరిగింది. అంతేకాకుండా రేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సిసి రోడ్లు, కాలువల కోసం వినతులు అందజేయాగ మాజీ మంత్రి,శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిఎస్ఎంకె జోగినాయుడు, అధికసంఖ్యలో ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



### ఆసుపత్రి కార్మికులు కనీస వేతనం

# అములు చేయాలి

### - ఏఐటీయూసీ డిమాండ్...

**కె. కోటపాడు, డిసెంబర్ 12 ( మనసులో మాట):** జిల్లాలో జిల్లా, ఏరియా,సామాజిక ఆసుపత్రి లోపనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు కు ప్రభుత్వం జీవో ప్రకారం కనీస వేతనం అములు చేయాలనీఎ.పి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్. వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు లెక్కల లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించి సూపరడెంట్ శ్రీ లక్ష్మి కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ నేత లక్ష్మి మాట్లాడుతూ జీవో 138 ప్రకారం శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి రూ.16000/- వేతనంలో కార్మికుని పిఎఫ్, ఈఎస్ఐ వాటగా రూ.2040లు మినహాయించి రూ.13960/- ప్రతినెలా ఏడవ తేదీ లోపు చెల్లించాల్సి ఉంది. అలాగే సూపర్వైజర్లకు రూ. 21వేలు వేతనం చెల్లించాల్సి ఉంది. కానీ ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంగించి వేతనాలు చెల్లిస్తున్నారుఅని తెలిపారు. కార్మికులకు చట్టప్రకారం ఉద్యోగ నియామక పత్రం ఇవ్వాలి. అలాగే సం.కి 3 జతల యూనిఫామ్ మరియు నెలకు 4 వారాంతపు విశ్రాంతి దినములతో పాటు సం.కి 15 సాధారణ మరియు 15 రోజులు వేతనంతో కూడిన సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.వైద్య సంస్థలలో రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా షిఫ్ట్ విధానం అమలు చెయ్యాలని కోరారు కార్యక్రమం లో, బంటుపల్లి లక్ష్మి,, టీ నాగ రత్నం, అరుణకుమారి, సత్యవతి, పుష్ప, సీ హెచ్ లక్ష్మి, నూకరాజు పాల్గొన్నారు

## సబ్బవరం మండలం మాదిగల ఆత్మీయ కలయిక




**సబ్బవరం, డిసెంబర్ 12, ( మనసులో మాట):** సబ్బవరం మండలం దేవీ పురంలో శుక్రవారం మాదిగల ఆత్మీయ కలయిక ఏర్పాటు .సబ్బవరం మండలం లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మాదిగలు తమ అనుభవాలను పంచుకోగా సీనియర్ నాయకులు మాదిగలు యొక్క చరిత్ర ని వివరించి భవిష్యత్ లో మాదిగలకి ఎటువంటి కష్టం వచ్చినా ప్రతి ఒక్కరూ రాజకీయాలుకి అతీతంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సబ్బవరం మాదిగలందరూ ఎం ఆర్ పి ఎస్ అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ ని అనకాపల్లి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బిజెపి నియమించిన సందర్భంగా సబ్బవరం మాదిగలు సాలువా కప్పి సన్మానించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గొటివాడ సన్యాసి, కొమ్ము కోటి అప్పారావు, బొర్రా జయరాజు, నిమిడితల్లి చిన్నారావు, దువ్వ మనోహర్,కోరుబిల్లి మారాజు, మారేడుబూడి మహాలక్ష్మి నాయుడు, కొమ్ము చైతన్య, గొటివాడ ప్రవీణ్, చంద్రరావు,శివ, సురేష్,ప్రసాద్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళల్లో ప్రతి ఇంటి నుండి

## ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి

### డి ఆర్ డి ఏ జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్



**మునగపాక, డిసెంబర్ 12, మనసులో మాట..** మునగపాక మండలం లో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు కెవసంతలక్ష్మి ఆధ్వర్యంలో మండలంలో గల గ్రామ సంఘాల సహాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి డి.ఆర్.డి.ఎ జిల్లా అదనపు ప్రాజక్ట్ డైరెక్టర్ డైజీ హాజరుకావడం జరిగింది. సహాయకులకు మండలం లో అన్ని మహిళా సంఘాలు బలోపేతం కావాలని ప్రతి సంఘానికి బ్యాంకు లీకేజ్, స్త్రీనిది లోన్స్, ఎస్సీ, ఎస్టీలకు ,0 % వడ్డీ తో ఇచ్చే ఉన్నతి ఋణాలు , సిఐఎఫ్ఋణాలు, సకాలంలో ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన విదంగా ప్రతి మహిళా లక్షాదికారులు రావాలని, అలాగే మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చెయ్యాలని, అలాగే ప్రతి మహిళా జీవనోపాది కార్యక్రమాలు చేపట్టి వారి కుటుంబాలను ఆర్థికంగా తీర్చి దిద్దుకునే విదంగా తయారు చెయ్యాలని గ్రామ సంఘం సహాయకులకు (వివో ఏ) నిర్దేశించడం జరిగింది . ఈ సమావేశానికి జిల్లా ప్రాజక్ట్ మేనేజర్ క్షుమారస్వామీ, జిల్లా స్త్రీనిధి జనరల్ మేనేజర్ మరియు మేనేజర్ సుదీర్, సీసీలు మ్లైదినాయుడు ,, శ్రీను,,, వేణు, ,, అనురాధ, ,, నాగమణి, ,, అకౌంటెంట్స్ వెంకటలక్ష్మి,, త్రివేణి మరియు వివిద గ్రామ సంఘాల నుండి వచ్చిన వివో ఏ లు హాజరుకావడంజరిగింది.

## పోలవరం కాలువ పనులకు భూ సరిహద్దులు గుర్తించండి

### - ఆర్డీఓ షేక్ అయిషా



**సబ్బవరం, డిసెంబర్ 12, ది ( మనసులో మాట):** బాబు జగజీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా పోలవరం కాలువ పనులు చేపట్టేందుకు వీలుగా భూ సరిహద్దులు గుర్తించాలని ఆర్డీవో షేక్ అయుష సూచించారు మండలంలోని నలరేగులపాలెం గ్రామంలో ఆమె శుక్రవారం పర్యటించారు ఈ సందర్భంగా పోలవరం కాలవకు సహకరించిన భూములను క్షేత్ర పరిశీలన చేశారు రెవిన్యూ అధికారులు సిద్ధం చేసిన మ్యాపులను పరిశీలించారు గ్రామంలో సహకరించిన భూములు వివరాలను తాసిల్దార్ చిన్నకృష్ణను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ భూమి 54. 36 డి పట్టా భూమి 2.97 ఎకరాలు జిరాయితి 36.52 ఎకరాలు మొత్తం 90.88 ఎకరాల భూమిని సేకరించినట్టు చెప్పారు కాలువ పనులు ప్రారంభించేందుకు వీలుగా సరిహద్దులో మార్ఫింగ్ ఏర్పాటు చేసి సోమవారం నాటికి సంబంధించిన అధికారులకు అప్పగించాలని ఆర్డీవో సూచించారు మండల సర్వేర్ లాలం అప్పారావు ,ఆర్ఐ వీ .వీరయ్య వీఆర్వో రుక్మిణీ , సచివాలయం సర్వేర్ మస్తాన్ వలి పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శనివారం 13 డిసెంబర్ 2025







# రాజమండ్రిలో కదం తొక్కనున్న కలం వీరులు

- ఉధృతి రూపంలో ఉద్యమం
- గుండెల్లో గూడుకట్టుకున్న అవమానాలు, ఆవేదనలు ఆవిష్కృతానికి వేదిక అయిన.. 3వ సమావేశం
- నానాటికీ పెరుగుతున్న జర్నలిస్టుల మద్దతు
- కలెక్టర్, ఎస్పీలను కలిసేందుకు కార్యాచరణ
- అందరి నిర్ణయం.. ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరగాలన్నదే..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** ఒకటీ రెండు సంవత్సరాలు కాదు..ఏకంగా ఆరు సంవత్సరాలుగా వారి గుండెల్లో గూడుకట్టుకున్న ఆవేదనలు వ్యక్తపరచడానికి చక్కని వేదికగా ఆవిష్కృతమైంది 'రాజమహేంద్రవరం ఉద్యమ జర్నలిస్టుల' మూడవ సమావేశం. అందరినోటా ఒకటే మాట, ఒకటే డిమాండు అదే..'ది రాజమండ్రి ప్రెస్ క్లబ్' కు నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని. ఎన్నికలు నిర్వహించే వరకూ అవిశ్రాంత పోరాటానికి నేను సిద్ధమంటే, నేను సిద్ధమని ప్రకటించడం..అక్కడి వాతావరణం సమరోత్సాహాన్ని తలపించింది. మరొక విషయం ఏమిటంటే.. తమకు ఏ పదవీ అక్కర్లేదు.. అటువంటి కోరికా లేదు. కాకపోతే ఎన్నికలు మాత్రం చట్టపరంగా జరగాలి. 1993 క్లబ్ ప్రారంభ సమయంలో బైలాలో పొందుపరిచినట్టుగా ఏటా ఎన్నికలు జరపాలి. ప్రెస్ క్లబ్ అంటే ఏ కొందరికో మాత్రమే అడ్డా కాదు. జర్నలిస్టు అన్న ప్రతి ఒక్కరి అడ్డా. రమ్మనడానికి, పొమ్మనడానికీ ఎవరికీ అధికారం లేదు. ఎవరి పెత్తనం అవసరం లేదనేది సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్క జర్నలిస్టు మనోభిప్రాయం. ఈ సమావేశానికి చిన్నా, పెద్ద పత్రికలే తారతమ్యం లేకుండా.. 'ఉద్యమ జర్నలిస్టుల' మూడవ సమావేశానికి స్వచ్ఛందంగా హాజరై..మేమూ వస్తాం, మీ వెంట నడుస్తాం, ఎంత కాలం ఎన్నికలు నిర్వహించకుండా ఆధిపత్యం చెలాయిస్తారో అదీ చూద్దాం అంటూ జర్నలిస్టులలో పోరాట స్ఫూర్తి నింపే సందేశాలతో సంపూర్ణ భరోసా ఇవ్వడం 'ఉద్యమ ఉధృతి'ని ప్రతిబింబించింది. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) కార్యాలయంలో న్యాయవాది మేడా శ్రీనివాస్ అధ్యక్షతన గత వారం పది రోజుల నుంచి వరుసగా నిర్వహిస్తున్న తొలి, మలి సమావేశాల కంటే..గురువారం రాత్రి నిర్వహించిన మూడవ సమావేశానికి అనూహ్యంగా జర్నలిస్టుల సంఖ్య పెరిగింది. సమావేశానికి వచ్చిన ప్రతీ ఒక్క జర్నలిస్టు ముఖంలో ఏదో తెలియని తెగింపు, పట్టుదల, కసి ప్రస్ఫుటంగా కనిపించాయి. ఏమైనా సాధించాలనే పట్టుదల వారి స్వరాల గాంభీర్యత చెప్పకనే వ్యక్తమైంది. సమావేశానికి వచ్చిన జర్నలిస్టులతో సమావేశానికి హాజరు కాని మరికొందరు సీనియర్, జూనియర్ పాత్రికేయులు 'తమ మద్దతు కూడా ఉందని' వర్తమానం పంపడం విశేషం. నిజంగా గురువారం రాత్రి ఉద్యమ జర్నలిస్టుల సమావేశం చూస్తే..శ్రీశ్రీ.."వస్తున్నాయ్ వస్తున్నాయ్ జగన్నాథుని రథ చక్రాల్" కవిత గుర్తుకు వచ్చింది. ఇదే అసలైన పోరాట స్ఫూర్తిని రగిలించే క్షణం.. ఈ క్షణాలు లక్ష్యం నెరవేరే వరకూ అలానే ఉండాలని ప్రతి ఒక్క జర్నలిస్టు అనుకునే ఉంటారు. నిజంగా.. ఈ సమావేశంలో ఒక్కొక్క జర్నలిస్టు మాట్లాడుతుంటే..తమ మనసులో ఇంత బడబాగ్ని ఎలా భరిస్తున్నారో కదా అనే ఆశ్చర్యం, ఒకింత ఆవేదన కలిగింది. తమకు నచ్చిన వారిని ప్రెస్ క్లబ్ లోకి ప్రవేశ అర్హత, ఎదురు తిరిగిన వారిపై కక్ష పూరిత చర్యలు..ఏంటీ దురాగతం?, ఏంటీ దారుణం?, ఏంటీ విష సంస్కృతి?.. అసలు ఏ దురుద్దేశం వారిలో గూడుకొట్టుకుందనే ప్రశ్నలు సమావేశంలో మాట్లాడుతున్న వారి నోటమ్మట తెలియకుండానే ఆవేశంగా వచ్చేశాయి. గత పాలకవర్గాలతో తమకున్న అనుభవాలు కొందరు వ్యక్తపరిచారు. ఇప్పటికైనా జాగృతమై ఎంతో ప్రతిష్ఠాత్మకమైన 'ది రాజమండ్రి ప్రెస్ క్లబ్' ను ప్రాణాలొడ్డైనా కాపాడుకోవాలనే తపనను అందరూ తమ సందేశాల ద్వారా వ్యక్తపరిచారు. ఎవరిలోనూ ఏ ఆశ, కోరిక, పదవీ కాంక్ష, అధికార దర్పం ప్రదర్శించాలనే భావమైతే కనిపించలేదు. సమరోత్సాహానికి సిద్ధపడ్డ సుశిక్షితులైన సైనికుల్లా కనిపించారు.

**ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం జేఏసీ ఏర్పాటు..**
**-కార్యాచరణకు సమాయత్తం**

'ది రాజమండ్రి ప్రెస్ క్లబ్' కు ఎన్నికలు జరిపించాలని జర్నలిస్టు సంఘాలకు అతీతంగా జరుగుతున్న ఉద్యమం నానాటికీ తీవ్ర మవుతోంది. ప్రెస్ క్లబ్ కార్యవర్గం పేరుతో నాయకులుగా వ్యవహరిస్తున్న వారి తీరును గురువారం నిర్వహించిన సమావేశంలో వక్తలు తీవ్రంగా ఎండగట్టారు. సంస్థల పరంగా కాకుండా వ్యక్తిగత రాగ ద్వేషాలతో, కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే వారిని సభ్యత్వాలను తొలగించడం, కొత్త వారికి నిరాకరించడం వంటి చర్యలతో ప్రెస్ క్లబ్ నిర్వహణను వారి గుప్పెట్లో పెట్టుకున్నారని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. అలాగే కొంత మేరకు అసత్య, చెడు ప్రచారాలు చేస్తూ సభ్యుల పరువు తీస్తున్నారని మండి పడ్డారు. అదే సమయంలో ప్రెస్ క్లబ్ నాయకులుగా చెప్పుకుంటున్న వారు వ్యక్తిగతంగా, ఆర్థికంగా లక్షల రూపాయల మేర లబ్ధి పొందుతున్నారనే విమర్శలూ వచ్చాయి. జీత భత్యాలు లేని ప్రస్తుత జర్నలిజం వృత్తిలో ప్రెస్ మీట్లు గాని, కార్యక్రమాల్లో గాని ఎవరైనా నిర్వాహకులు స్వచ్ఛందంగా కానుకల రూపేణా ఇస్తే దాన్ని భూతద్దం లో చూపి పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవం మాట్లాడితే ప్రెస్ క్లబ్బు పేరుతో లక్షలాది రూపాయలు దోపిడీ చేసేవారు పెద్ద దొంగలని అభివర్ణించారు. ప్రెస్ క్లబ్ ను కొంతమంది సొంత జాగీర్గా భావించుకుని రాజ్యమేలుతున్నారని, షాపులకు అద్దెలు కట్టడం లేదని, క్లబ్బులో లేని వారికి, సభ్యత్వాలు ఉన్నాయని, విద్యావంతులు 20, 30 ఏళ్లపాటు జర్నలిస్టుగా అనుభవం ఉన్నవారికి, ఆర్ ఎన్ఐ సర్టిఫికెట్లు ఉన్నవారికి మాత్రం సభ్యత్వాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజమండ్రి, రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్బు లు రెండూ కూడా మనుగడలో లేవని, ఒక సంఘానికి ప్రాతినిధ్యం వహించే ప్రస్తుత నాయకులకే అర్హత లేదని, అలాంటివారు మిగతా వారి అర్హతలు, అనర్హతలు గురించి మాట్లాడటం ఎంతవరకు నైతికత ఉందని సమావేశంలో సూటిగా పలువురు ప్రశ్నించారు. గత ఆరేళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా, జమా లెక్కలు చెప్పకుండా, సభ్యుల సంక్షేమం పట్టించుకోకుండా ఇంకా కుట్రలు, కుతంత్రాలు చేస్తూ వారి అనుచరులతో భౌతిక దాడులకు దిగుతున్నారని సభ్యులు ఆరోపించారు. జిల్లా శాఖల ఉన్నతాధికారులపై ప్రజా ప్రతినిధుల, మంత్రుల నుంచి తీవ్ర వత్తిడి తీసుకొస్తున్నారని, వారు సైతం సమస్యను పరిష్కరించకుండా విజ్ఞతను కోల్పోవడం పట్ల మెజారిటీ సభ్యులు ఆక్షేపణలు వ్యక్తం చేశారు. గత కలెక్టర్ హయాంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు సభ్యత్వాలపై డీపీఓ, డీపీఆర్ఓ, ఆర్డీఓలతో ఒక కమిటీ వేశారని, ఈ కమిటీ పూర్వపరాలు పరిశీలించి ఎన్నికలు జరిపించే లోగా గత కలెక్టర్ బదిలీ కావడంతో సమస్య మళ్ళీ మొదలుకొచ్చింద న్నారు. దాంతో మళ్లీ ఉద్యమాన్ని తీవ్రం చేయడానికి మెజారిటీ సభ్యులు సమయత్తమవుతున్నారు.

**ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం జేఏసీ ఏర్పాటు..**

ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరిపించాలనే ప్రధాన డిమాండుతో పలు యూనియన్లకు చెందిన జర్నలిస్టులతో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు అయింది. జేఏసీ కమిటీ ఆధ్వర్యంలోనే జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను, మంత్రులను, ప్రెస్ క్లబ్ కు చెందిన మాజీ నాయకులను కలిసి సమస్యను వివరించడానికి, పరిష్కార మార్గం కనుగొనడానికి సిద్ధమవుతున్నారు. జేఏసీ గౌరవ సలహాదారుడిగా పీ రామ్మూర్తి, చైర్మన్ గా చేబోలు రాజు, కన్వీనర్ గా డీ అబ్రహం లింకన్, కో కన్వీనర్ గా వీ రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ లు గా ఎం సోమరాజు, మహిళా ప్రతినిధిగా డీ విశాలాక్షి, ఆర్గనైజర్ గా జీ గిరీష్ కుమార్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఐ దామోదర్, పీ వెంకటేష్, టీ పురుషోత్తమరాజు, ఎస్ రాఘవేంద్ర, మీడియా కోఆర్డినేటర్లుగా కే రత్న కిషోర్, ఎం రమేష్ లు వ్యవహరిస్తారని తెలిపారు. కాగా జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో మెజారిటీ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ను, జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రాలు సమర్పించడానికి సంసిద్ధమవుతున్నారు. అధికారుల స్పందన చూసి తదుపరి కార్యాచరణ ఉంటుందని జేఏసీ కమిటీ తెలిపింది.



# నగర పాలక దుకాణ సముదాయ మరమ్మతు పనులు

## రూ. 43 లక్షలతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శ్రీకారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** ప్రజలకు అవసరమైన... ఉపయోగకరమైన పనులు మాత్రమే కూటమి ప్రభుత్వం చేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక కంబాల చెరువు వద్ద ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్‌కు రూ. 43 లక్షలతో మరమ్మతు పనులకు కూటమి నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 36వ డివిజన్ పరిధిలోని ఇదే షాపింగ్ కాంప్లెక్స్ పై భవనంలో నగర పాలక సంస్థ పర్యవేక్షణలో నిరాశ్రయులు, యాచకుల కోసం రాత్రి నైట్ షెల్టర్ ఉందన్నారు. వారికి రోజు రాత్రి సమయంలో భోజనాలు కూడా పెడుతున్నట్టు తెలిపారు. అలాగే ఇక్కడి షాపుల్లో దశాబ్దాలుగా అనేక మంది వ్యాపారాలు చేసుకోవడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం సదరు షాపింగ్ కాంప్లెక్స్ శిధిల స్థితికి చేరుకోవడం జరిగిందని, వాటికి మరమ్మతులు చేపట్టడుతున్నట్టు తెలిపారు. నీటికి ఎండకు తట్టుకునే విధంగా ఐరన్ షీట్స్‌తో కవర్ చేయడం, కొన్ని చోట్ల టైల్స్ వేయడం, మరుగు దొడ్లకు కూడా పూర్తిగా మరమ్మతులు చేపడుతున్నామన్నారు. అలాగే ఇటీవల గోకవరం బస్టాండు వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌కు మరమ్మతులు చేసేందుకు సుమారు రూ. 60 లక్షలతో శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అక్కడి షాపింగ్ కాంప్లెక్స్‌కు రక్షణ గోడ పూర్తిగా పడిపోయిందని, ఉర్దూ అకాడెమీ చాలా దారుణంగా తయారైందన్నారు. గత వైసీపీ పాలకులు ఐదేళ్లూ అదే మార్గంలో అనేక సార్లు ప్రయాణించారని వారి కంటికి ఆ ఉర్దూ అకాడమీ కానీ, ఆ షాపింగ్ కాంప్లెక్స్ కానీ కనిపించకపోవడం శోచనీయమన్నారు. వైసీపీ వారికి మైనారిటీలంటే ఎంత చిత్తశుద్ధి ఉందో ఆ కాంప్లెక్స్‌ను చూస్తేనే అర్థమవుతోందన్నారు. వారు ఏం పట్టించుకోలేదని... కూటమి ప్రభుత్వం సుమారు రూ.60 లక్షలతో మరమ్మతులు చేపడుతోందన్నారు. కాగా ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రమే కూటమి ప్రభుత్వం చేస్తోంది... చేస్తుంది అన్నారు. పబ్లిసిటీ కోసం... తమ వ్యక్తిగత అవసరాల కోసం ఏ పనీ చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు ఏది అవసరం... ఉన్నదాంట్లో ప్రజలకు ఏది కావాలో అవే చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏం చేస్తోందనేది ప్రజలు కూడా తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి 15.97 కోట్ల మంజూరు



**కాజులూరు (మనసులో మాట) డిసెంబరు 12..** కాజులూరు మండలంలో రూ. 15.97 కోట్లతో తొమ్మిది రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం మండలంలోని కొయ్యేరు గ్రామంలో చవ్వాకుల నారాయణమూర్తి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో గుంతల మయంగా, అధ్వానంగా తయారైన రోడ్లను కూటమి ప్రభుత్వం దప దఫాలుగా బాగు చేస్తున్న సంగతి ప్రజలకు తెలిసిందే. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచి ఈ నిధులు మంజూరు చేశారన్నారు అన్నారు. ఈ రోడ్ల నిర్మాణంతో నియోజవర్గంలో రోడ్లు దాదాపు కొత్త రూపు సంతరించుకుంటాయని భావిస్తున్నారు. రామచంద్రపురం నియోజవర్గానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్లు నిధులుతో అభివృద్ధి చేయడం మంత్రి సుభాష్ కృషి, పట్టుదలేనని అన్నారు.

**మంజూరైన రోడ్లు ఇవే..**

కాజులూరు మండలంలో అంద్రంగి నుంచి దుగ్గుదూరు 6.262 కిలోమీటర్ల రోడ్డు రూ. 4.90 కోట్లు, ఆర్యవటం నుంచి వయా జగన్నాథగిరి , మామిడాడ ,తర్లంపూడి 6.262 కిలోమీటర్ల రోడ్డు రూ. 2.61 కోట్లు, తుమ్మలపల్లి లంక నుంచి ముతుకుమిల్లి వయా ఆర్యవటం బంధనపూడి 4.931 కి.మీ. రోడ్డు రూ. 2.51 కోట్లు, గోప్పిరేవు నుంచి పల్లిపాలెం వరకు వయా నామవానిపాలెం 3.232 కి.మీ. రోడ్డురూ. 1.78 కోట్లు, కోలంక నుండి చలివేంద్రపాడు 2.717 కి.మీ. రోడ్డు రూ. 1.14 కోట్లు, కోలంక నుంచి పెదలంక 2.415 కి.మీ. రోడ్డు 0.49 లక్షలు, అలాగే పల్లిపాలెం నుంచి ఎర్రగుంట పేట 1.228 కి.మీ. రోడ్డు 0.68 లక్షలు, వై డి రోడ్ నుంచి పాలమూరు పాడు 0.847 మీ. రోడ్డు రూ. 0.47 లక్షలుతో మొత్తం రూ. 15.97 కోట్లతో రోడ్లు నిర్మించనున్నారు. దీనిపై పలు గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు కూటమి నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# అల్లూరి జిల్లాలో ఘోరం

- శుక్రవారం అర్ధరాత్రి ఘాట్ రోడ్డు నుంచి లోయలోకి దూసుకెళ్ళిన ప్రైవేటు బస్సు
- చింతూరు- మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో దుర్ఘటన
- బస్సు నియంత్రణ కోల్పోవడం వల్లే లోతైన లోయలోకి పల్టీలు
- ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి
- సంఘటనా ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించిన హోం మంత్రి, రవాణా శాఖ మంత్రి
- పరిహారం ప్రకటించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు





**అల్లూరి జిల్లా సీతారామరాజు జిల్లా (మనసులో మాట), డిసెంబరు 12:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చింతూరు నుంచి మారేడుమిల్లి వైపు ప్రయాణిస్తున్న ప్రైవేట్ బస్సు నియంత్రణ కోల్పోయి లోతైన లోయలో పడిపోయింది. రాజు గారి మెట్ల వద్ద ఉన్న మలుపు దాటే సమయంలో డ్రైవర్‌కు అదుపు తప్పడంతో బస్సు నేరుగా లోయలోకి దూసుకుపోయినట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి ప్రాంతమంతా ప్రయాణికుల సహాయం కోసం చేసిన కేకలతో మార్మోగిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు కూడా మృతిచెందినట్టు చెబుతున్నారు. ఈ సంఖ్య మరింత పెరగవచ్చుననే వార్తలు వినవస్తున్నాయి. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చిత్తూరు జిల్లాకు చెందిన 35 మంది యాత్రికులు, ఇద్దరు డ్రైవర్లతో ఓ ప్రైవేటు బస్సు (ఏపీ 39 యూఎం 6543)లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల సందర్శన కోసం బయలుదేరారు. గురువారం రాత్రి భద్రాచలం ఆలయాల దర్శనం ముగించుకుని అన్నవరం బయల్దేరింది. చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులోని రాజుగారి మెట్ట వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి దాదాపు 50 అడుగుల లోతు ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. పల్టీలు కొడుతూ లోయలో పడటంతో బస్సు మొత్తం నుజ్జునుజ్జయింది. యాత్రికుల ఆహాకారాలతో ఆ ప్రాంతం మార్మోగింది. చిమ్మ చీకట్లో..ఎక్కడున్నామో ఎలా బయటకు వెళ్ళాలో తెలియని అయోమయ స్థితి. కొందరు బస్సు కిటికీల గుండా బయట పడ్డారు. ఒకవైపు చలి, మరోవైపు దట్టమైన చీకటి..రాళ్ళు, తుప్పలు, భారీ వృక్షాల మధ్య ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ..తీవ్ర గాయాలతో కదల్లేని పరిస్థితిలో కొందరు..నరకాన్ని చవి చూశామని క్షతగాత్రులు చెప్పారు. ప్రమాదం సంభవించిన సమయంలో మొత్తం 37 మంది ఉన్నట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న చింతూరు పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే ఉందని అధికారులు భావిస్తున్నారు. సంఘటనా సమాచారం తెలియగానే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరోషాదేవి, జిల్లా కలెక్టర్ శుభం నోక్వాల్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చింతూరు ఏరియా ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షలు పరిహారాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి.. పరిహారం ప్రకటన..**

ప్రధాని మోదీ బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు పరిహారం అందజేస్తున్నట్టు ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ప్రధాని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ తదితరులు బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# 2027 గోదావరి పుష్కరాల తేదీలు ప్రకటించిన ప్రభుత్వం

## 2027 జూన్ 26 నుంచి జూలై 7వ తేదీ వరకూ..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2027 గోదావరి పుష్కరాల తేదీలను అధికారికంగా ప్రకటించింది. రెవెన్యూ (ఎండోమెంట్స్-2) విభాగం జారీ చేసిన జీఓఆర్టీ నెంబరు 1575, డిసెంబరు 12 (2025) ప్రకారం, గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26వ తేదీ నుండి ప్రారంభమై 12 రోజుల పాటు కొనసాగి జూలై 7వ తేదీతో ముగియనున్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. విజయవాడలోని ఎండోమెంట్స్ కమిషనర్ (ఎఫ్ఏసీ) నుంచి అందిన ప్రతిపాదనలు, తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద్ అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సంబంధిత నోటిఫికేషన్‌ను ఇదే తేదీన ఆంధ్రప్రదేశ్ గెజిట్ అసాధారణ సంచికలో ప్రచురించనున్నట్లు అధికారిక ప్రకటనలో తెలిపింది.

"2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహించబడతాయి" అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూ, ఈ తేదీలను అన్ని శాఖలు, దేవస్థానాలు, జిల్లా యంత్రాంగం పాటించాల్సినవిగా ప్రభుత్వ ఎక్స్ అఫీషియో కార్యదర్శి డాక్టర్ ఎం హరి జవహర్ లాల్ పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నేడు జాతీయ లోక్ అదాలత్


**- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జిల్లాలో 46 బెంచిలు ఏర్పాటు**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా నేడు (శనివారం) 4వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్‌బౌన్స్, యాక్సిడెంట్, బ్యాంకుల కేసులు, ప్రీ-లిటిగేషన్ తదితర కేసులను పరిష్కరించనున్నారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 46 బెంచిలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైకోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలానా కేసులను కూడా ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా ఎక్సైజ్ శాఖకు సంబంధించిన డ్యూటీ పేయిడ్, నాన్-డ్యూటీ పేయిడ్ కేసులు కూడా రాజీ ద్వారా ముగించుకోవచ్చని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కోసం మొత్తం 18,035 కేసులను రాజీ పరిష్కారానికి గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజీ ద్వారా తమ కేసులను వేగంగా పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.

## యూరియా పంపిణీకి కార్డులు సిద్ధం



**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 12..** రబీ సాగులో యూరియా పంపిణీకి కార్డులు సిద్ధం చేశామని మండల వ్యవసాయ అధికారి వి అశోక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కాజులూరు వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి అశోక్ మాట్లాడుతూ రబీ సాగులో యూరియా డిమాండ్ ను పురష్కరించుకుని ప్రతి రైతు యూరియా కొరకు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం నిర్దేశించిన ఎకరాకు మూడు బస్తాలు చొప్పున యూరియా అందించేందుకు చర్యలు తీసుకుందని ఈ క్రమంలో యూరియా దుర్వినియోగం కాకుండా సాగు చేస్తున్న భూ వివరాలకు సంబంధించి కార్డులు అందించేందుకు చర్యలు తీసుకున్నమని ఈ కార్డులను ప్రతి రైతుకు శనివారం నుండి అందించనున్నమని ఆయన తెలిపారు. ఈ కార్డులకు సంబంధించి ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతులు తమ పాసుబుక్ వివరాలను సిబ్బందికి అందజేసినట్లైతే వారు కార్డులు మంజూరు చేస్తారని తెలిపారు.

## జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన ట్రస్ట్ రూ.5 వేలు విరాళం

**కొత్తపేట (మనసులో మాట )నవంబర్ 12..** జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి, వేణుగోపాలస్వామి, ఆలయ అన్నదాన ట్రస్టు కి రావులపాలెం, మండలం లక్ష్మీ పోలవరం గ్రామానికి, చెందిన గోదావరి శ్రీధన్వి రూ,5 వేలు116, ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి కు అందజేశారు. దాతలకు స్వామి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం, స్వామి చిత్రపటాన్ని అందజేశారు. గర్భాలయ ప్రవేశమున్న ఆలయం భక్తులు కోరిన కోరికలు తీరుతాయని, ఐదు బుధవారంలో ఐదు ప్రదక్షిణలు చేసి స్వామి ని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం అని తెలిపారు.




## వైభవంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గేదెల నూకరాజు కల్యాణ మండపంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పట్టణ పేదల నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రాజెక్ట్ డైరెక్టర్ టీ కనకరాజు, స్థానిక నాయకులు ఏ సత్య నారాయణ, విభిన్న ప్రతిభావంతులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ టీ కనకరాజు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు అవకాశాలు, శిక్షణ, ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తుచేశారు. వారిలో నిక్షిప్తమైన ప్రతిభను వెలికితీసి సమాజంలో సమాన అవకాశాలు కల్పించడం అందరి బాధ్యత అన్నారు. ఈ వేడుకలు వారికి ప్రోత్సాహాన్నందించే వేదికగా నిలుస్తాయని వెల్లడించారు. విభిన్న ప్రతిభావంతులు శాఖ సహాయ సంచాలకుడు ఏవై శ్రీనివాస్ మాట్లాడుతూ డిగ్రీ, ఆపై చదువుతున్న ఎనిమిది మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు రూ.45 వేలు విలువైన మొత్తం రూ.3.6 లక్షలకు సమానమైన ల్యాప్‌టాప్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఈ వేడుకలు నిర్వహించామన్నారు. ఈ వేడుకల్లో సుమారు 550 మంది విభిన్న ప్రతిభావంతులు పాల్గొనడం సంతోషకరమని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి ఏ సత్యనారాయణ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జిల్లా స్థాయిలో ఫలితాలు అందిస్తున్నాయి అన్నారు. ప్రతి విభిన్న ప్రతిభావంతుడు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను వినియోగించుకుని స్వయం సమర్థులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులను, పాల్గొని ప్రయోజనం పొందిన విభిన్న ప్రతిభావంతులను అభినందించారు.

## ప్రతి పుట్టిన రోజున మొక్కను నాటడం నా అదృష్టం

**- మేడపాటి భాస్కర చంద్రారెడ్డి**



**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 12..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో ఆదిత్య గ్రూప్ అఫ్ కంస్ట్రక్షన్స్ డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర చంద్రా రెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఈ విధంగా తన ప్రతి పుట్టిన రోజున స్నేహితుల సమక్షంలో మొక్కలు నాటి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం సభ్యులు గా పెద్దాపురం బాట్మింటన్ సంఘం కార్యదర్శి గా క్రీడా రంగ అభివృద్ధి లో తనదైన సేవలు అందించిన భాస్కర రెడ్డి శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి పెదబ్రహ్మదేవం గౌరవ సభ్యులు గా పలు సమాజ సేవా కార్యక్రమాల్లో ఆర్థిక సహాయం అందించి సేవా కార్యక్రమాలు విజయవంతం అవడంలో పాలు పంచుకుంటున్నారు. ఆధ్యాత్మిక భక్తి భావాలు మెండుగా గల భాస్కర చంద్రారెడ్డి 20 సంవత్సరాలుగా స్వామి అయ్యప్ప మాల ధరిస్తూ తనతో పాటుగా సహచర మిత్రులతో అయ్యప్ప దీక్షలను స్వీకరింపజేసి స్వాములను ప్రతి సంవత్సరం 10 మందికి తక్కువ కాకుండా శబరిమల యాత్ర కు తీసుకుని వెళ్లడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటడం అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రో.వైస్ ఛాన్సలర్ డా. ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్, హాస్టల్ ఇంచార్జ్ జి.హరీష్ రెడ్డి, క్యాంపస్ స్టోర్ ఇంచార్జ్ రేలంగి సోమ రాజశేఖర్, క్యాషియర్ పెను మల్లు సత్యనారాయణ రెడ్డి, జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్, శుభాకర్ రెడ్డి,జి.వెంకటేష్,సమితి సభ్యులు,ఆదిత్య సిబ్బంది, పాల్గొని భాస్కర్ చంద్రారెడ్డి(భాస్కర్ రెడ్డి) కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో సంసద్ క్రీడా మహోత్సవ్-2025

**ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు - పోస్టర్ ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల, ఎమ్మెల్సీ సోము**




ఎమ్మెల్సీ సోము


**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** రాజమహేంద్రవరం ఎంపీ డీ పురందేశ్వరి మార్గదర్శకత్వంలో, సంబంధిత ఎమ్మెల్యేల సహకారంతో రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో 'సంసద్ క్రీడా మహోత్సవ్ -2025'ను ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపు, గ్రామీణ స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించడం, ఆరోగ్యం-ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడం ఈ మహోత్సవ ప్రధాన లక్ష్యాలు. మొత్తం 18 మండలాల్లో క్రీడలు జరుగుతాయన్నారు. ఆఖరి రోజైన 21న మారథాన్, అవార్డు కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు.


**-పోస్టర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గోరంట్ల,** 'సంసద్ క్రీడా మహోత్సవ్ -2025' పోస్టర్స్ ను రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ యువత సామర్థ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. గ్రామాలు- పట్టణాల తేడా లేకుండా యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఎమ్మెల్యే గోరంట్ల పిలుపునిచ్చారు. ఈ మహోత్సవం రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో క్రీడా వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ యువతలో క్రీడలపై ఆసక్తి పెంపు సమాజాభివృద్ధికి కీలకమని, ఈ మహోత్సవం ద్వారా కొత్త ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని అన్నారు. క్రమశిక్షణ, దృఢ సంకల్పం, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం క్రీడలు మైలు స్తంభాలుగా నిలుస్తాయని తెలిపారు. రాజమండ్రి పరిధిలో ఇంత విస్తృతంగా క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఒక మంచి ముందడుగని, ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ సోము పిలుపునిచ్చారు.

## ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీ..

**- విద్యార్థులు తామే మంత్రులుగా స్పీకర్ గా శాసనసభ్యులుగా వ్యవహరించిన తీరు.... భేష్**

**- ఆకట్టుకున్న మాక్ అసెంబ్లి - దేశ నాయకులుగా ఎదగాలి - ప్రిన్సిపాల్ డా. డి . సునీత**




**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 12..** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలేశ్వరం నందు మాక్ అసెంబ్లిని పోలిటికల్ సైన్స్, ఎకనమిక్స్,హిస్టరి విభాగాల ఆధ్వర్యంలో చాలా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదివే విద్యార్థులకు అన్ని రంగాలలో అవగాహన తోపాటు గా చైతన్యం కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో మాక్ అసెంబ్లి వంటి చైతన్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని వల్ల విద్యార్థులలో విషయ జ్ఞానం పెరుగుతుందని తెలిపారు . కొంతమంది విద్యార్థులు వివిద శాఖల మంత్రులుగా కొందరు ప్రతి పక్ష నాయకులు గా మరికొందరు శాసన సభ్యులుగా మిగతా విద్యార్థులు గా ఉంటూ ప్రశ్నోత్తరాల సమయంలో అనేక సమస్యల పై సభలో లేవనేత్తారు నిజమైన సభలా సాగినది. స్పీకర్ వారిని చాలా హుందాగా సముదాహిస్తూ సభను నిర్వహించారు. స్పీకర్ స్థానంలో జగదీశ్వరి , ముఖ్య మంత్రి స్థానంలో అభిషేక్, ప్రతి పక్ష నేతగా పరిమళ ఆకట్టుకున్నారు. మొత్తం కార్యక్రమం డా. శివ ప్రసాద్, వీర భద్ర రావు, మేరీ రోజలీనా పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు కె. సురేశ్ వి. రామ రావు , మదీనా, శ్రీ లక్ష్మి, పుష్ప. డా. బంగార్రాజు, సతీశ్, , రాజేష్. సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుమలకు పాదయాత్ర చేపట్టిన గోవిందలను కలిసిన ఎమ్మెల్యే జ్యోతుల

**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 12..** అనకాపల్లి నుండి తిరుమలకు బయలుదేరిన గోవిందులకు మార్గం మధ్యలో రాగం పేట నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఆతిథ్యం, జగ్గంపేట ఎమ్మెల్యే,తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కలిశారు. అనకాపల్లి నుండి తిరుపతి పాదయాత్రగా పదిమంది గోవింద మాలదారులు ఈనెల 7వ తేదీ ఆదివారం బయలుదేరారు..ఈ పాదయాత్ర 11తేదీ రాత్రి కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రాగంపేట చేరుకుంది.. ఆ పాదయాత్ర బృందానికి గండేపల్లి మండలం జడ్ రాగం పేట పంచాయతీ పరిధిలోగల మోహన్ కృష్ణ రెసిడెన్సిలో గోవిందు మాలదారులందరికీ భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఉండడానికి బస, భోజన వసతి ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం తిరిగి పాదయాత్రగా ముందుకు బయలుదేరిన గోవిందులకు నాగేంద్ర చౌదరి ఏర్పాటుచేసిన పండ్లు,దుప్పట్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందించి, వారిని పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారితో కలసి గోవింద నామస్మరణతో కొంత దూరం పాదయాత్ర వేశారు.ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరునడుబిగించాలన్నారు.సుమారు 800 కిలో మీటర్లు తిరుపతి కాలినడకన బయలు దేరిన వీరి పాదయాత్ర ఆ గోవిందుని దయతో సఫలీకృతం కావాలన్నారు. గోవిందుల అభ్యర్థన మేరకు స్వామి వారి దర్శనానికి తన సహాయ సహకారాలుఉంటాయన్నారు. ప్రతిరోజు నాగేంద్ర చౌదరి అనేక దేవస్థానాలకు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు ఆశ్రయము ఇచ్చి భోజన కల్పిస్తున్నారని హిందూ ధర్మ పరిరక్షణ కోసం, గో రక్షణ కోసం ఆయన చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండపాక అప్పన్న దొర,బద్దిసురేష్,పాలచర్ల మంగరావు,మంద్రు ఎర్ర బాబు,సాయిరాం శ్రీను, రెడ్డి విజయ్, కొట్టేటి సత్తిబాబు, ముచుపల్లి వీర్రాజు, మంచివి ప్రసాద్, దుర్గాజి తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న నిత్య అన్నదాన ట్రస్ట్ కు రూ.25 వేలు విరాళం



**కొత్తపేట( మనసులో మాట) నవంబర్ 12..** కోనసీమ తిరుమల గా పేరు పొందిన వాడపల్లి వెంకటేశ్వర ఆలయం ట్రస్టుకు అనపర్తికి చెందిన, ద్వారంపూడి ఆదిరెడ్డి రమ్య దంపతులు, రూ, 25,వేలు, విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అందజేశారు. ఆలయ ఇంచార్జ్ శ్రీనివాసు దాతలకు అలయ ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

## ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలిపిన అగ్నికుల క్షత్రియ సంఘాలు



కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ పాలకమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా అగ్నికుల క్షత్రియులైన కొత్తపేట మండలం వానపల్లికి చెందిన మాస్కపల్లి త్రిమూర్తులును నియమించినందుకు ఎమ్మెల్యే బండారు కు కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని, పాలకమండలిలో పాయకరావుపేటకు చెందిన గోశాల అప్పలనరసమ్మ ఇప్పటికే సభ్యులుగా స్థానం పొందారని, మాస్కపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా సైతం అవకాశం కల్పించడం సంతోషదాయకమని తెలిపారు. వాడపల్లి వెంకటేశ్వర ఆలయ నిర్మాత పినపోతు గజేంద్రుడు విగ్రహాన్ని ఆలయం వద్ద ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. అగ్నికుల క్షత్రియ సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలియజేశారు.

## తోట నరసింహం ఆధ్వర్యంలో కాపవరపు ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 12..** మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యుడు,జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా తోట నరసింహం చేతుల మీదుగా కాపవరపు ప్రసాద్ ను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, సింహాద్రిపురం గ్రామ సర్పంచ్, కాకినాడ జిల్లా యువత ప్రధాన కార్యదర్శి శెట్టి సోమరాజు తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## హైవే పై ఒరిగిన
# విద్యుత్ స్తంభం

### సర్వీస్ రోడ్డులో ప్రయాణికులకు పొంచి ఉన్న ముప్పు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 12..** హైవే వెంబడి, సర్వీస్ రోడ్డుకు అనుకోని ఉన్న విద్యుత్ స్తంభాల విషయంలో హైవే అధికారులు అశ్రద్ధ చూపిస్తున్నారు. రాత్రి వేళల్లో హైవే పై ప్రమాదాల నివారణ కు విద్యుత్ శాఖ ఈ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసింది. హైవే అధికారులు ఈ విద్యుత్ స్తంభాలను పట్టించుకొనే విషయంలో నిర్లక్ష్యం చూపిస్తున్నారు.దీంట్లో భాగంగా జగ్గంపేట జేవియర్ కాంప్లెక్స్ వద్ద విద్యుత్ స్తంభం పూర్తిగా వంగిన పట్టించుకోనే దాఖనాలు లేవు ఆ ఒరిగిన స్తంభం సర్వీస్ రోడ్డు లో ప్రయాణించే వాహనాలపై, రాకపోకలు సాగించే ప్రయాణికులపై బాటసారులపై పడితే భాద్యత ఎవరిది.అర్.టి.సి బస్సులు కూడా అనేకమంది ప్రయాణికులతో ఈ సర్వీస్ రోడ్డు పై నిత్యం ప్రయాణిస్తూ ఉంటాయి.రాత్రిపూట పోలీస్ పహరా కూడా ఈ ప్రాంతంలో కనిపించడం లేదు.చీకటి లో నిత్యం రద్దీగా ఉండే ఈ సర్వీస్ రోడ్డు ప్రాంతంలో వెళ్లే ద్విచక్ర వాహనాలు బాటసారులు రోడ్డు దాటడానికి పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.ఆ ప్రాంతంలో రాత్రి వేళల్లో విద్యుత్ వెలుగులు నిత్యం ఉండాలని ప్రజలు కోరుతున్నా రు అలాగే మధ్యలో రాత్రి పగళ్ళు ట్రాఫిక్ పోలీస్ సెక్యూరిటీ ఖచ్చితంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్. ఎస్. నాయకర్ జూనియర్ కళాశాలలో..

### ఉచితంగా సివిక్స్ మెటీరియల్ పంపిణీ....
### కాకినాడ జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.వి. కృష్ణ



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 12..** విద్యార్థులంతా ప్రత్యేక స్టడీ అవర్స్ లో సమయాన్ని సద్వినియోగం చేసుకుని దీక్ష,పట్టుదలలతో పాఠ్యంశాలను ఆకలింపు చేసుకుని ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కాకినాడ జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, పి.ఆర్. జూనియర్ కళాశాల సీనియర్ సివిక్స్ అధ్యాపకులు డాక్టర్. పి.వి. కృష్ణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక జగన్నాథపురం, ఎమ్.ఎస్.నాయకర్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల నందు శుక్రవారం సాయింత్రం ఇంచార్జి ప్రిన్సిపాల్ టి.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఉచిత సివిక్స్ మెటీరియల్ పంపిణి కార్యక్రమానికి డాక్టర్ పి.వి. కృష్ణ ముఖ్యఅతిధిగా విచ్చేసి విద్యార్థులకుఉచిత మెటీరియల్ పంపిణి చేసి దిశా నిర్దేశనం చేశారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులలో మెరుగైన ఉత్తీర్ణత శాతమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డు పిలుపు మేరకు సంకల్ప 50 రోజులు ప్రణాళికలో భాగంగా విద్యార్థులను అభ్యాసన సామర్థ్యములను ఆధారంగా చేసుకుని ఏ,బి,సి కేటగిరిలుగా గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం డాక్టర్ పి.వి. కృష్ణ ఇంచార్జి ప్రిన్సిపాల్ టి. రాజశేఖర్ , అధ్యాపకులు 150 మంది విద్యార్థులకు సివిక్స్ ప్రత్యేక మెటీరియల్ అందించడమైనది.ఈ మెటీరియల్ అందించుటకు ఆర్థికంగా సహకరించిన కళాశాల సివిక్స్ అధ్యాపకులు చిట్టూరి చిట్టిబాబును వారు ప్రత్యేకంగా అభినందించారు.
ధన్యవాదములుతో..



# గౌరవం దక్కకపోయినా - గౌరవ వేతనం అందించండి

### 24 నెలలుగా నిలిచిపోయిన గౌరవ వేతనం - పలువురు ఎంపీటీసీ సభ్యుల ఆవేదన - ప్రజాసేవకు కష్టాలే తోడు




**కాజులూరు (మనసులో మాట) డిసెంబరు 12..** గ్రామీణస్థాయిలో ప్రజాసేవ అనేది ఆత్మసమర్పణతో కూడిన బాధ్యత. ప్రజల సమస్యలను వినడం, అధికారులతో మాట్లాడి పరిష్కారాలు చూపించడం, అభివృద్ధి పనులను ముందుకు నడిపించడం ప్రజాప్రతినిధుల దినచర్య. అయితే ఈ సేవకు ప్రభుత్వం హామీ ఇచ్చే 'గౌరవ వేతనం' గత 24 నెలలుగా అందకపోవడం వల్ల పలువురు ఎంపీటీసీ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌరవం దక్కకపోయినా – గౌరవ వేతనం మాత్రం ఇవ్వండి అని వేడుకుంటున్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, తమ స్థాయి ప్రజాప్రతినిధులకు సముచిత గుర్తింపు లేదని ఎంపీటీసీ సభ్యులు వేదన వ్యక్తం చేశారు. పనులు చేయాలని ప్రజలు ఆశిస్తారు, అధికారుల వద్ద తిరగాల్సి వస్తుంది కానీ మనకు రావాల్సిన గౌరవ వేతనం 24 నెలలుగా ఒక్క పైసా కూడా అందలేదు. గౌరవం దక్కకపోయినా పరవాలేదు. గౌరవ వేతనం మాత్రం ఇప్పించండి అని ఆయన వాపోయారు. కుటుంబ నిర్వహణ కష్టసాధ్యం గౌరవ వేతనం ఆశించి ప్రజాసేవలోకి అడుగుపెట్టిన ప్రజాప్రతినిధులు, ఇప్పుడు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారు. ఇంధన ఖర్చులు, ప్రయాణాలు, అధికారులతో సమావేశాలు, గ్రామ సమస్యల కోసం స్వంత డబ్బుతో చేసే పనులు ఈ మొత్తం భారం వారి భుజాలపైనే పడుతోంది.ప్రజలకు సేవ చేస్తున్నాం... కాని మా ఇళ్లలో మాత్రం ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయనీ బాధ వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంప్రమాదకర సంకేతం ఎన్ని సార్లు సంబంధిత శాఖలను సంప్రదించినా, "త్వరలో విడుదల చేస్తాం" అనే సమాధానం తప్ప చర్య ఏదీ జరగలేదని ఆయన మండిపడ్డారు. గ్రామస్థాయిలో పనిచేసే ప్రతినిధుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు సీరియస్‌గా తీసుకోకపోతే, గ్రామీణ అభివృద్ధిపై దీని ప్రభావం తప్పనిసరిగా పడుతుందని ఆయన హెచ్చరించారు. గౌరవ వేతనంసేవకు ఆధారం ఎంపీటీసీ, ఎమ్మెల్ఏటీసీ వంటి ప్రజాప్రతినిధులకు ఇచ్చే 'గౌరవ వేతనం' అనేది కేవలం పారితోషికం మాత్రమే కాదు. వారి సేవకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు. అది నిలిచిపోతే సేవకు ఉత్సాహం తగ్గుతుందని,వ్యక్తిగత భారం పెరుగుతుందనీ ప్రజా పనులు నెమ్మదిస్తాయనీ బాధ్యతల నిర్వహణ కష్టమవుతుందని ప్రస్తుత పరిస్థితి ఇదే దిశగా సాగుతుందని ఎంపీటీసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులు ఇలాంటి ఇబ్బందులు పడకూడదని, గౌరవ వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని మండలంలోని ఎంపీటీసీ సభ్యులు ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖలను వినతిగా కోరుతున్నారు. ప్రజల కోసం పని చేస్తున్న మాకు కనీస న్యాయం చేయాలనీ మా బాధను ప్రభుత్వం గుర్తించాలనీ అని ఆయన పూర్తి మనోభావంతో తెలిపారు. మండలంలోని అధికఎంపీటీసి లు ఆవేదన కేవలం వ్యక్తిగతం కాదని ప్రతి ప్రజాప్రతినిధి ఎదుర్కొంటున్న సాధారణ సమస్యకు ప్రతీక ఒక్కడిదే కాదని మండలం నియోజకవర్గ జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యగా నిలుస్తుందన్నారు. ప్రజాసేనలో పనిచేసేవారికి సమయానికి గౌరవ వేతనం చెల్లించడం ప్రభుత్వం యొక్క కనీస బాధ్యతనీ ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభిస్తే, గ్రామాభివృద్ధి కార్యకలాపాలు మరింత సవ్యంగా సాగుతాయనీ ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు.

## ఆలమూరు, ప్రజాదర్బార్,లో
# వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట (మనసులో మాట )నవంబర్ 12..** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శు క్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండలంలోని 18 గ్రామాల ప్రజలు వినతులు అందజేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. జాతీయరహదారి కి బడుగువానిలంక గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు నిర్మించాలని ఆ గ్రామానికి చెందిన నాయకులు ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సర్వీస్ రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి సూచనలు చేశారు. ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ల వ్యవహార శైలిపై కొందరు ఫిర్యాదు చేయగా సంబంధిత డాక్టరుతో ప్రజలకు ఏ ఇబ్బంది తలెత్తకుండా సేవలు అందించాలని మరలా రోగుల నుంచి ఏదైనా ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పెనికేరులో పంట పొలాల ముంపునకు కారణం అవుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ తో సహా ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారించాలన్నరు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 149 వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు 'టెట్' నిబంధనను సడలించాలి

### -సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆందోళన




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** ఇప్పటికే దశాబ్దాల తరబడి సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను ఇప్పుడు 'టెట్' పరీక్ష రాయాలనడం సమంజసం కాదని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణ కుమారి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీ జకర్, ఏ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 2010 ముందు ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు టెట్ నుంచి ఉపసంహరణ కల్పించేందుకు సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని కోరారు. అలాగే ఈ మేరకు పార్లమెంటు ద్వారా విద్యా హక్కు చట్టంలో సవరణ తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కృషి చేయాలని ఆమె కోరారు. ఈ మేరకు రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రితో బాటు, పలువురు పార్లమెంటు సభ్యులు, రాజ్యసభ సభ్యులకు యూటీఎఫ్ గా విన్నవించామన్నారు. ఈ నెల 18న జిల్లా కేంద్రాలలో జనవరి 29న జాతీయ స్థాయిలో ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఢిల్లీలో కూడా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని అరుణ కుమారి తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ పదవ తరగతి యాక్షన్ ప్లాన్ అంటూ సెలవు దినాల్లో కూడా ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. ఇది పిల్లల మానసిక పరిస్థితి కూడా చాలా ఇబ్బందికరమన్నారు. అధికారులు వెంటనే పదవ తరగతి యాక్షన్ ప్లాన్లో సెలవు దినాలు మినహాయించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఈవీఎస్ఆర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు ఈ శ్రీమణి, కే రమేష్ బాబు, చిలుకూరి శ్రీనివాసరావు, ప్రకాష్ రావు, ఎం శ్రీనివాస్, నాగభూషణం, ఫిదా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతం కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 12..** కాకినాడ పట్టణంలో ఈ నెల 9వ తేదీన జరిగిన హత్య కేసు సంచలనం చేయగా ఈ కేసును పోలీసులు చేదించి ముద్దాయిని గురువారం సాయంత్రం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్వపరాలు మూడో పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్ సత్యనారాయణ తెలిపిన వివరాలలో ఎలా ఉన్నాయి. స్థానిక సినిమా రోడ్డులోని ఎస్ బి ఆర్ సెంటర్లో రోడ్డు పక్కన చెప్పులు కుట్టుకునే కీర్తి సత్యనారాయణ( 45)ని ఈనెల తొమ్మిదో తేదీ మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో మద్యం సేవించి వచ్చిన అత్తిలి రంగ అనే వ్యక్తి చెప్పులు కుట్టే చోటనే ఉన్న పదులైన చాకుతో ఎడమజాతిపై బలంగా పొడిచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న వెంటనే కీర్తి సత్యనారాయణ తో సహా జీవనం చేస్తున్న రాళ్ల మేరి వెంటనే ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు సత్యనారాయణ చనిపోయినట్లు తెలిపారు. దీంతో మృతుడు కీర్తి సత్యనారాయణ తో సహజీవనం చేస్తున్న మేరీ ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు మూడో పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ కెవిఎస్ సత్యనారాయణ తెలిపారు. హత్య జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఏ. ఎస్. పి. పాటిల్ దేవరాజ్ మనీష్ మర్డర్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి మూడవ టౌన్ ఇన్స్పెక్టర్ నేపథ్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వారి సూచనతో పరారీలో ఉన్న అత్తిలి రంగ కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. స్థానిక దుమ్ములపేటలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో అతని బామ్మర్ది ఇంటి వద్ద ఉండగా గురువారం సాయంత్రం 5:45 గంటలకు చాకచక్యంగా వ్యవహరిస్తూ ముద్దాయి రంగాని అరెస్టు చేశామని మూడో పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ముద్దాయిని విచారించగా తానే కీర్తి సత్యనారాయణను కత్తితో పొడిచి చంపినట్లు చెప్పాడన్నారు. డిసెంబర్ 8 తేదీన హత్యగాబింపబడిన కీర్తి సత్యనారాయణ మత్తుగా త్రాగి తనను బూతు మాటలతో అవమానపరిచాడని దానిని మనసులో ఉంచుకొని మర్నాడు తాను అతన్ని హత్య చేశానని ముద్దాయి అత్తిలి రంగ ఒప్పుకున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. కీర్తి సత్యనారాయణ ను హత్య చేసినప్పుడు ఉపయోగించిన కత్తిని, అత్తిలి రంగ హత్య చేసేటప్పుడు వేసుకున్న బట్టలను స్వాధీనం చేసుకొని సీట్ చేసినావని ఆయన తెలిపారు.ఈ హత్య కేసును నాలుగు రోజుల్లో ఛేదించిన మూడవ పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్ సత్యనారాయణ ని ఎస్పై ఎం. సాగర్ బాబుని హెడ్ కానిస్టేబుల్ సతీష్ ని పోలీస్ కానిస్టేబుల్ జి. శ్రీనివాస్ పోలీస్ ఉన్నతాధికారులు ఈ సందర్భంగా అభినందించారు.



## రహదారుల అభివృద్ధికి
# కూటమి ప్రభుత్వం విశేష కృషి

### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 12..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి పైన, గ్రామీణ రోడ్ల నిర్మాణం పైన ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన జగ్గంపేట శెట్టిబలిజిపేట నుండి నేషనల్ హైవే కి పేజ్ వన్ లో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో 65 లక్షలతో నిర్మాణం అవుతున్న సిమెంట్ రోడ్డు పనులను ఆయన పంచాయతీరాజ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తు పనులు నిర్వహించామన్నారు. నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామ స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకూ ప్రతీ రహదారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వైకాపా పాలనలో గుంతల రహదారులు వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధి, మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు, రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయని, వాటన్నిటిని తిరిగి బాగు చెయ్యడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. జాతీయ రహదారి నుండి శెట్టిబలిజిపేట వెళ్లే రోడ్డు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 65 లక్షల విధులతో మొదటి భాగం నిర్మాణం శరవేయంగా సాగుతుందని ఎక్కడ రాజీ లేకుండా క్వాలిటీగా రోడ్డు నిర్మిస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీల మహేష్, మండపాక అప్పన్న దొర పంచాయతీరాజ్ డిఇ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం కారు ఓనర్స్ అసోసియేషన్
# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికలు

### – జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ అభినందనలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** రాజమహేంద్రవరం కారు ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఒకే యూనియన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం శుభ పరిణామమని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ కొనియాడారు. శుక్రవారం స్థానిక జేఎన్ రోడ్డులోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో నిర్వహించిన రాజమహేంద్రవరం కారు ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సమావేశానికి ఆర్టీవో ఆర్ సురేష్, స్థానిక అసోసియేషన్ నాయకులు గెద్దం రమణ, పీ నాగేశ్వర రావు, ఎస్ఆర్కేటీఆర్ మల్లిబాబు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని కారు ఓనర్స్ అసోసియేషన్‌లు కలిసి ఒకే యూనియన్‌గా ఏర్పడి నూతనంగా ప్రమాణ స్వీకారం చేయడం మంచి సూచిక అని తెలిపారు. మీ సమస్యల పరిష్కార దిశగా నాయకులపై నమ్మకం, భరోసా కలిగి ఉండాలని, తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖలో 9 సంవత్సరాలు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం ఉద్యోగుల నమ్మకం ఫలితమని గుర్తు చేశారు. రవాణా శాఖను తమ కుటుంబంగానే భావించాలని సభ్యులకు సూచించారు. తరువాత ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

**నూతనంగా కార్యవర్గం..**

అధ్యక్షునిగా మహాలక్ష్మి గుమ్మళ్ల, ఉపాధ్యక్షుడుగా సత్యనారాయణ మట్టపర్తి, కార్యదర్శిగా వీరభద్రరావు మాధవరపు, సంయుక్త కార్యదర్శులు గా ఆంజనేయులు మేక, ఖజాంచి శ్రీనివాసు మేరెటి, సభ్యులుగా రమేష్ గొంప, షరీఫ్ జోహెబ్, గణపతి చిలకసాని, సత్య వరప్రసాద పాదళ ఎంపికయ్యారు.

# ప్రణాళిక ప్రకారం పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలి

### -ఆరోగ్య విభాగం అధికారులతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమీక్ష



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఒక ప్రణాళిక ప్రకారం నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నగరంలో డ్రెయినేజీలు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకువచ్చారు. 31.792 కిలో మీటర్ల డ్రెయినేజీల్లో మాన్యువల్‌గా, 47.662 కిలో మీటర్లు బుల్ పద్ధతిలో, 11.877 కిలో మీటర్లు జేసీబీల ద్వారా, 10.766 కిలో మీటర్లు టెండర్లు పిలిచి డ్రెయినేజీలను డీ సిల్టేషన్ చేయడం జరుగుతోందని ఆరోగ్య విభాగం అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మనమంతా ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆ దిశగానే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే చర్యలు చేపట్టామన్నారు. నగరంలోని ప్రతి వార్డులో పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేసి నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చూడాలని సూచించారు. అలాగే డ్రెయినేజీల వ్యవహారం వచ్చే సరికి ఒక టైమ్ టేబుల్ వేసుకుని ఒక తేదీన ఒక చోట మొటలు పెట్టి సదరు డివిజన్‌లో మొత్తం పూర్తి మళ్లీ మొదలు పెట్టన తేదీకే అదే ప్రాంతం నుంచి డ్రెయినేజీని డీ సిల్టేషన్ చేస్తే మురుగునీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుందని సూచించారు. ఆ మేరకు సిబ్బందిని సిద్ధం చేయాలని సూచించారు. నగరం ఎప్పుడూ క్లీన్‌గా పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు.



## వినియోగదారుల హక్కుల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి..

**కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 12..** ఈ నెల 24న జాతీయ వినియోగారుల హక్కుల దినోత్సవం-2025 పురస్కరించుకుని వినియోగదారుల హక్కులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జేసీ అపూర్వ భరత్.. పౌరసరఫరాలు, విద్య, ఆరోగ్యం, కమర్షియల్ టాక్స్, ట్రాన్స్పోర్ట్, హైయర్ ఎడ్యుకేషన్, ఫుడ్ కంట్రోల్ ఇతర శాఖల అధికారులు, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ సభ్యులుతో జిల్లాలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల హక్కులపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఈ నెల 18 నుంచి 24 వరకు వారం రోజుల పాటు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందిలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, అవగాహన ర్యాలీలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల రక్షణ చట్టం-2019 పై ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందజేయాలన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 24న జాతీయ వినియోగిదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నం నందు పోటీలు నిర్వహించబడతాయని జేసీ అపూర్వ భరత్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, ఇతర శాఖల అధికారులు, వినియోగదారుల హక్కుల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులకు అందించే ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర పౌరసరఫరాలశాఖ చైర్మన్ తోట సుధీర్**




**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 12..** రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చేపడుతున్న చర్యలుకు అనుగుణంగా అదికారులు నడుచుకోక పోతే సహించేదిలేదని రాష్ట్ర పౌరసరపరాల శాఖ చైర్మన్ తోట మెహెర్ సీతారామ సుధీర్ పేర్కొన్నారు. ముమ్మిడివరం రైతు సేవా కేంద్రంలో రైతులతో శుక్రవారం సుధీర్ సమావేశం అయ్యారు. రైతులు తాము పండిస్తున్న ధాన్యం అమ్మకాలలో ప్రభుత్వ అవలంబిస్తున్న విధి,విధానంపై రైతు లను అడిగారు, రైతులు సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల ఆనందం వ్యక్తంచేశారు. ఈక్రాప్ విధానం నమోదులోను, యూరియా కొరత, రైతు భరోసా డబ్బులు పడితే రైతులకు మెసేజ్ లు రావడం లేదని సమస్యలను రైతులు చైర్మన్ దృష్టి కి తీసుకువచ్చారు.. ఇవన్నీ ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కారించాలని, మీ వల్ల పరిష్కారం కాని సమస్యలు నిర్లక్ష్యం చేయకుండా నాయకులు దృష్టికి తీసుకురావాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి మనోహర్ లు రైతుల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారని, రైతులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ నిత్యావసర సరుకుల గోదాములో బియ్యం, పామాయిల్ నిల్వలను పరిశీలించారు. నిల్వలను సురక్షితంగా ఉంచాలని, బియ్యం నాణ్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మార్కటింగ్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, గుద్దటి జమ్మి, దూడల స్వామి నాయుడు, గోదాశి పుండ రీష్, బద్రి రమా లతో పాటు కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# వైసీపీ నేతలు ఉర్దూ అకాడమీని నిర్లక్ష్యం

**- షాపింగ్ కాంప్లెక్స్ దుస్థితి గత ఐదేళ్లు వారికి కనిపించలేదా..?**

**- రూ. 50 లక్షలతో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్కు మరమ్మతులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**






**రాజమహేంద్రవరం(మనసులో మాట) డిసెంబరు 12:** గోకవరం బస్టాండు వద్దనున్న మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ను గత వైసీపీ పాలకులు నిర్లక్ష్యానికి గురి చేశారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. గత ఐదేళ్ల సమయంలో వైసీపీ పాలకులు ఎన్నోసార్లు అదే మార్గంలో ప్రయాణించారని, కనీసం దానివైపు కన్నెత్తి చూసిన పాపాన లేదని మండిపడ్డారు. గోకవరం బస్టాండు వద్ద బీమా గోల్డ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్కు మరమ్మతులు చేసేందుకు రూ. 50 లక్షలతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరు షాపింగ్ కాంప్లెక్స్ ఏ విధంగా ఉన్నది అనేది ఒక్క క్షణం ఆగి చూస్తే తెలుస్తుందన్నారు. ఇదే షాపింగ్ కాంప్లెక్స్ పై అంతస్తులో ఉర్దూ అకాడమీ కూడా ఉందని, దాని పరిస్థితి కూడా పై కప్పు పెచ్చులూడుతూ చాలా దారుణంగా ఉందన్నారు. ఇది చాలా దౌర్భాగ్య పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్ళని ఒక్కటే అడుగుతున్నా..గత ఐదు సంవత్సరాలు వారు ఇదే రోడ్డుపై ఎన్నో సార్లు తిరిగి ఉంటారని, వారికి ఈ షాపింగ్ కాంప్లెక్స్ పరిస్థితి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇదే మార్గంలో రోడ్డు షోలు, ర్యాలీలు చేశారని, మహనీయులు అంబేద్కర్ కు నివాళులర్పించి ఉంటారని, ఆ సమయంలోన్నైనా కనిపించలేదా అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి, ఒక కమిట్మెంట్ అంటే తమ కూటమి ప్రభుత్వానికి ఉందన్నారు. రూ. 50 లక్షలతో ఈ రోజు మొత్తం కాంప్లెక్స్ కి మరమత్తులు ప్రారంభించడం జరుగుతోందన్నారు. నూతన భవనం మాదిరిగా సదరు షాపింగ్ కాంప్లెక్స్కు మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. స్లాబ్ లీకేజీలను సరిచేయడం, అలాగే ఉర్దూ అకాడమీ లోపల టాయిలెట్స్కు పూర్తిగా మరమ్మతులు చేయడం, షాపింగ్ కాంప్లెక్స్ మొత్తానికి మళ్ళీ కొత్త వైరింగ్ చేసే కార్యక్రమం తీసుకున్నామన్నారు. కాగా జెక్ట కొడితే నాయకుడు అయిపోరని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేసే గుర్తుంచుకుంటారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో చేపట్టిన ప్రతి కార్యక్రమం కూడా ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలు, అభివృద్ధి పనులేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా..

**- ప్రజా దర్బార్ నిర్వహించిన సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు**




**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 12..** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా ప్రతి శుక్రవారం నాడు ప్రత్యేకంగా ప్రజల నుంచి విజ్ఞప్తులు ఫిర్యాదులు తీసుకుంటూ.. వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం జగన్నాధపురం శాసనసభ్యులు వారి క్యాంప్ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం స్పెషల్ డేగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో గ్రీవెన్స్ డే గా కార్యక్రమాన్ని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధంగా రూపొందించి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి రికార్డు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులు త్వరితగతిని పూర్తిచేసి**

# దోషులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలి


**- ఆర్డీవో మాధవి**



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు డిసెంబరు 12:** ఎస్ సి ఎస్.టి. అత్యాచార కేసుల విచారణ త్వరిత గతిన పూర్తి చేసి దోషులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకుని బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు డిఆర్ఓ అధ్యక్షతన 4వ త్రైమాసిక ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్ట జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం సభ్య లతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను సత్వరమే పరి ష్కరించే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పట్ల స్వయంగా విచారించి తక్షణమే పరిష్కారం చూపుతూ నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.

చట్ట ప్రకారం నిరుపేదలకు అండగా భరోసాగా నిలిపి అధి కారులు అంకిత భావంతో పని చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సమావేశంలో ప్రవే శపెట్టి సమీక్షించిన ప్రతి అంశానికి త్వరిత గతిన పరిష్కార మార్గాలను చూపాలని అధి కారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపేలా న్యాయం చేకూర్చాలన్నారు. గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించి నఅనంతరం, జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరి ష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు డీవీఎంసీలో ప్రస్తావించే ప్రతి అంశానికి అధికారులు పరిష్కారం చూపాల్సిన భాధ్యత ఉందని, మానవ హక్కుల దినోత్సవం ప్రతి నెలా జరిపి ఎస్సీ ఎస్టీ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్టీల సమ స్యలు పై పరిష్కార దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని మండల స్థాయి, జిల్లా స్థాయిలో శాంతిభద్రతలు పాటిస్తూ కేసుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశిం చారు. ఎస్సీ, ఎస్టీ ల సమస్యల పరిష్కారానికి సంబంధిత డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసుల విషయం లో అవసరమైన కుల సర్టిఫికెట్లను రెవెన్యూ అధి కారులు వెంటనే విచారించి మంజూరు చేస్తూ జాప్యాలను నివారించాలనీ అధికా రులకు సూచించారు. .ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధి తులకు వెంటనే మానిట రింగ్ బెనిఫిట్ అందజే యాలని ఆయన అధికా రులు ఆదేశించారు.

ఎస్సీ ఎస్టీ వర్గాల గౌరవం, భద్రత, సమాన హక్కులు రాజ్యాంగం ప్రకారం అమలులో ఉండేలా ఒక ప్రత్యేక చట్టం రూపంలో రక్షణ కల్పి స్తుందన్నారు ముఖ్యంగా పోలీసు శాఖ, సామాజిక సంక్షేమ శాఖ, జిల్లా కలెక్ట ర్లు, ఎస్పీలు చట్ట పరంగా బాధ్యత వహిస్తున్నారన్నారు. పౌరహక్కుల పరిరక్షణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వ హించి, పెండింగ్ కేసుల పరిష్కారం, పరిహారం, పునరావాసం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు జిల్లా వ్యాప్తంగా 43 కేసులు పెండింగ్లో ఉన్నాయని వీటిలో 30 కేసులు ఎఫ్ఐ ఆర్ దశలోనూ 12 కేసులు చార్జి సీటు దశలోను ఉన్నాయని ఒక కేసు పోస్టుమార్టం దశలో ఉందన్నారు వీటి నష్టప రి హారాలకు సంబంధించి రూ 35, 50,000 బడ్జెట్ రిక్వైర్మెంట్ ఉందని తెలి పారు. కమిటీ సభ్యులు ప్రసంగిస్తూ వసతి గృహ లలో పారిశుద్ధ్యం త్రాగునీరు మౌలిక సదు పాయాలు వంటి కొరత ఉందని, బాలికల కు సంబంధించి మొబైల్ కు ఎడిట్ అవ్వ కుండా విద్యపై దృష్టిని కేంద్రీకృతం చేసేలా ఉపాధ్యాయులు సంక్షేమ అధికారులు కృషి చేయా లని అదేవిధంగా లైంగిక వేధింపులకు గురికాకుండా అవగాహన పెంపొందించా లని ముక్తకంఠంతో కోరారు దీనిపై డిఆర్ఓ స్పందించి మాట్లా డుతూ త్వరలో వసతి గృహ సంక్షేమ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ వసతి గృహాలలో త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ప్రసాద్ ఆర్డీవోలు పి శ్రీకర్ దేవరకొండ అఖిల, డీఏ స్పీలు,జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు





## ఉపాధ్యాయుడు సత్యనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన యుటిఎఫ్ నాయకులు

**రౌతులపూడి, (మనసులో మాట )డిసెంబర్ 12:** రౌతులపూడి కోటవీధి ఎం పీ పి స్కూల్లో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బండారు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి రౌతులపూడి మండల యూటీఎఫ్ అధ్యక్షుడు కొరిప్రోలు హరిబాబు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్వహిస్తున్న ది గోదావరి యుటిఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా మూడు లక్షల రూపాయల చెక్కును జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు సూరిబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాస్టారు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న తమ కుటుంబం ఆదుకున్న యుటిఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవడానికి ఈ అసోసియేషన్ పనిచేస్తుందని హరిబాబు అన్నారు ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి అచ్చిరాజు,రాష్ట్ర కౌన్సిలర్ కోళ్ళ రాంబాబు, ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, అసోసియేట్ అధ్యక్షులు ఎల్.ప్రసాద్ రావు, జిల్లా కార్యదర్శులు నాగరాజు, సీతారామయ్య , మండల గౌరవ అధ్యక్షులు తాత బాబు, మండల కుటుంబ సంక్షేమ కార్యదర్శి గౌరి శంకర్, కార్యకర్తలు రామచంద్రరావు, సింహాచలం, ఎల్లయ్య, వీరబాబు, ఆర్. రమణ మూర్తి, బేతా రమణ , దేవరాజు మరియు మండలం లోని ఉపాధ్యాయులు, సత్యనారాయణ మాష్టారు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే నెహ్రూ

**52 కోట్ల పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లకు నిధులు విడుదల**



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 12..** కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వినతులు సమర్పించారు.ప్రజలు తెలియజేసిన సమస్యలను ఎమ్మెల్యే ఓపికగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. సమస్యల పరిష్కారానికి జగ్గంపేట క్యాంపు కార్యాలయం తో పాటు, ప్రతి మండల కేంద్రంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో భాగంగా మొత్తం 104 వినతులు అందాయి అని అన్నారు అధికారులు సైతం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. నియోజకవర్గం లో పంచాయతీరాజ్ నుండి 27 కోట్లు, ఆర్ అండ్ బి నుండి 25 కోట్లు మొత్తం 52 కోట్లు నిధులు ఈరోజు ప్రభుత్వం విడుదల చేసిందని, అదేవిధంగా కిర్లంపూడి లో మంచినీటి ట్యాంకులు ప్రారంభోత్సవం చేసి చెత్తను డంపింగ్ చేసేందుకు వాహనాల ద్వారా తరలించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు. కిర్లంపూడి సర్పంచ్ గుడాల శ్రీ లతా రాంబాబు నూతన గృహప్రవేశంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జడ్పిటిసి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, వీరం రెడ్డి కాశి బాబు, చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, గుడాల శ్రీలత రాంబాబు, మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు ఎమ్మార్వో చిరంజీవి, ఎంపిడిఓ హరికృష్ణ , స్వర్ణాంధ్ర టీం సభ్యులు,మండల అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## నదులు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఉత్తరాది స్వామీజీలు**

**- పాదగయ క్షేత్రంలో 300 మంది ఉత్తరాది స్వామీజీల ప్రత్యేక పూజలు**

**- పవిత్ర గోదావరి నది పుట్టిన మహారాష్ట్రలోని నాసిక్ వద్ద ప్రారంభమైన యాత్ర పిఠాపురం కు చేరుకుంది.**

**- స్వామీజీలతోపాటు 400 మంది ఉత్తరాది భక్తులు మహా యాత్ర**



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 12:** అష్టాదశ శక్తి పీఠాల్లో పదవ శక్తిపీఠం, త్రిగయల్లో ఒకటిగా పేరుందిన పిఠాపురం శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి వారి ఆలయం (పాదగయ) క్షేత్రాన్ని శుక్రవారం భారీ సంఖ్యలో స్వామీజీలు సందర్శించారు. గోదావరి తీరప్రాంతాల్లో ఉన్న క్షేత్రాల సందర్శనలో భాగంగా పిఠాపురాన్ని సందర్శించినట్లు స్వామీజీలు తెలిపారు. గోదావరి తీర ప్రాంతాల ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా 300 మంది స్వామీజీలు పిఠాపురం చేరుకున్నారు.పాతగయా పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుక్కుటేశ్వర స్వామి సన్నిధిలో శివనామ స్మరణలతో స్వామీజీలు సందడి చేశారు. నాసిక్ నుంచి రాజమహేంద్రవరంలోని గోదావరి తీరం వరకు ఆధ్యాత్మిక యాత్ర చేపట్టిన స్వామీజీలు తిరిగి ప్రయాణం మరలా నాశిక్ వద్ద గోదావరి జన్మస్థానం త్రయంబకేశ్వరం వద్ద ముగుస్తుందన్నారు. స్వామీజీలు భారీగా చేరుకోవడంతో పాదగయ క్షేత్రం కోలాహలంగా మారింది. ఆలయంలో రెండు గంటల పాటు స్వామీజీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం యొక్క చరిత్ర, క్షేత్ర విశిష్టతను పండితుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీలు గోదావరి నది పరివాహక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నది బాగుంటే మనం బాగుంటామని హితవు పలికారు . నదులను పవిత్రంగా పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. పాదగయ క్షేత్రం అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ స్వామీజీలకు వారితో వచ్చిన భక్తులకు ఘన స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేసారు. స్వామీజీలతో పాటు అధిక సంఖ్యలో విచ్చేసిన ఉత్తరాది భక్తులు కూడా ఆలయంలో దర్శనం చేసుకున్నారు. స్వామీజీల రాకతో ఆధ్యాత్మిక శోభ మరింత పెరిగింది.



# ట్రామా కేర్ కేంద్రాలను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 12..** దేశం లో అమలు అవుతున్న 11, 12 వ ఐదేళ్ల ప్రణాళికల్లో భాగంగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ట్రామా కేర్ కేంద్రాలను రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసి నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించినట్టు కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ వెల్లడించారు. 'ట్రామా' కేర్ కేంద్రాలు నిర్వహణ, భవిష్యత్తు ప్రణాళికలపై శుక్రవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న మరణాలను గణనీయంగా తగ్గించడంతోపాటు, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్రం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో 196 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో గుజరాత్ తర్వాత ఆంధ్రప్రదేశ్ లో అత్యధికంగా 14 ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, కాకినాడ జిల్లాలో తుని, కాకినాడలో ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు మంత్రి వివరించారు. రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు ట్రామా కేంద్రాలకు పెండింగ్ లో ఉన్న కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు తక్షణం విడుదల చేయడంతో పాటు, ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ఖాళీలను భర్తీ చేయడంతో పాటు నిపుణులైన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ని మరింత పెంచి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్టు కేంద్రమంత్రి తెలిపారని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు.

# ఏసుక్రీస్తు ప్రబోధించిన శాంతి సహనం దయాగుణం పెంపొందించుకోవాలి..

## పేయిత్ ప్రేయర్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్




**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 12..** ఫెయిత్ ప్రేయర్ ఫెలోషిప్ కమిటీ ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలు లచ్చిరెడ్డిపాలెంలో ఫాస్టర్ ఎం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు కాకినాడ జిల్లా తూర్పుగోదావరి జిల్లా విశాఖ జిల్లా కోనసీమ జిల్లాల నుండి దైవజనులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు జననం గురించి వివరిస్తూ హెబ్రీ భాషలో క్రిష్ అనగా యెహోవా మస్ అనగా బిడ్డ ఏసుక్రీస్తు దేవుని బిడ్డ అని అర్థం అన్నారు. దేవుని బిడ్డగా ఏసుక్రీస్తు మానవులు చేస్తున్న పాపములను పరిహారింపబడుటకు తన ప్రాణాన్నే సిలువపై తృణ్రాయంగా సమర్పించుట జరిగిందన్నారు. క్రీస్తు యేసు మానవజాతికి ప్రేమ దయ కరుణ కలిగి ఉండడమే పరలోక ప్రాప్తికి మూలాధారములన్నారు. ఏసుక్రీస్తు జన్మించడమంటే మానవులుచేసే పాపాలను తన ప్రాణ త్యాగం ద్వారా క్షమించబడడం అన్నారు. ప్రతి మానవుడు దయా గుణం కలిగి ఒకరినొకరు ప్రేమించుకుంటూ ఐక్యమత్యంగా ఉండాలని దేవుడు పిలిపిచ్చాడన్నారు. లోకంలో నీతి గా న్యాయంగా ధర్మంగా ఉంటూ క్షమాహ గుణం కల్గి ఉండాలని దేవుడు కుమారుడైన ఏసుక్రీస్తు ప్రబోధించాడన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు నీతిగా జీవించు, ధర్మంగా ప్రవర్తించు అన్న సూత్రాలను ఆయన ప్రజలకు నేర్పించారన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకుని శాంతియుత జీవనానికి సుదీర్ఘముగా వెళ్ళిపోతూ హత్యలు దారుణాలకు ఒడిగడుతున్నారని అలా కాకుండా ప్రతి ఒక్కరూ క్రీస్తు యేసు ప్రబోధించిన శాంతి సహనం ప్రేమ గుణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పరలోకం చేరాలంటే లోక ఆశలను త్యాగించి భయభక్తులతో పెద్దలతోనూ దేవుని యెడల ఉంటూ తమకు తామే ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ జీవించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దైవజనులకు చిరు సత్కారం కమిటీ సభ్యులు నిర్వహించారు. క్రిస్మస్ కు ఆహ్వానించబడిన కొంతమంది దైవజనులను ఈ సందర్భంగా ఫెయిత్ ప్రేయర్ ఫెలోషిప్ కమిటీ ని ఘనంగా సన్మానించారు. క్రిస్టియన్ మైనార్టీ బోర్డ్ మెంబర్ దూది పాల్ శ్రీనివాస్, ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కుంపట్ల పాల్ ప్రసాద్, బిషప్ పరిమి ఐజాక్, బిషప్ డి. శిలామణి, బిషప్ జోసఫ్ దేవదాసు, ఎం సమర్పణ కుమార్, జి సుందర్రావు, కెవి విజయ్ కుమార్, ఎన్ సాల్మన్ రాజు, పీ నెల్సన్, వాసా సామ్యూల్ ఫెయిత్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం ప్రేమ కుమార్, ఫెలోషిప్ సభ్యులు సంఘ పలువురుసభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా స్పేస్ టెక్నాలజీపై

# అవగాహన పెంచుకోవాలి

### - యాప్షీ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ విజయ భాస్కరరావు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం అంతరిక్ష సాంకేతికత అవసరమని, విద్యార్థులంతా స్పేస్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ విజయ భాస్కర రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ (అప్సా), అమరావతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా అకాడెమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ, కమ్యూనికేషన్ (ఏఎస్టీసీ) హైదరాబాద్ సహకారంతో "విశ్వంపై జిజ్ఞాసను పెంపొందించడం - అంతరిక్ష సంస్కృతికి ఉత్ప్రేరకం" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యాప్షీ వైస్-ఛైర్మన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీ, ఏపీ స్పేస్ టెక్ అకాడమీ ఈసీ మెంబర్ ప్రొఫెసర్ ఎస్ విజయ భాస్కర రావు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం అంతరిక్ష సాంకేతికత అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు. స్పేస్ 2030 అజెండా వివరాలను తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా డేటా, బ్రాడ్ బ్యాండ్ టెక్నాలజీలకు ప్రాప్యతను పెంచడానికి అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాల ఉపయోగాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. బాహ్య అంతరిక్షం యొక్క అన్వేషణ, శాంతియుత ఉపయోగాలలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. స్పేస్ సైన్స్, అప్లికేషన్లలో సామర్థ్య నిర్మాణం, విద్య, శిక్షణను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. స్పేస్ 2030 కి సంబంధించిన నాలుగు స్థంబాలుగా స్పేస్ సొసైటీ, అంతరిక్ష ప్రాప్యత, అంతరిక్ష దౌత్యం, అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ నాలుగు స్థంబాలుగా ఉన్నాయన్నారు. అంతరిక్ష ఆధారిత సాంకేతికతలు, అనువర్తనాలు, సేవలను సముచితంగా ఉపయోగించుకుంటూ దాని ప్రధాన విధులను నిర్వర్తించే సమాజాన్ని స్పేస్ సొసైటీగా సూచిస్తున్నామన్నారు. దేశ శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక అభివృద్ధితో సంబంధం లేకుండా అందరికీ బాహ్య అంతరిక్షానికి సమానమైన, వివక్షత లేని ప్రాప్యత ఉండటాన్ని అంతరిక్ష ప్రాప్యత గా చెప్పారు. నిర్మాణాత్మక, జ్ఞాన ఆధారిత భాగస్వామ్యాలను నిర్మించడానికి మానవాళి ఎదుర్కొంటున్న సాధారణ సవాళ్లను పరిష్కరించడానికి అంతరిక్ష సాంకేతికతలు, అనువర్తనాలను ఉపయోగించడంలో దేశాల మధ్య సహకారాలు అంతరిక్ష దౌత్యం లోకి వస్తాయన్నారు. అంతరిక్ష సాంకేతికతలు, మౌలిక సదుపాయాలు, ప్రపంచ స్థిరమైన అభివృద్ధి కోసం అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రయోజనాలపై అవగాహన పెంచడం, అంతరిక్ష కార్యకలాపాలకు ఆర్థిక హేతుబద్ధతను, ప్రైవేట్-ప్రభుత్వ సంస్థల సహకారానికి సంభావ్యతను పరిష్కరించడం వంటి అంశాలు అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలోనికి వస్తుందన్నారు. అలాగే బహుళ వనరుల నుండి వివిధ స్పాటియో-టెంపోరల్ స్కేల్స్ వద్ద డేటా గురించి, పర్యావరణ వ్యవస్థల నవీనమైన మ్యాపింగ్ నిర్వహణలను, అర్థవంతమైన ఫలితాలను పొందడానికి బహుళ-ప్రమాణాల విశ్లేషణాత్మక నమూనాలు, దీర్ఘకాలిక స్థిరత్వం కోసం డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడాన్ని ప్రోత్సహించడం, నావిగేషన్ ఎనేబుల్డ్ పొజిషనింగ్ వంటి అంశాలు స్థిరమైన పర్యావరణ వ్యవస్థ కోసం అంతరిక్ష సాంకేతికతలో భాగమన్నారు. అలాగే రాబోయే 25 సంవత్సరాలలో భారతదేశ వనరులు, ఉద్భవిస్తున్న సవాళ్లు గురించి తెలియజేశారు. భూమిపై ప్రస్తుత రిమోట్ సెన్సింగ్ సామర్థ్యాలు గురించి వివరించారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ యువ అభ్యాసకులు కొత్త ఆలోచనలను అన్వేషించడానికి, ఆచరణాత్మక అనుభవాన్ని పొందడానికి వివిధ రంగాల నిపుణులతో సంభాషించడానికి ఒక వేదికను అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య



ఉద్దేశమన్నారు. విద్యా నైపుణ్యం, వృత్తి ఆధారిత శిక్షణ, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించే సెషన్‌లు ఉంటాయని చెప్పారు. వర్క్‌షాప్‌లు, ప్రజెంటేషన్‌లు, ఇంటరాక్టివ్ చర్చల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమస్య పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. స్పేస్ టెక్నాలజీ ఎంతో వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని, దానిని అందిపుచ్చుకుంటే యువతకు మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ విద్యార్థులకు స్పేస్ టెక్నాలజీకి సంబంధించిన అవకాశాలు కల్పించాలని అకాడెమీని కోరారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ ఉపాధ్యక్షుడు, ఇస్రో అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ వీ శేషగిరిరావు మాట్లాడుతూ "స్పేస్‌టెక్‌లో న్యూస్పేస్‌ను అన్వేషించడం-భారతీయ, ప్రపంచ దృశ్యాల ప్రదర్శన" అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు. స్పేస్ టెక్నాలజీలో అన్ని రకాల కోర్సుల విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఇస్రో మాజీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కేవీ రమణ "సామాజిక అనువర్తనాల కోసం జియోఇన్ఫర్మేటిక్స్" అనే అంశం పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు. తరువాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ విజయ నిర్మల, ఫిజిక్స్ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం అనేక వైద్య ఆరోగ్య కార్యక్రమాలు డాక్టర్ రామగుర్రెడ్డి

అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 12: న్యాయవిజ్ఞాన సదస్సులో అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, జడ్జి మజ్జి వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగిందిజరిగినది. మండల లీగల్ సర్వీస్ చైర్మెన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో, కేంద్రప్రభుత్వం వారిచే అమలుచేయబడుచున్న ఆయుష్మాన్ భారత్ పథకం, దానివలన కలుగు ప్రయోజనాలు గూర్చి, అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.రామగుర్రెడ్డి పాల్గొని, ఆయుష్మాన్ భారత్ పథకం గూర్చి తెలియజేశారు. ప్రభుత్వ హాస్పటల్ డాక్టర్ శ్రీమతి శారదా ప్రసన్న మరియు రామవరం పీ హెచ్ సి డాక్టర్ మీనాక్షి దేవి, జూనియర్ సివిల్ జడ్జి శ్రీ మజ్జి వంశీకృష్ణ, ప్రభుత్వం చేపడుతున్న వివిధ వైద్యసేవలు మరియు వైద్యపథకాలు గూర్చి తెలియజేశారు. సదరు కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేడపాటి రవి షణ్ముఖరెడ్డి, సెక్రటరీ రమణమూర్తి ,మరియు బార్ అసోసియేషన్ సభ్యులు , కక్షిదారులు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లాలో చౌక దుకాణాలు ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు

## గ్యాస్ సిలిండర్ల పంపిణీ లబ్ధిదారులకు సంతృప్తి గా ఉండాలి - జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్



**కాకినాడ( మనసులో మాట) డిసెంబర్ 12..** జిల్లాలో చౌక దుకాణాలు, వివిధ గ్యాస్ ఏజెన్సీల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు, ఎల్పిజీ గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వ నిబంధనలకు లోబడి లబ్ధిదారులు సంతృప్తి చెందేలా నాణ్యతతో, సకాలంలో పంపిణీ చేయాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ చౌక దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీల డీలర్లను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ గ్యాస్ ఏజెన్సీలు, చౌక దుకాణాల ప్రతినిధులు, గ్యాస్ డెలివరీ బాయ్స్ తో సమావేశం నిర్వహించారు. ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు, నిత్యవసర సరుకుల పంపిణీ, నాణ్యత వంటి అంశాలపై జేసీ.. సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పలు గ్యాస్ ఏజెన్సీలపై అందుతున్న ఫిర్యాదులు నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీలో డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయాలన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివేరి సమయములో అదనపు ఛార్జీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ తెలిపారు. 15 కిలోమీటర్ల పరిధిలోని వినియోగ దారుల నుంచి డీలర్ అదనంగా వసూలు చేయకూడదని, ఈ నిబంధనలకు అతిక్రమించిన డెలివరీ బాయ్స్ ను హెచ్చరించాలని, లేనియెడల గ్యాస్ ఏజెన్సీలపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వారం ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ప్రకారం మన జిల్లా దీపం-2 పథకం పథకంలో 9వ ర్యాంక్ లో వుందన్నారు. ఈ ర్యాంక్ మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. గ్యాస్ సిలిండర్లకు అదనపు ధర వసూలు అరికట్టేలా లీగల్ మెట్రాలజీ ఇతర శాఖల అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఫిర్యాదులు అందిన ఏజెన్సీ లకు షో కాస్ నోటీస్ లు జారీ చేసి, వివరణ ఆధారంగా తగు చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు నాణ్యతతో, సకాలంలో పంపిణీ చేయాలని డీలర్లను ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్ఎస్ఎస్. సత్యనారాయణ రాజు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్, సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్, టెక్నికల్, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్లు, గ్యాస్ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, చౌక దుకాణాల డీలర్లు, గ్యాస్ డెలివరీ బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా సత్య దత్త వ్రతాలు

**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 12 :** పిఠాపురం పట్టణం లోని శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం నందు శుక్రవారం సత్య దత్త వ్రతాలు వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా త్రిమూర్తులు అనుగ్రహం కలుగుతుందని శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆశీస్సులు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతేకాకుండా ఆనందం, శ్రేయస్సు, సంతోషం, శాంతి, సంపద ఈ వ్రతం ద్వారా సంకల్పిస్తాయని భక్తులు నమ్మకంగా ఇది ఆచరింపబడుతుంది. ఈ సందర్భంగా శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వార్లకి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ఈవో ఆర్ సౌజన్య ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు వ్రతాలలో పాల్గొన్నారు. అనంతరం శ్రీపాద శ్రీ వల్లభ దత్తాత్రేయ స్వామివార్లని దర్శించుకున్నారు.

## డాక్టర్ జి.వి.ఎల్ నరసింహారావుకు

# ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డులోచోటు







**ఐ పోలవరం మండలం, (మనసులో మాట) డిసెంబర్ 12..** ప్రముఖ ఉపాధ్యాయుడు విద్యావంతుడు సంఘసంస్కర్త అయిన డాక్టర్ జివిఎల్ నరసింహారావు కు ఢిల్లీకి చెందిన వరల్డ్ ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డులో ప్రత్యేక స్థానం ప్రతిష్టాత్మకంగా లభించింది. నరసింహారావు ఉపాధ్యాయుడిగా నిరుపమానమైన సేవలందించారు. గత 25 సంవత్సరాలుగా ఆంగ్ల ఉపాధ్యాయుడిగా భాషా నిపుణులుగా ఉపాధ్యాయ శిక్షకుడిగా పాఠ్య పుస్తక రచయితగా బ్రిటిష్ కౌన్సిల్ లండన్కు వ్యాస రచయితగా నిర్విరామ కృషి చేశారు. నరసింహానాకు గతంలో 22 అవార్డులు పంటపడ్డాయి మూడు ప్రపంచ రికార్డులు ఆంగ్ల బోధన రంగంలో చేసిన కృషికి తెచ్చిపెట్టాయి. ఐ. పోలవరం, ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాల్లోనే కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తో పాటు ఉభయ రాష్ట్రాల్లోనూ ఈయనకు విద్యాపరంగా మంచి గుర్తింపు భాషా నిపుణులుగా ప్రావీణ్యత సంపాదించారు. ఇటీవల ఢిల్లీకి చెందిన వరల్డ్ ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డులో ప్రత్యేకమైన స్థానాన్ని కల్పిస్తూ ఆ సంస్థ ప్రతినిధి సుజాల్ కుమార్ యాదవ్ ప్రత్యేక ఉత్తర్వులు ద్వారా తెలియజేశారు. ఈయనకు ఎక్సెన్స్ బుక్కు ఆఫ్ రికార్డులో స్థానం కల్పించడం పట్ల ముమ్మిడివరం నియోజకవర్గంలో విద్యావంతులు విద్యార్థులు సర్వత్ర హర్ష వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు( బుచ్చిబాబు ), ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, ప్రముఖ విద్యావేత్త శాంతినికేతన్ హై స్కూల్ అధినేత గోకవరపు వెంకటరాజు, శ్రీ సాయి హై స్కూల్ అధినేత పెనుమత్స కామరాజు (వాసురాజు), కోనసీమ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యా అభిమానులు సరస్వతీపుత్రులు నరసింహారావును ప్రత్యేకంగా అభినందించారు.

## కాపవరం ఉన్నత పాఠశాలలో

# బహు బాగుగా భాషోత్సవం



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 12:** బిక్కవోలు మండలం కాపవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు, ప్రముఖ కవి సుబ్రహ్మణ్య భారతి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని, భారతీయ భాషోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బహు బాగుగా నిర్వహించారు. ముందుగా సుబ్రహ్మణ్య భారతి చిత్రపటానికి పూలతో పూజించి వారి గొప్పతనాన్ని గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. గోపాలకృష్ణ రావు మాట్లాడుతూ సుబ్రహ్మణ్య భారతి మహాకవి భారతియార్ అని కూడా పిలువబడే వ్యక్తి, తమిళ కవి, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సమాజ సంస్కర్త, తెలుగంటే మక్కువ కలిగినవారు, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా కవిత్వాన్ని ఆయుధంగా ఉపయోగించారు, జైలుకు కూడా వెళ్ళారు, బహుభాషా కోవిదులు సుమారుగా 29 భారతీయ భాషలతో పాటు మూడు అంతర్జాతీయ భాషలలో ప్రావీణ్యులు అని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు, రవి బాబు వేసిన భారతీయ భాషల పేర్ల తో గీసిన, సుబ్రహ్మణ్య భారతి యొక్క చిత్రపటాన్ని భారతీయ భాషల అక్షరాల కార్డులను చేతబట్టి సుబ్రహ్మణ్య భారతి గొప్పతనాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర రాఘవరెడ్డి, టి వి ఎస్ ఎన్ రెడ్డి, వై బి యస్ ఆ చార్యులు, యస్ రవి కుమార్, సి హెచ్ కోమలి , కె రవి భాస్కర రెడ్డి, డి లోవకుమారి, సి హెచ్.చైతన్య, డి రవిబాబు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రాజీమార్గమే రాజమార్గం

## నేడు జాతీయ లోక్ అదాలత్

- 13 న తేదీన జాతీయ లోక్ అదాలత్
- కక్షిదారులు రాజీ కుదుర్చుకున్నట్లయితే సమయం, ధనం ఆదా అవుతుంది
- లోక్ అదాలత్ లో భాగంగా సత్వర పరిష్కారం కోసం నాలుగు బెంచీలు ఏర్పాటు

**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 12:** ఈనెల 13 న తేదిన పిఠాపురం పట్టణంలోని 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు కాంప్లెక్స్ లో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, కక్షిదారుల కేసుల పరిష్కారం నిమిత్తం నాలుగు బెంచులు నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం శ్రీహరి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా విచారణలో ఉన్న కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొనే వీలు కక్షిదారులకు కల్పించబడుతుందని సూచించారు. కావున కక్షి దారులు ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్సు కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు, కుటుంబ తగాదాలుకు సంభందించిన కేసులు, అలాగే , ప్రీ లిటిగేషన్ కేసులు, ఈ జాతీయ లోక్ అదాలతో పరిష్కరించుకొని అప్పీలు లేని అంతిమ తీర్పు పొందవచ్చునన్నారు. తమ యొక్క విలువైన సమయాన్ని, ధనాన్ని వృధాకాకుండా సత్వర న్యాయం పొందగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# జిల్లాలో తొమ్మిది రైస్ మిల్లర్లకు షోకాజ్ నోటీసులు

## -జేసీ మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** తూర్పు గోదావరి జిల్లాలో ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అనధికార వసూళ్ల జరుగుతున్నాయన్న ఫిర్యాదులపై జిల్లా అధికారులు కఠినంగా స్పందించారు. మురమండ రైతు సేవా కేంద్రానికి చెందిన రైతులు ఐవీఆర్ఎస్ సర్వేలో ఇచ్చిన వివరాల ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రతి బస్తా పై కోత విధించడం, రైతుల నుండి అనధికార వసూళ్ల చేయడం వంటి అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. రైతులను నేరుగా ఆర్థికంగా నష్ట పరిచే ఈ చర్యలు ధాన్యం కొనుగోలు విధానాలపై తీవ్రమైన ఉల్లంఘనలుగా పరిగణించబడతాయని జాయింట్ కలెక్టర్ అండ్ ఈఓఈడీ జేసీ మేఘా స్వరూప్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రారంభ దర్యాప్తులో అనపర్తి, బిక్కవోలు, చాగళ్ళు, కడియం, కోరుకొండ మండలాలకు చెందిన మొత్తం తొమ్మిది రైస్ మిల్లులు అనధికార వసూళ్ల ఆరోపణల్లో నిశితంగా ప్రస్తావించబడ్డాయి. వారాహి రైస్ ఇండస్ట్రీస్ (రామవరం), అయ్యప్ప ఆర్ అండ్ బీఆర్ఎం (పోలమూరు), సాయి తేజ ఆగ్రో ఇండస్ట్రీస్ (తొస్సిపూడి), వైష్ణవి రైస్ ఇండస్ట్రీస్ (అనపర్తి), కొదండరామ బీ అండ్ ఆర్ఆర్ఎం (పందలపాక), వెంకట సూర్య ట్రేడర్స్ (బ్రాహ్మణగూడెం), సూర్యదత్త ట్రేడర్స్ (బ్రాహ్మణగూడెం), వెంకట సూర్య సుబ్బరాయ బీ అండ్ ఆర్ఆర్ఎం (కడియం), విశ్వేశ్వర బియ్యం వ్యాపారులు (వెస్ట్ గోనగూడెం) మిల్లులు ఫిర్యాదుల్లో ప్రస్తావించబడ్డాయి. ఈ మిల్లులపై ధాన్యం, రైస్ అలాట్‌మెంట్ నిలిపివేత, మిల్లులను బ్లాక్‌లిస్ట్ చేయడం వంటి కఠిన చర్యలు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో సంబంధిత రైస్ మిల్లర్‌లు మూడు రోజుల్లో తమ లిఖితపూర్వక వివరణను జేసీ, ఈఓఈడీ కార్యాలయానికి సమర్పించాలని షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రైతులకు అన్యాయం జరిగితే కఠిన చర్యలు తప్పవని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అనధికార వసూళ్ల జరిగిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని జేసీ మేఘా స్వరూప్ సూచించారు.

## రామచంద్రపురం రెవిన్యూ డివిజన్‌ను

# యధాతధంగా కొనసాగించాలి

- రెండు మండలాలతో డివిజన్ ఎలా సాధ్యం - ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తాం - ప్రజల నుంచి సంతకాల సేకరణ



**రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబరు 12..** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రెండు మండలాలతో రెవిన్యూ డివిజన్ ఎలా సాధ్యమవుతుందని, రామచంద్రపురం రెవిన్యూ డివిజన్‌ను ఇప్పుడు ఉన్న విధంగా యధాతథంగా కొనసాగించాలని ఈమేరకు ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించి ప్రభుత్వానికి తెలియజేస్తామని వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ స్పష్టం చేశారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్‌ను యధాతధంగా కొనసాగించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రజలు, మేధావులు, విద్యార్ధులు రైతుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సూర్యప్రకాశ్ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించారు. ఈమేరకు ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన వివిధ ప్రజా సంఘాల నేతలు, వివిధ పార్టీల నేతలు పాల్గొని తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్బంగా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ రెవిన్యూడివిజన్ పరిధిలో ఇప్పటివరకు రాయవరం, మండపేట కపిలేశ్వరపురం ఉన్నాయని, తాజాగా ప్రభుత్వం ఈ మూడు మండలాలను రాజమండ్రి రెవిన్యూ డివిజన్‌లో కలిపేందుకు నిర్ణయం తీసుకుని గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి 30 రోజుల్లో తమ తమ అభ్యంతరాలు తెలపాలని కోరిందన్నారు. ఈమేరకు ప్రస్తుతం ఉన్నట్లు రామచంద్రపురం రెవిన్యూ డివిజన్‌ను యథాతథంగా కొనసాగించాలని రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల అభ్యంతరాలను సేకరించి జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు సూర్యప్రకాశ్ తెలిపారు. అయితే రెండు మంలాలలతో రెవిన్యూ డివిజన్ సాధ్యం కాదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో అతితక్కువ మండలా లు ఉన్న రెవిన్యూ డివిజన్‌గా కుప్పం ఉందన్నారు. అలాంటిది రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ యథాతధంగాఉంటుందని, స్థానిక మంత్రి సుభాష్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఏవిధంగా రెవిన్యూ డివిజన్ ఉంటుందనేది ఆయన స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలు, ప్రాంతీయ అవసరాలను ప్రజాసౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని డివిజన్ కార్యాలయాలను ఇక్కడే కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత నుంచి రామచంద్రపురం తాలూకా కేంద్రంగా ఉందని, ఈ ప్రాంతానికి సహజమైన పరిపాలన కేంద్రంగా అభివృద్ధి చెందిందన్నారు. గత12 ఏళ్లుగా ఆర్డీవో కార్యాలయం ప్రజలకు అందిస్తున్న సేవలు, పరిపాలనా వంటి అంశాలను పరిగణలోనికి తీసుకుంటే ప్రజలు ఈ కార్యాల యాలను తరలించటం మూలంగా ఇబ్బందులకు గురవుతారన్నారు. ఈమేరకు ప్రజల నుంచి అభిప్రాయాలను సంతకాల రూపంలో తీసుకుని అభ్యంతరాలను జిల్లా కలెక్టర్‌కు అందజేయను న్నట్లు సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ అంబటి భవానీ, సర్పంచ్ యర్రమల్లి సతీష్‌కుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, బార్అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు, సీపీఐఎంఎల్ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అద్యక్షుడు వెంటపలి భీమశంకరం, బీజేపీ స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ సలాది సతీష్‌నాయుడు, జిల్లా యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విక్టర్ నందా, డాక్టర్ స్టాలిన్, నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్ధి యర్రంశెట్టి రామరాజుకాపు, సీనియర్ న్యాయవాది మల్లిడి హరిన్యాద్‌రెడ్డి, పలు ప్రజా సంఘాలనేతలు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేశారు.

# చేబ్రోలులో మహిళా సంఘాలకు మార్పు దిశగా విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం




**గొల్లప్రోలు (మనసులో మాట) డిసెంబరు 12:** గొల్లప్రోలు మండలం పరిధి చేబ్రోలు గ్రామంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ సౌజన్యంతో విజన్ బిల్డింగ్ మాడ్యూల్-1 శిక్షణ కార్యక్రమాన్ని నాలుగు రోజుల పాటు నిర్వహించారు. ఈ నెల 9 నుండి 12 వరకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి గ్రామ సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ... ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళా సంఘాలలో ఉమ్మడి గమ్యం కళ సృష్టించడం ద్వారా సంఘాలను ఆదర్శ గ్రామాల వైపు నడిపించటం. గమ్యం కళ ద్వారా సంఘ సభ్యుల్లో ఆశ, ప్రోత్సాహం పెంపొందడంతో పాటు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా అమలు చేసే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా మహిళలు ఎదుర్కొనే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, అవకాశాల వినియోగం వంటి అంశాలపై గ్రూప్ చర్చలు జరిగాయని, సభ్యులు స్వయంగా మార్పు అంశాలు, సూచికలు రూపొందించుకొని, వాటి ఆధారంగా గ్రామ సంఘాల్లో చర్చలు జరిపి అభివృద్ధి దిశగా సంఘాలను ముందుకు తీసుకువెళ్లే విధానాలను ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీపీఎం ఐబీ అశోక్ భరత్ ,టీఓటీ లు కె. నాగేశ్వరరావు, కె. వెంకటరమణ, ఎస్. వెంకటరమణ, నాగమణి, క్లస్టర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు నాయుడు, శ్రీనివాస్ మరియు గ్రామ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ మంత్రికి భవన నిర్మాణ

# కార్మికుల గోడు వినిపించదా..?

- సంక్రాంతి లోపు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునః ప్రారంభించాలి....!
- రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ...




**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 12..** ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కాకినాడ సాంబమూర్తి నగర్ లో పి.ఆర్ భవన్ లోని టి. అన్నవరం అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రమాదాలు పై శుక్రవారం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ది కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనులు చేస్తున్న కార్మికులకు బ్రతుకు భారమైందని, సొంత ఊర్లో పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి దావరించిందని గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వం మేలని ఆశించిన ఫలితం లేదని ప్రభుత్వాలు మారినా పాలన మారలేదని ఒకే విధంగా ఉందని ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన భవన నిర్మాణ కార్మికుల నిధులు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల గోడు కార్మిక శాఖ మంత్రి కి వినిపించదా అని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 110 కోట్లు భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైమ్ ఉన్నాయని పెండింగ్ క్లైమ్లు తక్షణమే విడుదల చేయాలని అనేకసార్లు వినతి పత్రం అందజేసిన ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన కురిసినట్లు చందంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. కార్మికులకు పథకాల అమలు చేయాలంటే నిధులు లేవని కానీ స్కిల్ డెవలప్మెంట్ పేరుతో 70 కోట్లు విడుదల చేస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ కు మేం వ్యతిరేకం కాదని కానీ భవన నిర్మాణ కార్మికుల కోసం చెల్లిస్తున్న సెస్ నిధులు ఖర్చు చేయకుండా ప్రభుత్వనిధులు కేటాయించి స్కిల్ డెవలప్మెంట్ చేయాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘాలను, కలిసొచ్చే ఇతర సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ఆయన అన్నారు. తాటిపాక మధు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పథకాల అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంటే దానికి కారణం భవన నిర్మాణ కార్మికుల సంఘాలే అని ,సంక్షేమ బోర్డు పథకాలు అమలు జరగాలంటే రాజకీయ పార్టీలకు అతీతంగా, ఏ పార్టీలో ఉన్న పథకాల అమలకు పోరాటాలు నిర్వహించాలని, అప్పుడే పథకాలుఅమలు అవుతాయని ఆయన అన్నారు. కులమతాలను, రాజకీయ పార్టీలను పక్కనపెట్టి ఒకటే ఏజెండాగా సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేసే వరకు పోరాడుదాం అని ఆయన అన్నారు. ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రమాదాలపై సదస్సు కాకినాడ లో నిర్వహించామని, ఈ సదస్సుకు అమలాపురం, రాజమండ్రి, కాకినాడ జిల్లా కాకినాడ, సామర్లకోట ,పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు, వీర్ కమల్,శారదా దేవి గుడి, ఏపీఎస్పీ, తిమ్మాపురం, నడకుదురు, జై రామారావు పేట, తదితర ప్రాంతాల నుండి యూనియన్ ముఖ్య బాధ్యులు హాజరయ్యారని, ఈ సదస్సుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంక్రాంతి తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాల అమలుపై భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని, నిర్మాణ రంగంలో రంగాల సభ్యులను సమీకరించి,కూలి రేట్లు పెంపుదలకు పెంపుదలకు కృషి చేస్తామని, భవన నిర్మాణ కార్మికు లకు ఏ ప్రమాదాలు జరిగినా సాంబమూర్తి నగర్ లో ఉన్న యూనియన్ కార్యాలయానికి తెలియచేయాలని, నిర్మాణ కార్మికులకు అండగా వారి సమస్యలపై ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే.సత్తిబాబు, అమలాపురం యూనియన్ అధ్యక్షులు బోనం చిన్న, రాజమండ్రి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, పెద్ది రెడ్డి త్రిమూర్తులు, పి. సత్తిబాబు, కురుసా నాగేశ్వరరావు, సాక రామకృష్ణ, గదుల నూకరాజు, సత్తిబాబు, మంగరాజు,అర్జున్ రావు, మాతా కృష్ణ, నమ్మి బాలకృష్ణ,రామకృష్ణ తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.






## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు

# కృషి చేయాలి - ఎమ్మెల్యే గిడ్డి

**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 12 :** గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు కృషి చేయాలని సమస్యల పట్ల ఆయాశాఖ అధికారులను నిలదీసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలే తప్ప మండల సమావేశంలో మాత్రమే అధికారులను అడిగి వదిలేయడం మంచి పద్ధతి కాదని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రజాప్రతినిధులకు హితవు పలికారు. శుక్రవారం జరిగిన అయినవిల్లి మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రతి సర్పంచ్ ఎంపిటిసిలు సభలో హుందాగా వ్యవహరించి సమస్యలపట్ల అధికారులను నిలదీయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. నియోజకవర్గాల్లో రోడ్ల నిర్మాణం కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 18 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషితో మరో 20.63 కోట్ల నిధులు రోడ్ల నిర్మాణం కోసం మంజూరు అయినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో నియోజకవర్గం లో రోడ్ల పనులు పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు గత సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవలెత్తిన సమస్యల పరిష్కారం ఎంతవరకు పరిష్కరించామనేదానిపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# వివో ఏలకు శిక్షణ తరగతులు



**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 12:** స్వయం సహాయక సంఘాల మహిళలకు వివోఏలకు విజన్ బిల్డింగ్ శిక్షణ తరగతులు మండల సమైక్య కార్యాలయంలో అధ్యక్షరాలు సత్య దేవి అధ్యక్షన జరిగింది. ఈ శిక్షణ తరగతులలో వెలుగు ఏపీఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల బలోపేతం నాయకత్వం సామర్థ్యాల పెంపు, నిర్మాణాత్మక అసమానతలను అధిగమించడం జీవనోపాధి మెరుగు ప్రణాళిక తదితర అంశాలపై వివోఏలకు స్వయం సహాయక సంఘాలకు శిక్షణ అందించారు. గడచిన ఐదేళ్లలో డ్వాక్రా సంఘాల గ్రూపుల ద్వారా వ్యాపార అభివృద్ధి వార్షిక కార్యచరణతో పాటు అమలకు తగు చర్యలు తీసుకోవడం సమైక్యమనుగడ సాధించే దిశగా నడిపించాలని వారికి వెంకటేశ్వర వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు పి సత్యవతి బంగారమ్మ సీసీలు వెంకటలక్ష్మి నరసామని దర్గా లీగల్ కోఆర్డినేటర్ అర్జెంట్ తదితరులు పాల్గొన్నారు.

# 'బాల్య వివాహ రహిత భారత్' అవగాహనా సదస్సులు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 12:** రాజమహేంద్రవరం అర్బన్ 22వ వార్డు పరిధిలో గల సంస్కృత కళాశాల, ఉన్నత పాఠశాల (సదనం) లో 'బాల్య వివాహ రహిత భారత్' 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళాభివృద్ధి - శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సీహెచ్ అభిషాలోమ్ మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం%-%2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం నేరమన్నారు. బాల్య వివాహం చేయడంలో, ప్రయత్నించడంలో లేదా సహకరించడంలో పాల్గొన్న వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉందని తెలియజేశారు. విద్యార్థులు ఎవరైనా బాల్య వివాహాన్ని ఎదుర్కొనే పరిస్థితి వచ్చినప్పుడు తల్లిదండ్రులకు స్పష్టంగా చెప్పాలని, బాల్య వివాహం వద్దని ధైర్యంగా చెప్పగలగాలని సూచించారు. బాలలపై వేధింపులు, దాడులు లేదా ప్రమాద పరిస్థితులు గమనించిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీసు 100, 112 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందించే సేవలు, బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం, సమాజంలో బాలికల రక్షణ, ప్రేమ-ఆకర్షణలపై అవగాహన, ఆత్మరక్షణ దృక్కోణం వంటి అంశాలను విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమం ముగింపులో బాల్య వివాహ నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, పాఠశాల హెచ్ఎం మహాలక్ష్మి, డీఎల్ఎస్ఏ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రమణ, ప్రేమ్ కుమార్, పీఎల్వీ వీరబాబు, ప్రవీణ్, పాఠశాల-కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# వైసిపి కోటి సంతకాలు బోగస్

## మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఘాటు వ్యాఖ్యలు

- ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య కళాశాలలు ఉంటాయి కేవలం సదుపాయాల కల్పన మాత్రమే ప్రైవేటుకు అప్పగింత
- పది మెడికల్ కళాశాలలు పూర్తయితే మరింత మంది వైద్య విద్యాభ్యసించేందుకు అవకాశం ఏర్పడుతుంది
- ప్రజలకు వైసీపీ నాయకులు తప్పుడు సమాచారం అందించి మభ్యపెడుతున్నారు
- కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అట్టర్ ప్లాప్ అంటూ విరుచుకుపడ్డ వర్మ.
- గత ప్రభుత్వంలోని వైసీపీ ఎంపీ ఎమ్మెల్యేలపై తీవ్ర ఆరోపణలు



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 12:** వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 'బోగస్' అంటూ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. పిఠాపురం పట్టణంలో గల తెలుగుదేశం కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలలను నిర్మాణం చేపట్టకుండా మధ్యలోనే వదిలేసి నేడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ వైసిపి పై తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న వైద్య కళాశాలల నిర్మాణం పై వైసీపీ చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు. ఆసుపత్రి నిర్మాణం ప్రైవేటు భాగ్యస్వామ్యంతో చేపట్టడం ద్వారా సకల సదుపాయాలు ఏర్పాటు చేయడానికి వీలుంటుంది అన్నారు. తద్వారా ప్రభుత్వం పై ఆర్థిక భారం తగ్గుతుందని వర్మ పేర్కొన్నారు. ప్రైవేట్ భాగ్యస్వామ్యం ఉత్తమ వైద్య సేవలు అందించడానికి దోహదపడుతుందని అభిప్రాయం తెలియజేశారు. వైద్య కళాశాలలకు సంబంధించిన భూమిని మాత్రమే ప్రైవేటు వ్యక్తులకు కేటాయిస్తున్నామని తెలిపారు. కానీ కళాశాల లో జరిగే కార్యకలాపాలు నిర్వహణ అంతా పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని తెలియజేశారు. ఈ విషయంలో వైసీపీ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తుందని ఆయన విమర్శించారు . విజన్ కలిగిన చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపిన వర్మ రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. మెడికల్ కళాశాలలు నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో 110 మెడికల్ సీట్లు అదనంగా అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రతి కళాశాలలో కన్వీనర్ కోటా కింద 64 సీట్లు ఉండేవని 75 సీట్లకు పెరుగుతాయన్నారు. పిఠాపురంలో వంద పడకల ఆసుపత్రి కూటమి హయాంలో ఘనంగా పనులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు.

**పిఠాపురంలో 50వేల సంతకాలు బోగస్ అంటూ వర్మ వ్యాఖ్యలు**

వంగా గీత ఈ మధ్యకాలంలో ప్రైవేటీకరణకు కోటి సంతకాల సేకరణ పేరుతో పిఠాపురం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలే సంతకాలు చేసిన కాగితాలను జగన్మోహన్ రెడ్డికి పంపడం విడ్డూరమన్నారు. రాష్ట్రమంతా ఇలాగే వైసిపి శ్రేణులు తమ సొంత సంతకాలు పెట్టి కోటి సంతకాలు సేకరించామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు.

గత ప్రభుత్వంలో ఎంపీ ఎమ్మెల్యేలు జగనన్న ఇళ్ళ పేరుతో దోచుకున్నారంటూ విమర్శలు

గత వైసిపి హయాంలో ప్రజాప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యేలు ఇద్దరూ జగనన్న ఇళ్ల పేరిట తక్కువ రేటు కలిగిన పొలాలను అధిక రేట్లకు ప్రభుత్వానికి విక్రయించారన్నారు. అందులో రైతుల నుండి కమిషన్లు పొంది లబ్ది పొందారని విమర్శించారు. జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో లేఔట్లలో మట్టితోలేందుకు నియోజకవర్గంలో గల పలు చెరువులను ఇష్టారాజ్యంగా తవ్వి మట్టిని అమ్ముకున్నట్లు ఆరోపించారు. వారు చేసిన తప్పుడు పనులను కప్పిపుచ్చుకునేందుకు నేడు ప్రజల తరఫున పోరాడుతున్నట్లు కవర్ డ్రైవ్ కార్యక్రమాలు చేయొద్దంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొజ్జా సతీష్,కౌన్సిలర్ లు అల్లవరపు నగేష్ కోళ్ల, బంగారు బాబు, రాయుడు శ్రీను బాబు , నాయకులు సకుమళ్ల గంగాధర్ , కొండేపూడి ప్రకాష్, సోము సత్యనారాయణ, బర్ల అప్పారావు, కరుప్రోలు శ్రీను, గాది రాజబాబు, సురావరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

### వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు

**ఎటపాక( మనసులో మాట), డిసెంబరు 11:** మండలం లో సీసీఐ కేంద్రం ద్వారా పత్తి (కాటన్) కొనుగోలు చేయాలని ఓ ప్రకటనలో ప్రభుత్వన్నీ డిమాండు చేశారు. రైతులు పడుతున్న బాధలు దృష్ట్యా ఈ సంవత్సరం సీజన్లో తుఫానుల ప్రభావం వల్ల రైతులకు పత్తి ఎకరానికి సుమారు మూడు నాలుగు క్వింటాళ్లు దిగుబడి రావటం జరిగింది అని రైతులు భారీగా నష్టపోయారు ఈ పంటని ఎట్టపాక మండలంలో దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారు. కానీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అందువలన సిసిఐ కేంద్రం ద్వారా ప్రతి కొనుగోలు చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం జరిగితే సాహించేది లేదని తెలిపారు.

## చివరి ఎకరా వరకు నీరు అందిస్తాం

### ప్రాజెక్టు చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్



**పిఠాపురం మనసులో మాట డిసెంబరు 11:** సర్ అర్థర్ కాటన్ ధవలేశ్వరం బ్యారేజీ నుండి తూర్పు డెల్టా ప్రాంతంలోని వ్యవసాయ భూములకు గురువారం సాగునీరు విడుదల చేసినట్లు గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకుడు మురాలశెట్టి సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 11 మధ్యాహ్నం బ్యారేజీ నుండి 3500 క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా దిగుకు విడుదల చేశామని తెలిపారు.ప్రస్తుతం తూర్పు డెల్టా లోని చివరి ఎకరా వరకు సాగునీరు అందించేందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టారని రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. సకాలంలో నీరు అందించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. గోదావరి డెల్టా ప్రాజెక్టుల నిర్వహణ, నీటి విడుదల ప్రణాళికలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ నీటి విడుదల ద్వారా తూర్పుగోదావరి కాకినాడ జిల్లాలోని వ్యవసాయ భూములకు ప్రయోజనం చేకూరనుంది. ఇటువంటి కాలంలో గోదావరి డెల్టా ప్రాజెక్టులు పునరుద్ధరణ పై ప్రభుత్వం దృష్టిసారించిందని బ్యారేజ్ గేట్ల మన మత్తులో వంటి పనులు జరుగుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ సభ్యులు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల అధిక దిగుబడికి మునారా అమ్మోనియం సల్ఫేట్ గుళికలు అత్యుత్తమం

### మునారా ఆగ్రో టెక్నాలజీస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి. ఎస్. ఆర్. నాయుడు

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 12..** రైతులు తాము పండించే వ్యవసాయ ఉత్పత్తులలో అధిక దిగుబడి సాధించేందుకు మునారా ఆగ్రో టెక్నాలజీస్ రూపొందించిన అమ్మోనియం సల్ఫేట్ రసాయన గుళికలు ఎంతగానో ఉపయోగ పడుతుందని మునారా ఆగ్రో టెక్నాలజీస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీఎస్సార్.నాయుడు శుక్రవారం తెలిపారు. సంస్థ ఉత్పత్తి అమ్మోనియం సల్ఫేట్ గుళికలను వ్యవసాయ సహాయ సంచాలకులు కె.దుర్గాలక్ష్మి తో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక దిగుబడి, నాణ్యత, తక్కువ వ్యయంలో తమ ఉత్పత్తులు వెదజల్లేందుకు, కరిగించు కోవడానికి అనుగుణంగా 50కేజీల బస్తా రూ.795 రూపాయలకే అందుబాటు ధరలతో లభిస్తాయని అన్నారు. ఆధునిక సాంకేతికతతో తయారైన ఎన్టిక్, బ్లాక్ గోల్డ్ లాంటి ఉత్పత్తులు ఇప్పటికే అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సి.హెచ్ సత్యనారాయణ,సంస్థ జోనల్ మేనేజర్ జి. గోవిందరావు, హెచ్చార్ హెడ్ చంద్రశేఖర్, లాజిస్టిక్ హెడ్ వివిఎల్. నరసింహా రావు,రీజనల్ మేనేజర్ పి.శివరాం, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

### - ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం



**రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబర్ 12..** మహిళా సాధికారత, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం లోని కె గంగవరం మండలం సత్యవాడలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మంజూరైన ఎల్పీజీ కనెక్షన్లను లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ ఉప సర్పంచ్ సలాది శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సత్యం మాట్లాడుతూ దేశంలో పేద కుటుంబాలకు స్వచ్ఛ వంట ఇంధనం (ఎల్పీజీ) కనెక్షన్లు అందించడం లక్ష్యంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన ప్రారంభించారన్నారు.

గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఎల్ పీ జి కనెక్షన్లను అందించడం ద్వారా వారి ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఇంటి పొగ కాలుష్యాన్ని తగ్గించి శ్వాస సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే ఉద్దేశంతో పథకం విజయవంతంగా అమలు జరుగుతుందన్నారు. రామచంద్రపురం నియోజవర్గం లోని ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ నియోజకవర్గంలో సత్వర వైద్య సేవలు అందించేందుకు త్వరలో ఒక బస్సును ఏర్పాటు చేయనున్నారని, అలాగే ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య పరీక్షలు అందేలా కృషి చేస్తున్నారన్నారు. ఒక ప్రత్యేకమైన విజన్ తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశగా నిధులు తీసుకొస్తున్నారని వివరించారు. మహిళాభివృద్ధికి, సాధికారతకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు ఎనలేని కృషి చేస్తున్నారని ప్రశంసించారు. బిజెపి అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రి చిట్టిబాబు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆపద్బాంధవుడులా ఆదుకుంటున్నారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, బిజెపి నాయకులు సలాది శేఖర్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల సత్యనారాయణ, బిజెపి గంగవరం మండల ఇంచార్జ్ రాఘవేంద్ర, రామచంద్రపురం మండల ఇన్చార్జి అవసరాల వెంకటరమణ మూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బల్లెం నాని తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే నెహ్రూ, సర్పంచ్ శ్రీలత రాంబాబు





**కిర్లంపూడి(మనసులోమాట)డిసెంబరు 12..** జగపతినగరం గ్రామ పంచాయతీ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు అందించిన సుపరిపాలన అభినందనీయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలను వేధిస్తూ వస్తున్న డంపింగ్ యార్డు సమస్యకు సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు చొరవతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో చివరికి శాశ్వత పరిష్కారం దొరికింది.గ్రామ ప్రజల దీర్ఘకాల డిమాండ్‌ను నెరవేర్చుతూ,జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ సభ్యుడు జ్యోతుల నెహ్రూ శుక్రవారం జెండా ఊపి డంపింగ్ యార్డు మార్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గ్రామ శివారులోని కొండ వద్ద కొత్త ప్రదేశానికి డంపింగ్ యార్డు మార్పు చేయడానికి నెహ్రూ శ్రీకారం చుట్టడంతో స్థానికులలో ఆనందం వెల్లివిరిసింది. వర్షాకాలంలో దుర్వాసన,దోమల సమస్యలు, పరిసరాల్లో కలుషితం వంటి ఇబ్బందుల నుంచి గ్రామం బయటపడుతుందనే ఆశాభావంతో ప్రజలు ఎమ్మెల్యే నెహ్రూకు,సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగపతినగరాన్ని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడంలో సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు బాధ్యతగా వ్యవహరించారన్నారు.ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న డంపింగ్ యార్డు మార్పును నేడు ప్రారంభించడం నాకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించడంలో నెహ్రూ ముద్ర మరోసారి రుజువైందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,మండల పార్టీ అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు, వీరవరం, కిర్లంపూడి సొసైటీ చైర్మన్లు తోట గాంధీ,కుర్ల చినబాబు,నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యుడు భూపాలపట్నం ప్రసాద్,చదరం చంటిబాబు, కంచుమర్తి రాఘవ,నాయకులు తూము కుమార్,కాళ్ల వెంకటేష్,మండల తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాథ్,జిల్లా యువత అధికార ప్రతినిధి బొద్దిరెడ్ల సుబ్బారావు,ముక్కోలు సర్పంచ్ జ్యోతుల రాంబాబు,కిర్లంపూడి టౌన్ ప్రెసిడెంట్ మద్దాల మణికంఠ స్వామి,కూటమి నాయకులు గౌతు చిన్నా,పట్టు చంటిబాబు,బొజ్జపు శ్రీనివాస్, గరగ గోవిందు,అల్లు శివరామకృష్ణ, ఉలిసి ఐరాజు, నంది బాలకృష్ణ,కాకిలేటి బుజ్జి, సూరిశెట్టి వెంకటశివ, బొడ్డేటి సుమన్,ఎమ్మార్వో చిరంజీవి, ఎంపిడిఓ హరికృష్ణ,మండల అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 12:** అన్నిటి కంటే ప్రాణం గొప్పది అంతటి గొప్ప ప్రాణాన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోతున్నాయని డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని అమలాపురం పట్టణ సీఐ వీరబాబు అన్నారు.ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదలసిస్తూ కేవలం హెల్మెట్ లేకుండా వేగంగా బండి నడపడం వల్ల దాదాపు 78 శాతం మంది మృత్యు వాత పడుతున్నారని, మిగిలినవారు అంగవైకల్యా లుగా మారుతున్నారన్నారు.ఒక్క మన రాష్ట్రం లో రోడ్డు ప్రమాదాల్లో బైక్ ఆక్సిడెంట్ లు జరిగి 20 వేల మంది ప్రాణాలు కోల్పో యారన్నరన్నారు. పలువురు వాహన చోధకులకు ఆయన హెల్మెట్ దారణ విషయంపై పలు సూచన చేశారు. అనంతరం పట్టణ సిఐ వీరబాబు ఆధ్వర్యంలో ఎర్రవంతెన, నల్లవంతెన- హై స్కూల్ సెంటర్, గడియార స్తంభం వరకు హెల్మెట్ అవగాహనా బైక్ ర్యాలీని నిర్వహించి హెల్మెట్ ఉపయోగించడం పట్ల ప్రమాదాలు బారిన పడకుండా ఉండవచ్చని ప్రతిఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సిఐ వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ ఐ యేసు బాబు, టౌన్ ఎస్ ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నమ్మకం, నిజాయితీ కి నిలిచారు

### ఎంపీపీ గా వెంకట లక్ష్మి ఏకగ్రీవం ఎన్నిక పై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అభినందన



**కపిలేశ్వరపురం (మనసులో మాట )డిసెంబర్ 12..** కపిలేశ్వరపురం మండల ఎంపీపీ ఎన్నికల్లో గెలుపొందిన జత్తుగ వెంకట లక్ష్మి ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అభినందించారు. అలాగే ప్రజా పరిషత్ అధ్యక్ష ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఎంపీటీసీలు అధికార టీడీపీ ప్రభుత్వ నాయకులు ఎన్నో ప్రలోభాలు, ఒత్తిడులు తట్టుకుని నీతి, నిజాయితీ లకు కట్టుబడి వైసీపీ పార్టీ సూచించిన ఎంపీపీ అభ్యర్థి వెంకట లక్ష్మి విజయానికి కృషి చేసిన ఎంపీటీసీ సభ్యులకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అభిందించారు. పదవులు, అధికారం శాశ్వతం కాదనీ నమ్మకం, వేధేయత ప్రజల్లో గౌరవాన్ని తీసుకువస్తాయాన్నారు. మండలం లోని గ్రామాల అభివృద్ధి కి కేంద్ర,రాష్ట్ర నిధులు 3 కోట్లు నిధులు వస్తే అధికార పార్టీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు ఆ నిధుల వినియోగానికి అడ్డు తగులుతున్నారనీ ఇది ప్రజాస్వామ్య విరుద్ధం అని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విమర్శించారు. ఎలక్షన్ కోడ్ లోగా మంజూరైన నిధులను తీర్మానం మేరకు విడుదల చేసి అభివృద్ధి కి పాటు పదాలని హితవు పలికారు.

## రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ తోట సుధీర్ కు స్వాగతం పలికిన జనసేన నాయకులు



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 12:** రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటన కి వచ్చిన సందర్భంగా అమలాపురం లో ఆయనను జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. సుధీర్ ని కలిసిన వారిలో అమలాపురం నియోజకవర్గం జనసేన నాయకులు నల్లా శ్రీధర్, కల్వకొలను తాతాజి, ఏడిద శ్రీను, రాష్ట్ర డైరెక్టర్లు అయితాబత్తుల ఉమా మహేశ్వరరావు, ప్రసాద్ లు ఉన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయండి




**కపిలేశ్వరపురం (మనసులో మాట ) డిసెంబర్ 12..** ఈ నెల 21 తేదీన ప్రభుత్వం నిర్వహించనున్న పల్స్ పోలియో ని విజయవంతం చేయాలని డాక్టర్ పి. రత్నకుమారి పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డాక్టర్ పి. రత్నకుమారి అధ్యక్షతన వైద్య ఆరోగ్య సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. సూపర్ వైజర్స్, ఎం.ఎల్. హెచ్.పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది కి పల్స్ పోలీయో పై శిక్షణా కార్యక్రమం జరిగింది. డాక్టర్ పి ఎన్ ఎస్ డి రత్నకుమారి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు వయసు కలిగిన పిల్లలు అందరికీ పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21 చుక్కలు వేసి, నూటికి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని తదుపరి రెండు రోజులు 22, 23,గృహ సందర్శన ద్వారా మిగిలిపోయిన పిల్లలు ఉంటే వారిని కూడా గుర్తించి పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు. సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పిహెచ్సి పరిధిలో 11 పోలియో కేంద్రం లను, ఒక ట్రాన్సిట్, ఒక మొబైల్ ఏర్పాటుచేసి సుమారు 1277 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేయడం లక్ష్యంగా నిర్దేశించామని తెలియజేశారు. ఈ శిక్షణ లో డా. బి అనంత రామకృష్ణ, సిడిపిఓ యు.పూర్ణిమ, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి. మేరీ మణి, హెల్త్ సూపర్వైజర్ ఎం నాని బాబు, అంగన్వాడి సూపర్వైజర్- వి కుమారి, ఎం ఎల్ హెచ్ పి లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అమరావతిలో మండల టిడిపి అధ్యక్షుల శిక్షణా తరగతులు

**- పాల్గొన్న పోతుల**

**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 11..** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులతో శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తెలుగుదేశంపార్టీని గ్రామాల్లో ప్రతిష్ట పరచాలని ప్రతి కార్యకర్తకు అండగా ఉండి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా కూడా బలోపేతం చేసేందుకు మండల స్థాయిలోను గ్రామస్థాయిలోనూ అనుబంధ విభాగాల అన్ని కమిటీలు ఏర్పాటు చేశామని పోతుల మోహనరావు తెలియజేశారు.

## మోటార్ సైకిల్ దొంగకు పదహారేళ్ల జైలు శిక్ష

- 15 కేసులు నమోదు ఒక్కొక్క కేసుకు 13 నెలలు చొప్పున జైలుశిక్ష విధించిన పిఠాపురం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్
- నాలుగు బృందాలుగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగించి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని గుర్తించిన పోలీసులు



**పిఠాపురం మనసులో మాట డిసెంబరు 11:** పిఠాపురం పరిసర ప్రాంతాలలో తరచూ మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పిఠాపురం పోలీసులు 2025 సంవత్సరం ఫిబ్రవరి నెలలో అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. మోటార్ సైకిళ్ళు చోరీ కేసులో ముద్దాయిలకు పిఠాపురం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.వెంకట అపర్ణ జైలు శిక్ష,జరిమానా విధించినట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.పిఠాపురం సర్కిల్ పోలీస్ స్టేషన్ లతో పాటు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో సుమారు 48 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయన్నారు.జిల్లా ఎస్పి బింధు మాధవ్ ఆధ్వర్యంలో కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ స్వీయ పర్యవేక్షణలో సిఐ జి శ్రీనివాసు,సర్కిల్ స్టేషన్ల ఎస్ఐ లు,క్రైమ్ పార్టీ సిబ్బందితో 4 బృందాలను ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని దర్యాప్తు చేపట్టామన్నారు.సదరు కేసుల్లో ముద్దాయి ప్రస్తుతం పిఠాపురం పట్టణం అగ్రహారం నివాసి అయిన శొంటిని గంగాధర్ అలియాస్ రేసు గంగాధర్ ను అనువానిని ఫిబ్రవరి ఒకటో తేదీ అరెస్టు చేశామన్నారు.అతనికి సహకరించిన మరో ముగ్గురు ముద్దాయిలు గణేశుల ఆనంద్ కుమార్, కార్తిక సత్తిబాబు,కురుమళ్ళ వీరబాబులను అరెస్టు చేసి వారి వద్దనుండి సుమారు 48 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నామన్నారు.తదుపరి దర్యాప్తు పూర్తిచేసి ఛార్జ్ షీట్ లు దాఖలు చేయగా రూరల్,గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 15 కేసుల్లో విజయవంతమైన ట్రయల్ పూర్తిచేయగా వారిపై నేరం నిరూపణ కావడంతో గురువారం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వెంకట అపర్ణ పై కేసులో మొదటి ముద్దాయికి ఒక్కో కేసుకూ 13 నెలల చొప్పున జైలుశిక్ష,రూ.2,000/- చొప్పున జరిమానా, అతనికి సహకరించిన మరో ముగ్గురు ముద్దాయిలకు ఒక్కో కేసుకూ ఒక్కొక్కరికీ రూ.2,000/- చొప్పున జరిమానా విధించారన్నారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ ఎపిపి జగదీశ్ తమవాధనలను వినిపించరన్నారు.ఈ కేసులలో విజయవంతమైన ట్రయల్ పూర్తిచేయడానికి సహకరించిన పిఠాపురం సి.ఐ శ్రీనివాసు,గొల్లప్రోలు ఎస్.ఐ రామకృష్ణ, పిఠాపురం రూరల్ ఎస్.ఐ. ఎస్ కె జాన్ బాషా,కోర్టు కానిస్టేబుళ్లు బి శ్యామలరావు, వై లచ్చిబాబు ను ఎస్పీ అభినందించినట్టు ఆయన తెలిపారు.

# పిఠాపురంలో మళ్లీ కత్తిపోట్ల కలకలం

- వరుస దాడులతో ఉలిక్కిపడుతున్న జనం
- రెండు రోజుల క్రితం మహిళపై కత్తిపోట్ల సంఘటన ఇంతలోనే మరో ఘటన జరగడంతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు.
- శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం వద్ద ఘటన





**పిఠాపురం,( మనసులో మాట) డిసెంబరు 12:** కాకినాడ జిల్లా పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ ఆలయం వద్ద భక్తులకు, ట్రావెల్స్ వ్యాన్ డ్రైవర్‌కు మధ్య జరిగిన ఘర్షణలో వ్యాన్ డ్రైవర్‌తోపాటు, ఈ గొడవను అడ్డుకున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దాపురానికి చెందిన వెన్నా విజయ చక్రవర్తి, తన భార్య, కుమారుడితో కలిసి క్షేత్ర సందర్శనకు పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ ఆలయానికి డ్రైవర్‌ను వెంట పెట్టుకుని కారులో శుక్రవారం రాత్రి చేరుకున్నారు. ఆలయం వద్ద అదే సమయంలో తవేరా వ్యాన్ తో కొంత మంది భక్తులతో పిఠాపురానికి చెందిన డ్రైవర్ బచ్చుల శ్రీనివాస్ చేరుకున్నారు. తవేరా వ్యాన్‌కు విజయచక్రవర్తి కుటుంబసభ్యులు వచ్చిన కారు అడ్డుగా ఉంది. కారు ముందరకు తీయాలని తవేరా వ్యాన్ డ్రైవర్ శ్రీనివాస్ కోరాడు. తొందపడవద్దు, ఫ్యామిలీ కారులో నుండి దిగుతున్నాం కదా అని విజయచక్రవర్తి కారు నడుపుతున్న డ్రైవర్ మేడిద సతీష్ సమాధానమిచ్చాడు. దీంతో ఒకరికొకరు వాదోపవాదానలతో ఘర్షణకు దిగారు. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ప్రతి దాడులు చేసుకున్నారు. వ్యాన్ డ్రైవర్ శ్రీనివాస్‌కు పక్కటెముకల కిందభాగానా, గొడవను ఆపేందుకు ప్రయత్నించిన స్థానిక యువకుడు కాలా లక్ష్మీనారాయణకు పొట్టలో, చేతిపైనా తీవ్ర రక్తపు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఇరువురిని పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించారు. అయితే దాడి ఏలా జరిగిందనేది ఎవరిది తప్పు అనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కారు అడ్డం తీయ్యమన్నందుకు కారులో చాకు లాంటి పరికరంతో తమను పొడిచారని క్షతగాత్రులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణలు చెబుతున్నారు. వాస్తవానికి ఘర్షణ ఏలా జరిగింది, వారికి రక్తపు గాయాలు ఏలా అయ్యాయి అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పిఠాపురం ఎస్సై మణికుమార్ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పిఠాపురంలో రెండు రోజులు ముందే ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూ అసిస్టెంట్ గా పని చేసే అల్లం సునీత అనే మహిళా పై రాత్రి సమయంలో కత్తితో ఇద్దరు దండగలు దాడి చేసిన సంఘటన మరవకుండానే మరొక సంఘటన జరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు..

# ఫైవ్ మాన్ కమిటీ కూడా రాద్దా? పవన్ వ్యూహాలు ఊహాతీతం

**పిఠాపురం మనసులో మాట డిసెంబరు 12:** పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ వ్యవహారాలపై అధినేత పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆసక్తికరంగా మారాయి. ఇటీవల కాలంలో గ్రౌండ్ లెవెల్ కార్యకర్తల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్, ఫిర్యాదులు నేపథ్యంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా పవన్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది.

**ఫైవ్ మాన్ కమిటీ రద్దు**

పిఠాపురంలో పవన్ తరుపున ఇన్ ఛార్జ్ పాలన కొనసాగేది అయితే కొన్ని సమీకరణాల మూలంగా ఇన్చార్జిను తొలగించి,జనసేన క్రియాశీలక నాయకులైన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాసు, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, సహా పిఠాపురం మాజీ శాసనసభ్యుడు పెండెం దొరబాబు, చేబ్రోలుకు చెందిన జనసేన నాయకుడు ఓదురి కిషోర్ లు ను కలిపి ఒక కమిటీ గా ఏర్పరిచారు. ఫైవ్ మెన్ కమిటీ ఏర్పాటు చేశారు .అయితే ఇటీవల మంగళగిరి కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గ క్రియాశీలక కార్యకర్తల సమావేశంలో

జనసేన పిఠాపురం
JANASENA PITHAPURAM

పలువురు నాయకులు కార్యకర్తలు ఐదుగురు సభ్యుల కమిటీపై కూడా తీవ్రంగా అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో త్వరలోనే అది కూడా రద్దు చేసి మరల పిఠాపురం కి ఇన్ ఛార్జ్ నియామకం జరుగుతుందన్న వార్త సామాజిక మాధ్యమాలలోనూ జనసేన వర్గాలలోను తీవ్ర చర్చనీయాంశమైంది.

**ఇన్చార్జిగా తాళ్లూరి రామ్ పేరు**

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన తాళ్లూరి రామ్ ని పిఠాపురం ఇన్చార్జిగా నియమిస్తారంటూ పలు వార్తలు వినిపిస్తున్నాయి. పార్టీ సంస్థాగత వ్యవహారాలలో చురుగ్గా పాల్గొంటున్న రామ్ తాళ్లూరి పేరు పిఠాపురం కి ఇన్చార్జిగా పరిశీలనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

పవన్ కళ్యాణ్ పిఠాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇదివరకే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో పార్టీ క్యాడర్ ని క్రమశిక్షణతో సమన్వయంతో ముందుకు నడిపించే సరైన నాయకత్వం కోసం జనసైనికులు ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో రామ్ పేరు వినపడడం పలువురు జనసైనికుల్లో తీవ్ర చర్చలకు దారితీస్తుంది...

**స్థానిక నాయకత్వం కోసం పలువురు కార్యకర్తల ఎదురుచూపులు**

నియోజకవర్గ పరిధిలో అన్ని విషయాలు తెలిసిన స్థానికుడికి బాధ్యతలు అప్పగిస్తే సమర్థవంతంగా పనిచేసేందుకు ప్రజలకు సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని జన సైనికులు, నాయకులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. అయితే పవన్ వ్యూహాలు ఎవరికి అందనవి, పవన్ చర్యలు ఊహాతీతం ఏం జరుగుతుందో వేచి చూడాలి మరి..



## విద్యుత్ కేంద్రం మంజూరుకు స్థల సేకరణ

**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 12.** మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో 132/33 కెవి విద్యుత్తు కేంద్రము మంజూరు కావడంతో స్థల సేకరణ నిమిత్తం శుక్రవారం అధికారులు నాయకులు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సాయిల్ టెస్ట్ చేసిన తర్వాత ముందుకు వెళ్దామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈ వీరభద్రరావు, ఏడిఈ మాలిక్, ఏఈ శ్రీనివాస కిరణ్, కన్స్ట్రక్షన్ డిఈ విజయ్ కుమార్, ఇతర సిబ్బంది వచ్చి రంగంపేట వెళ్లే రోడ్ లోని ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, పైల వెంకన్న, పోతుల బుల్లిదొర, బోల్లిన వేణుగోపాల్, ముంగర విష్ణుమూర్తి, ఇనప కోళ్ల సంజీవయ్య, యాకా పరదేశి నాయుడు, బోగివిల్లి శ్రీనివాస్, పసుమర్తి సుబ్రమణ్యం, ధారా కాటయ్య, నందిపాటి రాంబాబు, కర్రీ సూరిబాబు, ఎలక్ట్రికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 12:** మాజీ శాసనసభ్యుడు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పిఠాపురం నియోజకవర్గ యూ. కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామం లో శుక్రవారం పర్యటించారు. ముఖ్యమంత్రి సహాయనిది (సిఎంఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. రెండు లక్షల రూపాయలు విలువైన మూడు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయం వారి వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తారని రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో వైద్య విధానంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూ.కొత్తపల్లి మండల అధ్యక్షుడు సురడా రాజు,నాయకులు సత్యానంద రెడ్డి , సాన రాంబాబు, మెరుగు భూషణం, సీకోటి నానాజీ, విగ్నేష్, నాగేశ్వరరావు, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాలను పరిశీలించిన పిడి



**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 11..** డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ నాలుగు బృందాలతో 26 గ్రామ సంఘాలలో పుస్తక నిర్వహణ,స్త్రీనిధి,ఉన్నతి అప్పుల రికవరి,అప్పుల చెల్లింపు విదానం పై గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురారి,మల్లేపల్లి, తాళ్లూరు,నీలాద్రిరావుపేట, సూరంపాలెం,కె గోపాలపురం,ఉప్పలపాడు, గ్రామలలో ఉన్నటువంటి గ్రామ సంఘాలకు వెళ్ళి గ్రామ సంఘాలు మరియు స్వయం సహాయక సంఘాల యొక్క స్తితి గతులను పరిశీలించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా నుండి అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిలాని,డిపిఎం లు,ఏపీఎం సన్యాసిరావు, సిసి లు, వివోఎ లు, మహిళలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస నాయుడు వ్యాఖ్యలకు మంత్రి కందుల దుర్గేష్ ఘాటు కౌంటర్

- ఆస్పత్రికి తగ్గ వైద్య సిబ్బంది ఉంటే ప్రజలు రాజమహేంద్రవరం, తణుకు, తాడేపల్లిగూడెం ఎందుకు వెళ్తారు
- ఎన్నికల ముందు హడావిడిగా శంకుస్థాపనలు చేస్తే ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందా?
- గడిచిన ఐదేళ్ల కాలంలో విద్య, వైద్య సేవలు ప్రజల హక్కు అని గుర్తురాలేదా అని మండిపాటు
- హామీలు ఇస్తే సరిపోతుందా ? అమలు చేయాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం
- ప్రజానీకం పూర్తిస్థాయి వైద్య సేవలు పొందలేకపోవడానికి వైసీపీ కారణం కాదా అని నిలదీత
- కూటమి ప్రభుత్వ హయాంలోనే నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం



**నిడదవోలు డిసెంబర్ 11( మనసులో మాట)..** నిడదవోలు 100 పడకల ఆస్పత్రి అప్ గ్రెడేషన్ అంశంపై మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు చేసిన విమర్శలకు మంత్రి కందుల దుర్గేష్ గట్టి సమాధానం ఇచ్చారు. ఆస్పత్రి అప్‌గ్రేడ్ అవ్వాలంటే కేవలం హడావిడి కాదు, పూర్తిస్థాయి ఆర్థిక, పరిపాలన, సిబ్బంది నియామక అనుమతులు తప్పనిసరని స్పష్టం చేశారు. 100 పడకల ఆస్పత్రికి 66 మంది వైద్య సిబ్బంది పోస్టులు అవసరమని, వారి జీతభత్యాలు, ఇతర అంశాలకు కలిపి దాదాపు ఏటా రూ.4.49 కోట్లు ఖర్చు అవుతుందని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్ ... పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియామకం లేకుండా బిల్డింగ్ నిర్మించి ప్రయోజనమేంటి అని ప్రశ్నించారు. శ్రీనివాసులు నాయుడు అన్నట్లుగా వైద్య సిబ్బంది నియామకం జరిగి ఉంటే సంబంధిత వివరాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవంగా 100 పడకల ఆస్పత్రికి తగ్గ వైద్య సిబ్బంది ఉండి ఉంటే ప్రజలు రాజమహేంద్రవరం, తణుకు, తాడేపల్లిగూడెం ఎందుకు వెళ్తారని, ఆ దుస్థితికి కారణం గత ప్రభుత్వం కాదా అని నిలదీశారు. ఇవేవీ తెలియకుండా ప్రభుత్వ ఆస్పత్రి, వైద్య సిబ్బంది, మౌలిక వసతులపై అవగాహన రాహిత్యంతో శ్రీనివాసులు నాయుడు మీడియా ముందుకొచ్చి అవాస్తవాలు చెబితే వాస్తవం అయిపోదని ఆగ్రహించారు. అన్ని అనుమతులతో కూటమి ప్రభుత్వ హయాంలోనే నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం చేసి చూపిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఏమన్నారంటే.. కేవలం ప్రతిపాదనలు పంపిస్తే ఆస్పత్రి అప్ గ్రెడేషన్ అవుతుందా?**

నిడదవోలులో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం 2023-24లో నాబార్డ్ అధికారులు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్) క్రింద రూ.19 కోట్లు మంజూరు చేశారు. ఇందులో నాబార్డ్ రుణంగా రూ.15.23 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.3.73 కోట్లుగా చెల్లించాలన్న నిబంధన ఉంది. మరి రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించాలని, వైద్య సిబ్బందికి అనుమతులు తీసుకోవాలని అంత క్లియర్ గా ఉంటే మీరెందుకు ప్రతిపాదనలు మాత్రమే పెట్టి వదిలేశారు? కేవలం కాగితం మీద అనుమతులు ఉండి, సిబ్బంది నియామకం లేకుండా ఆస్పత్రి అప్ గ్రెడేషన్ అవుతుందా? నాబార్డు నిధులు వస్తాయని నమ్మి, వైద్య సిబ్బంది నియామక అనుమతులు లేకుండా హడావిడిగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ఎన్నికల ముందు అర్ధాంతరంగా ఆపింది మీరు కాదా? మీ హయాంలో నిధులు కాగితాలపైనే ఉన్నాయి.. నిర్మాణాలు పునాదులకే పరిమితమయ్యాయి.. ఇదొక ఎలక్షన్ స్టంట్ గానే ప్రజలు భావించారు కాబట్టే మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. ఈ అంశంలో మమ్మల్ని నిందిస్తే రాజకీయ లబ్ధి కలుగుతుందని విశ్వసిస్తున్నారా? తాను ఆస్పత్రి నిర్మాణాన్ని ఆపానని చెప్పడానికి రుజువులేమిటి? ప్రజలకు పూర్తి వైద్య సేవలు అందకపోవడానికి వైసీపీ అలసత్వం కారణం కాదా? ఎన్నికల ముందే 100 పడకల ఆస్పత్రి నిర్మాణం ఎందుకు గుర్తొచ్చింది? ఐదేళ్లలో చేయలేని పని ఎన్నికల ముందు హడావిడిగా చేస్తే పూర్తవుతుందా? పైగా సమయం సరిపోలేదని తడుముకుంటారా?

**100 పడకల అప్ గ్రెడేషన్ కు పూర్తి అనుమతులు సాధించిన జీవోలు చూపించగలరా?**

నాడు 31.10.2023న జీవో ఎంఎస్ నంబర్ 195, 196లో రాష్ట్రవ్యాప్తంగా రూ.577 కోట్లతో 125 ఆస్పత్రులను అప్ గ్రెడేషన్ చేసేందుకు అనుమతి కోరుతూ, మెడికల్ కాలేజీలు, ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి మంజూరు చేసిన జీవో పత్రాలు మీడియా ముఖంగా చూపిస్తున్నారు.. ఆ పత్రాల్లో నిడదవోలు 100 పడకల ఆస్పత్రి అప్ గ్రెడేషన్ కు సిబ్బంది నియామకంతో సహా పూర్తి అనుమతులు సాధించినట్లైతే చూపించండి.. నాబార్డ్ లోన్ కు ఒప్పుకున్నా కూడా వైద్య సిబ్బందిని నియమాక అనుమతులు లేకపోవడంవల్లే బిల్డింగ్ నిర్మాణం ఆగిన మాట వాస్తవం కాదా? మీరు చేసిన తప్పుకు మేం బలి అవ్వాలా? హామీలు ఇస్తే సరిపోతుందా అమలు చేసే బాధ్యత కూడా ఉండాలి కదా అని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు. 100 పడకల ఆస్పత్రిగా మారితే 66 మంది వైద్య సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంటుంది. 8 పడకల ఆస్పత్రికి వైద్య సిబ్బందిని తేవడానికే కిందామీద పడిన శ్రీనివాసులు నాయుడు కావాల్సిన డాక్టర్లను, వైద్య సిబ్బందిని ఎక్కడి నుండి తెస్తారు? హెచ్ ఆర్ పాలసీ పూర్తి కాకుండా ఏపీవీవీపీలో అనుమతులు రావన్న కనీస జ్ఞానం లేని శ్రీనివాసులు నాయుడు అవగాహన రాహిత్యం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వ చర్యలు:**

100 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ అవ్వాలంటే కావాల్సింది పూర్తి స్థాయి పరిపాలన, ఆర్థిక, సిబ్బంది నియామక అనుమతులని మంత్రి దుర్గేష్ అన్నారు. వాటిని అర్థం చేసుకొని పూర్తి అంచనాలతో కూడిన ప్రతిపాదనలు మళ్లీ ప్రభుత్వానికి పంపించి అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కేవలం బిల్డింగ్ నిర్మాణం ఒక్కటే కాదు, బెడ్ల ఏర్పాటు, హెచ్.ఆర్. ఎక్స్ పెండేచర్ (డాక్టర్లు, సిబ్బంది జీతాలు) సహా పూర్తి స్థాయి అనుమతులు సాధించి తీరుతామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 23 ప్రాజెక్టుల్లో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, ఆసుపత్రుల ఆధునికీకరణ కోసం నాబార్డ్ నుండి రూ.471 కోట్లు రుణం తీసుకునేందుకు అంగీకారం కుదిరిందని, రూ.106 కోట్లు రాష్ట్ర వాటాగా చెల్లించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. నిడదవోలు 100 పడకల ఆస్పత్రి కోసం నాన్-రికరింగ్ క్రింద రూ.19.5 కోట్లు (లోన్), రికరింగ్ క్రింద (జీతాలు, మందుల కోసం) రూ.4.49 కోట్లు రాష్ట్ర వాటా చెల్లించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో సంబంధిత అంశానికి ఆమోదం పొందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రికరింగ్ క్రింద అంటే వైద్య సిబ్బంది జీతభత్యాలు, మందులు తదితరాల క్రింద రూ.4.49 కోట్లు ప్రతి ఏటా జమ అవుతాయి. త్వరలోనే శుభవార్త వస్తుందని ఆశిస్తున్నాం. ఒక రాయి పునాదిగా వేసి బిల్డింగ్ కట్టేశాం, వంద పడకలుగా మార్చేశామని ప్రజలను మభ్య పెట్టడం సరికాదని హితవు పలికారు. నిజంగా మీరు అన్ని అనుమతులు సాధిస్తే మేం మళ్లీ ఆర్థిక అనుమతుల కోసం ఫైనాన్స్ శాఖను

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 13 డిసెంబర్ 2025 పేజీ : 17



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం

**- మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ**

**పలమనేరు డిసెంబర్ 12 ( మనసులో మాట):** అల్లూరి జిల్లా, మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రమాదం చాలా బాధాకరం 9 మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ. అల్లూరి జిల్లా మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 9 మంది మృతి చెందటం శోచనీయం.. మృతి చెందిన వారిలో ఇద్దరూ పలమనేరు నియోజకవర్గంకి చెందిన వారవ్వడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను.

## భద్రాచలం రోడ్డు ప్రమాదం

# చాలా బాధాకరం

- 9మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల మృతి ఘోరం
- విచారం వ్యక్తం చేసిన పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం



పలమనేరు డిసెంబర్ 12 ( మనసులో మాట) : భద్రాచలం నుంచి అన్నవరానికి యాత్రికులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు- మారేడుమిల్లి ఘాట్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ ఘోరమైన ప్రమాదంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన 9 మంది మృత్యువాత పడడమే గాక అందులో పలమనేరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఉండడం చాలా విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో జరుగుతున్న ప్రత్యేక సమావేశాలకు హాజరైన ఆయన ఈ ఘటనపై తక్షణం స్పందించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితుల వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకొని వారికి అవసమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఇక ప్రమాదంలో అసువులు బాసిన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పలమనేరుకు చెందిన శివశంకర్ రెడ్డి, సునంద రెడ్డిలు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించిందని ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన భరోసా నిచ్చారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన

# వైఎస్ఆర్ టీచర్స్ ఉద్యోగ పెన్షనర్స్



**పలమనేరు డిసెంబర్ 12 (మనసులో మాట):** ఉమ్మడి చిత్తూరు జిల్లా వై ఎస్ ఆర్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు సోమచంద్రారెడ్డి, ఉద్యోగ పెన్షనర్ ల జిల్లా అధ్యక్షులు నాగభూషణం, పలమనేరు నియోజకవర్గం వై ఎస్ ఆర్ టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు గోవిందరెడ్డి లు శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వారి నివాసం తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిని శాలువాలతో సన్మానించి పూల బొకేలు అందించారు. ఇటీవల ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరి నియామకాలపై ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.దీంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నేరుగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ......విద్యారంగ సమస్యలు పై నిరంతరం పోరాటాలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు మేలు కలిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మధు వాణీ కళాశాల ల కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి, ఉపన్యాసకులు జయపాల్ రెడ్డి, పుంగనూరు మోహన్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఓటమి ప్రభుత్వ పాలన

# అసమర్థత పాలన

పలమనేరు డిసెంబర్ 12( మనసులో మాట) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అసమర్థతగా ఉందని ఏపీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల, ఏపీ సి సి అమరావతి పరిరక్షణ కమిటీ సభ్యుడు, పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీవీఎం శివ శంకర్ మాట్లాడుతూ...ఏపీలో రైతుల అవస్థలు కనపడవు. గిట్టుబాటు లేక పంటలను తగలబెడుతున్న దృశ్యాలు కనపడవు. కిలో రూపాయి ధర పెట్టే దారుణాలు కనపడవు. తుఫాన్ల ధాటికి సర్వం కొల్పోతే ఆదుకోలేని నిర్లక్ష్యం కనిపించదు. వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల మరణమృదంగం కనిపించదన్నారు. ఫీజు రీయింబర్స్ చెల్లించక విద్యార్థుల కష్టాలు కనిపించవు. ఆరోగ్య శ్రీ ఆపితే రోగుల పడుతున్న రోదన కనపడదన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరిట చేస్తున్న మోసాలు..వేస్తున్న కత్తెరలు కనిపించమన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో కూటమి నిర్లక్ష్యం రాస్తే రామాయణం.. వింటే మహాభారతం. ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కులను, విభజన హామీలను.. మీ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టి,తల ఊపమంటే ఊపే గొర్రెల్లా..కూటమి పార్టీలు మారాయి.కాబట్టే, మోడీ రాష్ట్రంలో కూటమి పాలన భేష్ అనిపిస్తోంది. సమన్వయంతో పని చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. ప్రధాని హోదాలో పనిగట్టుకొని అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రానా.. నిజాలు మరుగున పడవు మోడీ. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానిది అసమర్థ పాలన. ఆర్భాటాలు, హంగామా తప్పా ఆచరణలో హామీల అమలు శూన్యం. అభివృద్ధికి ఆమడ దూరం. రాష్ట్ర ప్రజలపై మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే .. విభజన హామీలను అమలు చేయండి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెంటనే ఇవ్వండి. ఢిల్లీని మించిన రాజధానిగా అమరావతికి నిధులు ఇవ్వండి. అని అన్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుట వైద్యుల యొక్క

# ముఖ్య లక్ష్యం..

**ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు సంకారపు నరసింహులు**

**ధర్మవరం డిసెంబర్ 12 (మనసులో మాట)..** రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించుట వైద్యుల యొక్క ముఖ్య లక్ష్యము అని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు సంకారపు నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయములోని పలు రికార్డులను వారు పరిశీలించారు. హాజరు పట్టిలు కూడా పరిశీలించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓపితోపాటు ఇతర వార్డులను కూడా వారు పరిశీలించారు. తదుపరి స్క్రబ్ టైఫాస్ట్ వ్యాధికి గురి అయ్యి కోరుకుంటున్న శాంతమ్మను వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మీకు నాణ్యమైన వైద్యం అందుతుందని వారు తెలిపారు. తదుపరి శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న సేవలను కొనియాడుతూ భోజనపు పాకెట్లను వారి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్, వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్ ను కలిసిన

# జిల్లా మేదర సంఘం అధ్యక్షులు వెంకటరమణ



**పలమనేరు డిసెంబర్ 12 ( మనసులో మాట) :** కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీటీడీ బోర్డు నెంబర్ నాయి బ్రాహ్మణ శాంతారామ్ ను చిత్తూరు జిల్లా మేదర సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, మేదర సంఘం సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా కలసి శాల్వాతో సన్మానించి వారికి వినతిపత్రం అందజేయడం జరిగినది. విషయం తిరుమలలోని మేదరమెట్ట అను ప్రాంతము పేరును కొనసాగించుటకు వినతి పత్రం అందజేయడం జరిగినది. మా మేదర్లు తిరుమలలో పడమర మడవీధి, ఉత్తర మడవీధి కలిసే చోట వాయువ్య దిశలో మేదర వారు నివసించి స్వామివారికి కైకర్యాలకు కావలసిన గంపలు బుట్టలు తట్టలు సిబ్బిలు గతంలో స్వామివారికి బట్టలో లడ్డు ప్రసాదాలు స్వామివారికి గంపల్లో పూలు సమర్పించేవారు. మొదలగునవి తయారు చేస్తూ స్వామివారి సేవలో పాలుపంచుకున్నారు. స్వామివారికి చలవ పందిలు వేస్తూ జీవనం సాగించి ఉన్నారు. అందువలన ఆ ప్రాంతం నాకు ఈరోజుకు కూడా మేదరమెట్ట అని పిలుస్తారు. ప్రాచుర్యం పొందినది కానీ ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం వారు ముఖ్యమంత్రి వర్యులు వారికి మేదరమెట్ట ఆర్చు సెంటర్ మొల్ల గుంత అను పేర్లు మార్పు కొరకు ప్రతిపాదనము పంపియున్నారని తెలిసింది. కావున ఈ యొక్క విషయంపై తెలుగు రాష్ట్రాల లోని మేదర కులస్తులు అందరూ చాలా బాధపడుతున్నారు. కావున మా యందు దయవుంచి ఆ యొక్క మేదరమెట్ట ప్రాంతాన్ని యధాస్థితి గానే కొనసాగించి మా యొక్క మేదర కులమునకు న్యాయము చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మేదర సంఘం సభ్యులు పలమనేరు టౌన్ మేదర సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాసులు, సెక్రెటరీ కంచం రామచంద్ర,రాష్ట్ర టిడిపి బీసీ మేదర సాధికార సమితి సభ్యుడు వి వెంకటరమణ, పాల్గొనడం జరిగినది.

## యుటిఎఫ్ - ధర్మవరం పట్టణ శాఖ

# నూతన కార్యవర్గం ఎంపిక



**ధర్మవరం డిసెంబర్ 12 (మనసులో మాట)..** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ధర్మవరం పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని ధర్మవరం పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఎంపిక చేయడం జరిగింది. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ రామకృష్ణ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి ఎన్నిక పరిశీలకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు యూటీఎఫ్ పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. పట్టణ శాఖ నూతన గౌరవాధ్యక్షులుగా - కేజీ వి.వి నాగిరెడ్డి. అధ్యక్షులుగా - జింక హరికృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్స్ గా - కె. నాగేంద్రమ్మ , కె. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా - హెచ్ రామాంజనేయులు, కోశాధికారిగా - బి. ఆంజనేయులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా - ఎం. ఆదిశేషు, కార్యదర్శులుగా - పి. రామకృష్ణ, డివి. వెంకట సురేష్, ఎస్. కుళ్ళాయప్ప, ఏ. చంద్రశేఖర్, ఏ. హనుమంతులు, వై.ప్రవల్లిక, జిల్లా కౌన్సిలర్స్ గా ఎం.జానకి, ఏ. లక్ష్మయ్య, పి. సాయి గణేష్, ఎం. రాంప్రసాద్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ వంటి లక్ష్యాలతో ఏర్పాటైన యుటిఎఫ్ నిరంతరం విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రాజీలేని పోరాటాలను చేస్తున్నదని తెలిపారు. ధర్మవరం మున్సిపల్ ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ఎటువంటి పక్షపాతం లేకుండా వారి సమస్యల పరిష్కారం కొరకు కృషిచేస్తామని పునరుద్ఘాటించారు. మున్సిపల్ పాఠశాలల సమస్యలతో పాటు విద్యా రంగ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా, రాష్ట్ర కమిటీ వారు పిలుపునిచ్చే అన్ని రకాల పోరాటాలు, ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఉపాధ్యాయులను కూడా భాగస్వామ్యం అయ్యేలా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కన్వీనర్ బిల్లే రామాంజనేయులు, ఉపాధ్యాయులు షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా


# తీసుకోవాలి..

**మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి**




ధర్మవరం డిసెంబర్ 12 (మనసులో మాట) గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాయి నగర్లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు వైద్యుల చేతులమీదుగా పళ్ళను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతగా పేరు ఇష్టపడని దాత ఇవ్వడం పట్ల వారికి పరోక్షంగా కృతజ్ఞతలను తెలియజేయడం జరిగిందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు నెలవారీగా వైద్య చికిత్సలు పొందుతూ, ప్రసవాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేసుకోవాలని తెలిపారు. దీని ద్వారా ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వర్తిస్తాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రశాంతమైన జీవనముతో పాటు పౌష్టిక ఆహారము తీసుకుంటూ, కుటుంబ సభ్యులు కూడా చేదోడు ఓదుడుగా ఉంటూ గర్భిణీ స్త్రీల పట్ల సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మంజనాత్, సలహాదారు మనోహర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా విద్యార్థుల ప్రభంజనం



S SRAVYA BCAAI 9.48 | S KARISHMA BCAAI 9.45 | S RESHAM BCAAI 9.37 | V CHETHAN BCA 9.42 | A N CHANDANA BCA 9.14 | S MOUNIKA BCA 9.12 | K CHANDANA BCOM 9.41

K TEJASREE BCOM 9.40 | M RAJESH BCOM 9.31 | V THASLEEM BBA 9.38 | T SASIKALA BBA 9.24 | K POOJA BBA 9.23 | K DIVYA B.SC 9.05 | K NAVEEN B.SC 9.02

పలమనేరు డిసెంబర్ 12( మనసులో మాట) : ఎస్వీ యూనివర్సిటీ రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో మదర్ థెరిసా కళాశాల విద్యార్థుల బీసీఏ నందు శ్రావ్య, (9.48) కరిష్మా కౌసర్(9.45) రేషమ్ అఫ్రోచ్ (9.37) చేతన్( 9.42) చందన(9.14) మౌనిక(9.12) బీకాం నందు చందన(9.41) తేజశ్రీ(9.40) రాజేష్(9.31) బి బి ఏ నందు తస్లీమ్(9.38) శశికళ(9.24) పూజ(9.23) బీఎస్సీ నందు దివ్య(9.05) జిఎస్ జిపిఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ గా నిలిచారు. బీసీఏ, బీకాం, బి బి ఏ, బీఎస్సీ, రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ నందు387 డిస్టింక్షన్లు62 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణతలైనారని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూధన రావు తెలిపారు., ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపకులను కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, అభినందించారు.

# రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలి

**- వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు**



**ధర్మవరం డిసెంబర్ 12 (మనసులో మాట)..** రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియాబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు ప్రవీణ్ రాయల్, చైతన్య రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను, డిమాండ్లను వినతిపత్రి రూపంలో ఆర్డిఓ మహేష్కు అందజేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్,స్కాలర్ షిప్ బకాయిలు రూ.7,800 కోట్లు వెంటనే విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు. అందని కారణంగా విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజులు మంజూరు చేయని కారణంగా ఉన్నత విద్యనభ్యసిస్తున్న లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు అని తెలిపారు. కళాశాల యాజమాన్యాలు.సెమిస్టర్ పరీక్షలు,హాల్ టికెట్ ల సమయాల్లో ఫీజుల కోసం యాజమాన్యాల వేధింపులు తట్టుకోలేక పరీక్షలకి హాజరుకాలేని దుస్థితి రాష్ట్రంలో ఉన్నది అని తెలిపారు. ఇంతవరకూ ఫీజుల్ని ప్రభుత్వం చెల్లించలేకపోవడం ఆశాస్పదమన్నారు. రాష్ట్రంలో తల్లిండ్రులు తమ పిల్లల కళాశాల ఫీజుల్ని చెల్లించేందుకు అప్పులు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు. ఫీజుల కోసం విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రభుత్వం వెంటనే తొలగించాలని వైయస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

**13, మంది అరెస్టు.. - 12, ద్విచక్ర వాహనాలు - రూ.38,400 నగదు స్వాధీనం**

**ధర్మవరం డిసెంబర్ 12 (మనసులో మాట)..** మండల పరిధిలోని మాలగుండ్లపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న రాబడిన సమాచారం మేరకు ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం రూరల్ ఎస్సై శ్రీనివాసులు , తమ సిబ్బందితో పేకాట స్థావరంపై మెరుపు దాడులు నిర్వహించి 13 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేయడంతో పాటు రూ 38,400 నగదును, 12,ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.



# 15న బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ

## ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ డా.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ముహూర్తం కుదరింది. ఈనెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు, కార్యదర్శి బి.ఎస్.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాలు విగ్రహాన్ని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ డా.మల్లురవి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు బాలు నివాళిగా పాడుతా తీయగా సినీ సంగీత స్వర నీరాజనం ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, నేపథ్య గాయకులు, బాలు కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. వేడుకలో హాజరు కావాలనుకునే సంగీత ప్రియులు, కళాప్రియులకు ఎంట్రీ పాసుల కోసం ఈనెల 14న సాయంత్రం 3 గంటల నుంచి రవీంద్రభారతిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.





# పెరిగిన చలి తీవ్రత

## ఉత్తరాది నుంచి శీతలగాలుల తాకిడి

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసు-రుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. రెండ్రోజుల పాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## ఐటీ, డిఫెన్స్, ఫార్మా రంగాల్లో

# జర్మనీతో కలిసి పనిచేద్దాం

- సుదీర్ఘకాలంగా స్నేహబంధం
- పెట్టుబడులకు ఇదే సరైన సమయం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

భారతదేశం, జర్మనీ మధ్య సుదీర్ఘకాలంగా స్నేహబంధం కొనసాగుతోందని, రాబోయే రోజుల్లో ఈ బంధం మరింత పటిష్ఠంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రజాభవన్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి జర్మనీ పార్లమెంటు బృందంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ, డిఫెన్స్, ఫార్మా రంగాల్లో జర్మనీతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని, అందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

### మానవ వనరులు - స్కిల్ యూనివర్సిటీ

జర్మనీ ప్రసిద్ధి చెందిన మెటలర్జీ, కార్ల తయారీ రంగంలో ఆ దేశంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ఆసక్తిగా ఉందని భట్టి విక్రమార్క వివరించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులను జర్మనీకి పంపేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీలో జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. తద్వారా తెలంగాణ విద్యార్థులు జర్మన్ భాష నేర్చుకొని, ఆ దేశంలో పనిచేసేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాలపైన కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని వివరించారు.

### సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక దృష్టి : మంత్రి శ్రీధర్ బాబు

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దూరదృష్టితో 'సైబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేశామని, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా రెండు ఫ్లోర్లను సైబర్ సెక్యూరిటీ కోసం కేటాయించామని వివరించారు. జిల్లాల్లోనూ సైబర్ సెక్యూరిటీ బృందాలను ఏర్పాటు చేశామని, ఆర్థిక నేరాలను అరికట్టేందుకు అత్యుత్తమ ఏఐ టూల్స్ వాడుతున్నామని జర్మన్ బృందానికి తెలియజేశారు.

### '2047 విజన్ డాక్యుమెంట్' అద్భుతం

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఆవిష్కరించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్' అద్భుతంగా ఉందని జర్మనీ పార్లమెంటు బృందం ప్రశంసించింది. ప్రతి రంగంలో సాధించాల్సిన లక్ష్యాలను ఇందులో స్పష్టంగా పేర్కొనడం, రాష్ట్ర ప్రగతి పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుందని కొనియాడారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ అంశాల్లో తెలంగాణ నుంచి సహకారం కోరుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే తమ దేశానికి చెందిన బాష్ వంటి కంపెనీలు ఇక్కడ పనిచేస్తున్నాయని, 60 వేల మంది భారతీయ విద్యార్థులు జర్మనీలో చదువుకుంటున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే



- 'ఎమర్జింగ్ టెక్నాలజీస్'పై ఆసక్తికర చర్చ
- స్టాల్స్ కు పోటెత్తిన విద్యార్థులు
- రేపు అగ్రికల్చర్ థీమ్‌తో ముగింపు

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'లో భాగంగా మూడవ రోజైన శుక్రవారం నిర్వహించిన ఓపెన్ డే సందర్శకులతో కిటకిటలాడింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' అనే థీమ్‌తో కొనసాగుతున్న ఈ సదస్సుకు నగరంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు ఆరు వేల మందికి పైగా హాజరు కాగా, వీరిలో ఐదు వేల మంది విద్యార్థులే ఉండటం విశేషం.

### రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్

"రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్" అనే అంశంపై జరిగిన ప్రత్యేక సెషన్ అత్యంత ఆసక్తికరంగా సాగింది. వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలియెన్స్ ప్రాముఖ్యత, వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిళ్లు, సవాళ్లను ఎదుర్కోవడం, ఏఐ, ఎంఎల్ వంటి ఆధునిక సాంకేతికతలకు సిద్ధంగా ఉండటం, యువతలో గ్రోత్-మైండ్‌సెట్ పెంపొందించుకోవడం వంటి కీలక అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సదస్సులో మాజీ ఐఏఎస్, మాజీ చైర్మన్ జి. సత్యనారాయణ, మాస్టెక్ డిజిటల్ చీఫ్ డెలివరీ ఆఫీసర్ జితేంద్ర పుచ్చ, అవికా సీటీఓ శ్రీనివాస్ అత్రేయ, క్యూలిస్ సీఈఓ కిషోర్ ఉప్పలపాటి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్యానెల్ సభ్యులు సమాధానాలిచ్చారు. విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం అందరినీ ఆకట్టుకుంది.

### ఆకట్టుకున్న స్టాల్స్ - సాంస్కృతిక కార్యక్రమాలు

సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. ముఖ్యంగా ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్ స్టాల్స్‌తో పాటు కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రీ, చేర్యాల పెయింటింగ్స్ వంటి సంప్రదాయ కళారూపాల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే సైబర్ క్రైమ్ నిరోధక పరికరాలు, డ్రోన్స్, రోబోలు వంటి 27కు పైగా స్టాల్స్‌ను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

### రేపు రైతుల కోసం

సదస్సు చివరి రోజైన శనివారం (రేపు) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు 'అగ్రికల్చర్, రూరల్ ట్రాన్స్ఫర్మేషన్, ఫార్మర్స్ రైజింగ్' అనే అంశంపై ప్రత్యేక సదస్సు జరుగుతుందని వెల్లడించారు. ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# సీఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

## మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమాచారం



**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

## ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు

## పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్



**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ÷-జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్ రావు

## ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసంపై విచారణ

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**



ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించ నుంది. ఆ తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఉ న్నతన్యాయస్థానం కీలక

# కేబినెట్ హోదాపై హైకోర్టులో విచారణ



**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టులో బిఆర్ఎస్ నేత సవాల్ చేశారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని ఏరోళ్ల శ్రీనివాస్ వివరించారు. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.

# భార్యాభర్తల మధ్య గొడవలు

## మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

**పటాన్‌చెరు,డిసెంబర్ 12 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మామను అల్లుడు కత్తితో పొడిచి చంపడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బీరంగూడ కమాన్ సమీపంలో నివాసముండే చంద్రయ్య (58)ను అల్లుడు రామకృష్ణ కత్తితో పొడిచి హతమార్చాడు. రామకృష్ణకు భార్యకు మధ్య మనస్పర్ధలు రావడంతో గత మూడు నెలలుగా భార్య తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్నది. గురువారం సాయంత్రం చంద్రయ్య ఇంటికి రామకృష్ణ వచ్చి భార్యతో గొడవ పడుతుండగా చంద్రయ్య వారిని వారించాడు. ఆగ్రహానికి గురైన రామకృష్ణ అంతు చూస్తానని ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి చంద్రయ్యను పొడిచి హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగికదాడి

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

హైదరాబాద్ నగరంలోని జేఎన్టీయూలో దారుణం చోటు చేసుకుంది. గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మరీ బాధితురాలిని ప్రొఫెసర్ వంచించాడు. ఉద్యోగం నుంచి తీసేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతూ.. భయపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. చివరకు బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు కీచక ప్రొఫెసర్. వర్క్ ఉందంటూ బాధితురాలిని అర్ధరాత్రి వరకు తనతోనే ఉంచుకున్నాడు ప్రొఫెసర్. దీంతో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో బాధితురాలు ఒంటరిగా ఉంటోంది. అంతేకాకుండా ఆమె ఒంటరితనాన్ని అవకాశంగా మలుచుకుని శారీరకంగా, మానసికంగా ప్రొఫెసర్ మరింతగా వేధింపులకు గురిచేశాడు. తన ఛాంబర్‌లో కూడా బాధితురాలిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. రోజు రోజుకు ప్రొఫెసర్ వేధింపులు అధికమవడంతో బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ఫ్రొఫెసర్ వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించింది. దీంతో నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రముఖ విశ్వ విద్యాలయంలో జరిగిన ఈ ఘటనపై విద్యార్థులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థికి అట్లకాడతో వాతలు

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ఓ చిన్నారిపై ట్యూషన్ టీచర్ దాష్టీకానికి పాల్పడింది. సరిగా చదవడం లేదన్న కారణంగా అట్లకాడతో వాతలు పెట్టడంతో చిన్నారికి గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్‌పేటలోని ఓయూ కాలనీకి చెందిన ఏడేళ్ల బాలుడు ఒకటో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు గురువారం సాయంత్రం స్థానికంగా ఉన్న మానస అనే టీచర్ వద్దకు ట్యూషన్‌కు పంపించారు. అక్కడ సరిగా చదవడం లేదనే కారణంతో టీచర్ మానస ఆ బాలుడి చేతులు, కాళ్లు, ముఖంపై అట్లకాడతో వాతలు పెట్టింది. చిన్నారి శరీరంపై 8 చోట్ల కాలిన గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడిని వైద్య పరీక్షల కోసం గోల్కొండ ఏరియా ఆస్పత్రికి పోలీసులు తరలించారు. గాయాల వల్ల బాలుడు నడవలేకపోతున్నాడు. తమ కుమారుడిపై దాష్టీకానికి పాల్పడిన మానసపై కఠిన చర్యలు తీసుకోవాలని అతడి తల్లిదండ్రులు కోరారు.

# పంచాయతీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

- 44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ
- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాంది
- ఫలితాలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**



పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదు-రయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

## త్వరలోనే కేసీఆర్‌తో అఖిలేష్ భేటీ

### ఎస్పీ స్ఫూర్తితో ముందుకు సాగుతాం
### ప్రజల పక్షాన నిలబడితే విజయం తథ్యం
### అఖిలేష్ విజయ ప్రస్థానమే మాకు ఆదర్శం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**

ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ త్వరలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమావేశం కానున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈసారి హైదరాబాద్ వచ్చిన అఖిలేష్ యాదవ్‌కు తామే స్వయంగా వెళ్లి స్వాగతం పలుకుతామని చెప్పగా, ఆయనే స్పందిస్తూ తానే స్వయంగా వచ్చి కలుస్తానని, పలు అంశాలపై చర్చిస్తానని చెప్పినట్లు బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు. శు క్రవారం హైదరాబాద్‌లో అఖిలేష్ యాదవ్‌ను కేటీఆర్, పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు. తమతో సమయం గడిపినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్పీ ప్రస్థానమే ఆదర్శం ఒకప్పుడు శాసనసభలో అధికారం కోల్పోయి, పార్లమెంట్‌లో తక్కువ సీట్లు సాధించినప్పటికీ అఖిలేష్ యాదవ్ నిరాశ చెందలేదని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడ్డారని బీఆర్ఎస్ నేతలు గుర్తుచేశారు. ఆ పోరాట ఫలితమే నేడు సమాజ్‌వాదీ పార్టీ 37 మంది ఎంపీలను గెలిపించుకొని దేశంలోనే మూడవ అతిపెద్ద పార్టీగా అవతరించిందని కొనియాడారు. అఖిలేష్ యాదవ్, ఆయన పార్టీ స్ఫూర్తితో తమ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కూడా భవిష్యత్తులో ఉత్సాహంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. సమాజ్‌వాదీ పార్టీ మాదిరిగానే తాము కూడా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, నిత్యం ప్రజల వెంటే ఉంటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల వెంట నిలబడి, వారి ఆశీర్వాదాలను మరోసారి తప్పకుండా పొందుతామని, మళ్లీ పూర్వ వైభవం సాధిస్తామనే ధీమాను బీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేశారు.

# ఎప్పటికైనా ముఖ్యమంత్రిని అవుతా

- తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా
- బీఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్



**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఎర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉ ందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉ ండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.

## అమలు కాని హామీలు

**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**

హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణ గుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు. పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం తక్కువ బ్జడెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎ?సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

# గ్రామాల అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తా

- నూతన సర్పంచులకు ప్రాధాన్యత
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- పార్టీలకతీతంగా పనిచేయాలని సూచన



**నల్లగొండ, డిసెంబర్ 12 (మనసులో మాట):**

నల్లగొండ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తానని, ఇందుకు ఎన్ని నిధులైనా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మండలాల్లో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు శుక్రవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్)లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

### పార్టీలకతీతంగా అభివృద్ధి

ఈ సందర్భంగా నూతన సర్పంచులను మంత్రి సాదరంగా ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికీ శాశ్వతం కావని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత గ్రామాల అభివృద్ధిపైనే దృష్టి పెట్టాలని హితవు పలికారు. పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుపోతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా, ఎంత పెద్ద కష్టం వచ్చినా అధైర్యపడకుండా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు.

### ప్రజల్లోనే నా సంతోషం

తాను కుమారుడిని కోల్పోయిన బాధను పేద ప్రజలకు సాయం చేస్తూ మర్చిపోతున్నానని, వారిలో తన కొడుకును చూసుకుంటున్నానని మంత్రి భావోద్వేగంతో అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతోషం తనకు మరెక్కడా లేదని, నల్లగొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సూరారం సర్పంచ్ గుండె జానమ్మ, ఉప సర్పంచ్ పెండెం అరుణ రామకృష్ణ, తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం సర్పంచ్ ఊట్కూరి వాణి సురేందర్ రెడ్డి, నల్లగొండ మండలం చెన్నుగూడెం సర్పంచ్ మర్రి సతీష్ యాదవ్, బుద్ధారం సర్పంచ్ తుక్కాని వెంకట్ రెడ్డి, చందన పెల్లి సర్పంచ్ పెద్ది లక్ష్మమ్మ గోవర్ధన్, నర్సింగ్ బట్ల సర్పంచ్ జకిర తాజుద్దీన్, వెలుగు పల్లి సర్పంచ్ పోతేపాక వినోద్, కాంచనపల్లి సర్పంచ్ ముప్పిడి మహేశ్వరి, తొర్రగల్ సర్పంచ్ చిర్రబోయిన యాదయ్య, దొనకల్ సర్పంచ్ కొత్తపల్లి సునీత తదితర నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. వీరిని మంత్రి పేరుపేరునా అభినందించారు.

# మేడారం జాతరకు శాశ్వత ఏర్పాట్లు

**పనుల్లో వేగం పెంచండి - వందేళ్ల భవిష్యత్ దార్శనికతతో నిర్మాణాలు**

**మంత్రులు పొంగులేటి, సీతక్క**



**మేడారం/హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర జనవరి నెలలో జరగనున్న నేపథ్యంలో, ఈసారి భక్తుల కోసం శాశ్వత ప్రాతిపదికన విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ఎస్. శ్రీనివాస రాజుతో కలిసి మేడారంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు.

### క్షేత్రస్థాయి పరిశీలన - అధికారులకు ఆదేశాలు

మంత్రుల బృందం తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ పనులను క్షుణ్ణంగా పరిశీలించింది. ఆలయ ప్రాంగణంలో పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలు, ఫ్లోరింగ్ పనులు, రాతి స్తంభాల స్థాపన పనులతో పాటు జంపన్న వాగు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, పనుల్లో వేగం పెంచి జాతర సమయానికి త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సంబంధిత అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు.

### కోటి మందికి పైగా భక్తులు

అంతకుముందు మంత్రులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు మరో వందేళ్ల వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా శాశ్వత నిర్మాణాలను చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ మహా జాతరకు గిరిజనులు, గిరిజనేతరులు కలిపి దాదాపు కోటి మందికి పైగా హాజరయ్యే అవకాశముందని అంచనా వేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని మేడారం చుట్టూ 50 కిలోమీటర్ల పరిధిలో భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రాంగణాన్ని మహాద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ఆలయ పూజారులు, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# శివ్ రాజ్ మృతి దేశానికి తీరని లోటు

**విలువల రాజకీయాలకు నిలువుటద్దం**

**ఆయన సేవలు చిరస్మరణీయం**

**సీఎం రేవంత్ రెడ్డి సంతాపం**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**





కేంద్ర మాజీ మంత్రి, లోక్ సభ మాజీ స్పీకర్ శివ్ రాజ్ పాటిల్ మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నైతిక విలువలు, హుందాతనంతో రాజకీయాలు నెరిపిన ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన శివ్ రాజ్ పాటిల్ మృతి వార్త తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివ్ రాజ్ పాటిల్ రాజకీయ ప్రస్థానాన్ని సీఎం గుర్తుచేసుకున్నారు. ఒక సామాన్య స్థానిక సంస్థల ప్రతినిధిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఏడు సార్లు పార్లమెంటు సభ్యుడిగా (ఎంపీ), లోక్ సభ స్పీకర్‌గా, కేంద్ర హోం శాఖ మంత్రిగా, పంజాబ్ గవర్నర్‌గా ఆయన దేశానికి అందించిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. రాజకీయాల్లో హుందాతనానికి మారుపేరుగా నిలిచిన శివ్ రాజ్ పాటిల్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం ఆకాంక్షించారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

### స్పీకర్ గడ్డం ప్రసాద్ సంతాపం

లోక్ సభ మాజీ స్పీకర్, కేంద్ర మాజీ మంత్రి, పంజాబ్ మాజీ గవర్నర్ శివ్ రాజ్ పాటిల్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన శివరాజ్ పాటిల్ మరణం విచారకరమని స్పీకర్ పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం శివరాజ్ పాటిల్ రాజకీయ జీవితాన్ని స్పీకర్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మహారాష్ట్రలోని లాతూరు నుంచి రెండు సార్లు శాసనసభ్యునిగా, ఏడు సార్లు పార్లమెంట్ సభ్యులుగా ఆయన ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. అలాగే మహారాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా, 10వ లోక్ సభ స్పీకర్‌గా ఆయన అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. శివరాజ్ పాటిల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శాతవాహన వర్సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాలి



- సీఎంను కోరనున్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు..
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వీసీకి మంత్రి పొన్నం సూచన

**హుస్నాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ఉత్తర తెలంగాణలో చారిత్రాత్మక కరీంనగర్ జిల్లాలో ఉన్న శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరనున్నట్లు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులందరం కలిసి ఈ మేరకు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తామని స్పష్టం చేశారు.

### విద్యారంగానికి సర్కార్ ప్రాధాన్యత

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి గుర్తుచేశారు. ఇందులో భాగంగానే ఇటీవలే ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ప్రస్తావించారు. అదే స్ఫూర్తితో శాతవాహన వర్సిటీని కూడా అభివృద్ధి బాటలో నడిపించాల్సిన అవసరం ఉందన్నారు.

### వెంటనే ప్రతిపాదనలు పంపండి

భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తక్షణమే రూ.100 కోట్ల విలువైన పనులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని వైస్ చాన్సలర్‌కు సూచనలు చేసినట్లు మంత్రి తెలిపారు. అధికారులు సిద్ధం చేసిన ఆ ప్రతిపాదనలను తాము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు విడుదలయ్యేలా గట్టిగా కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# ఈశ్వర చారి కుటుంబానికి అండగా ఉంటాం

**రూ.5 లక్షల ఆర్థిక సాయం**

**మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్**



**జగద్గిరిగుట్ట, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బీసీ బిడ్డ ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది. శుక్రవారం జగద్గిరిగుట్టలోని బాధితుడి నివాసానికి వెళ్లిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఈశ్వర చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

### రూ.5 లక్షల అందజేత

ప్రభుత్వ హామీ ఈ సందర్భంగా ఈశ్వర చారి కుటుంబానికి తక్షణ సాయంగా రూ.5 లక్షల పరిహారాన్ని పీసీసీ చీఫ్, మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, వారిని ఆదుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. కష్టకాలంలో అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కాంగ్రెస్ సీనియర్ నేత వినయ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్రి అనిల్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# సీఎం రేవంత్ తో అఖిలేష్ యాదవ్ భేటీ

**జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వక మీటింగ్**

**తాజా రాజకీయాలపై చర్చ**



**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ శుక్రవారం భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న సీఎం నివాసానికి వెళ్లిన అఖిలేష్ యాదవ్, రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు.

### సంక్షేమ పథకాలపై ఆరా

ఈ సమావేశంలో ప్రధానంగా దేశంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించినట్లు తెలిసింది. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి అఖిలేష్ యాదవ్‌కు వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న గ్యారంటీ పథకాలు, పాలనా విధానాల గురించి అఖిలేష్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో అఖిలేష్ యాదవ్‌తో పాటు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ సీనియర్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెండు వేర్వేరు రాష్ట్రాల కీలక నేతల కలయిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది.

# కళాశాలల్లో 'మిడ్ డే మిల్స్' అమలు చేయాలి

**ఉత్తీర్ణత పెంచేందుకు భోజన పథకం అవసరం**

**కాచిగూడ కాలేజీ సందర్శనలో ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**



రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అంబర్ పేట నియోజకవర్గ పరిధిలోని కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె సందర్శించారు.

### విద్యార్థుల సమస్యలపై ఆరా

కళాశాలలోని విద్యార్థులతో ముచ్చటించిన కవిత, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులను కళాశాలకు రప్పించడంలో, వారికి పాఠాలు బోధించడంలో అధ్యాపకులు ఎంతో బాధ్యతగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. అయితే, విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచాలంటే వారికి కడుపు నిండా భోజనం ఉండాలని, అందుకే జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### అధ్వానంగా భవనాలు.. నూతన నిర్మాణాలు చేపట్టాలి

కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడి దాదాపు 60 సంవత్సరాలు గడుస్తున్నా, నామమాత్రపు మరమ్మతులు చేయడం తప్ప భవనానికి కనీసం రంగులు కూడా వేయకపోవడం దురదృష్టకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే ప్రాంగణంలో ప్రైమరీ స్కూల్, ప్రైమరీ స్కూల్ బాలికల హాస్టల్, హై స్కూల్, జూనియర్ కాలేజీలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా అక్కడ నూతన భవనాలను నిర్మించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గురుకులంలో 'వాయిస్ ఫర్ గర్ల్స్'

**శిక్షణతో బాలికల్లో ఆత్మవిశ్వాసం**

**నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యం**

**ప్రిన్సిపాల్ దేవసేన**



**నారాయణపేట, డిసెంబర్ 12 (మనసులో మా):**

నారాయణపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్/జూనియర్ కాలేజ్)లో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా 'వాయిస్ ఫర్ గర్ల్స్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దేవసేన తెలిపారు. గురువారం ఆమె ఈ కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ, బాలికల భవిష్యత్తుకు, వారి వ్యక్తిత్వ వికాసానికి ఈ శిబిరం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. మూడు దశల్లో ప్రత్యేక అవగాహన ఈ కార్యక్రమాన్ని ప్రధానంగా పరిచయ్, దిశ, సఖీపీర్ అనే మూడు విభాగాలుగా విభజించి నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. మొదటిదైన 'పరిచయ్' విభాగంలో విద్యార్థులు పదో తరగతి పూర్తయిన తర్వాత తమ భవిష్యత్ లక్ష్యాలను (గోల్స్) ఎలా ఎంచుకోవాలి, వాటిని సాధించడంలో ఎలా దృష్టి పెట్టాలి అనే అంశాలపై అవగాహన కల్పిస్తారు. రెండవదైన 'దిశ' విభాగంలో విద్య, భవిష్యత్ ప్రణాళిక, శారీరక మార్పులు, లైంగిక అవగాహన, పోషకాహారం, మానసిక ఆరోగ్యం వంటి వివిధ జీవన నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పిస్తారు. నాయకత్వ లక్షణాలకు నాంది మూడవ విభాగం 'సఖీపీర్' ద్వారా విద్యార్థినులలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తారు. ఇందులో శిక్షణ పొందిన విద్యార్థులు ఒక నాయకురాలిగా మారి, తాము నేర్చుకున్న విషయాలను ఇతర తరగతుల విద్యార్థులకు వివరిస్తూ వారిలో చైతన్యం నింపుతారు. మొత్తం 10 రోజుల పాటు కొనసాగే ఈ 'వాయిస్ ఫర్ గర్ల్స్' కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, సమాజంలో సమస్యలను ఎదుర్కొని ధైర్యంగా నిలబడే స్ఫూర్తిని వారికి కలిగిస్తుందని ప్రిన్సిపాల్ దేవసేన తెలిపారు.

# జీహెచ్ఎంసీ వార్డుల డిలిమిటేషన్ పై రేపటి వరకు ఫిర్యాదుల స్వీకరణ

**సెలవు దినాలైనా అభ్యంతరాలు స్వీకరిస్తాం**

**ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారుల ఏర్పాట్లు**




**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

జీహెచ్ఎంసీ పరిధిలో జరుగుతున్న వార్డుల పునర్విభజన (డిలిమిటేషన్) ప్రక్రియపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 13, 14 తేదీలు (రెండవ శనివారం, ఆదివారం) సెలవు దినాలు అయినప్పటికీ, ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం యథాతథంగా కొనసాగుతుందని జీహెచ్ఎంసీ అధికారికంగా ప్రకటించింది. ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు వార్డుల విభజనపై ప్రజలకు ఎలాంటి సందేహాలు, అభ్యంతరాలు ఉన్నా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ రెండు రోజుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, తమ సూచనలు, సలహాలు మరియు అభ్యంతరాలను సమర్పించుకునే వెసులుబాటు కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది. కార్యాలయాలకు సాధారణ సెలవులు ఉన్నప్పటికీ, డిలిమిటేషన్ ఫిర్యాదుల స్వీకరణ విభాగం మాత్రం పనిచేస్తుందని స్పష్టం చేసింది.

# పైపులైన్ లీకేజీ

**నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం**

**రుద్రారం వద్ద మంజీరా ఫేజ్-2 మెయిన్‌కు గండి**

**నేటి మధ్యాహ్నం వరకు మరమ్మతులు**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

హైదరాబాద్ మహా నగరానికి తాగునీటిని సరఫరా చేసే కీలకమైన మంజీరా ఫేజ్-2 పైపులైన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. సంగారెడ్డి జిల్లా రుద్రారం వద్ద 1500 ఎంఎం దయా పీఎస్సీ పంపింగ్ మెయిన్‌కు గండి పడటంతో నీటి వృధా జరుగుతోంది. ఈ కారణంగా నగరంలోని పలు ప్రాంతాలకు శుక్రవారం తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు లీకేజీ విషయం తెలిసిన వెంటనే జలమండలి అధికారులు అప్రమత్తమయ్యారు. ఘటనా స్థలానికి చేరుకొని అత్యవసర మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ పనులను రేపు (శుక్రవారం) మధ్యాహ్నం వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే నీటి సరఫరాను యథావిధిగా పునరుద్ధరిస్తామని అధికారులు వెల్లడించారు. సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు ఈ లీకేజీ కారణంగా జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం.6, 9, 17, 22 పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగనుంది. ముఖ్యంగా బీరంగూడ, అమీన్‌పూర్, మియాపూర్, దీప్తి శ్రీ నగర్, కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డ్, నిజాంపేట్, హైదర్ నగర్, మూసాపేట్, ఎర్రగడ్డ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని, వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని, అసౌకర్యానికి చింతిస్తున్నామని అధికారులు తెలిపారు.

# ఆకట్టుకున్న హస్తకళల ప్రదర్శన

**సీజీఓ టవర్స్ లో ముగిసిన 'క్రాఫ్ట్ మేళా'**

**జౌళి శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు సందడి**

**తెలంగాణ కళారీతులకు విశేష ఆదరణ**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

హైదరాబాద్‌లోని కవాడిగూడ సీజీఓ టవర్స్‌లో కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖకు చెందిన డెవలప్‌మెంట్ కమిషనర్ (హస్తకళలు), హస్తకళల సేవా కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల హస్తకళల ప్రదర్శన, విక్రయ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా డిసెంబర్ 8 నుంచి 14 వరకు జరుగుతున్న హస్తకళల వారోత్సవాల్లో భాగంగా, డిసెంబర్ 11, 12 తేదీల్లో సీజీఓ టవర్స్ ప్రాంగణంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలు, జీఐ ట్యాగ్ గుర్తింపు పొందిన కళాకారులు సహా నైపుణ్యం కలిగిన అనేకమంది చేతివృత్తుల వారు తమ కళాఖండాలను ఇక్కడ ప్రదర్శించారు. ముఖ్యంగా హైదరాబాద్ లక్క గాజులు, చెరియాల్ పెయింటింగ్, మాస్క్ తయారీ, నిర్మల్ పెయింటింగ్, జరీ, జర్దోజీ ఎంబ్రాయిడరీ, ముత్యాల ఆభరణాలు, మండల పెయింటింగ్, టెర్రకోట, కుండలు, డ్రై ఫ్లవర్ క్రాఫ్ట్, వుడ్ టర్నింగ్, లక్కర్‌వేర్ వంటి తెలంగాణ సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి.

# భవిత కేంద్రంలో అత్యాధునిక 'ఏఐ' ల్యాబ్

- **దివ్యాంగ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధే లక్ష్యం**
- **కలెక్టర్ రాజర్షి షా**



**అదిలాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ప్రత్యేక అవసరాలు గల పిల్లల నైపుణ్యాభివృద్ధికి, వారిలోని ప్రతిభను వెలికి తీయడానికి కృత్రిమ మేధ ఆధారిత బోధన ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఏర్పాటు చేసిన అత్యాధునిక ఏఐ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు.

**సాంకేతికతతో అభ్యాస సామర్థ్యాల పెంపు**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఐ ల్యాబ్ అందుబాటులోకి రావడంతో పిల్లల కమ్యూనికేషన్, అభ్యాస నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రెస్టిల్, కోబో టాబ్లెట్, ఆర్బీడీ 2.0 సెల్, డిజిటల్ స్పీచ్ ట్రైనర్, గ్రూప్ హియరింగ్ కిట్స్, ఏఏసీ కిట్స్, డిజిటల్ స్పీచ్ థెరపీ పరికరాలు, ఇతర సహాయక సాఫ్ట్‌వేర్‌లు పిల్లల సామర్థ్యాలను పెంచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆధునిక సాంకేతిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**వికాసం స్కూల్ - వైద్య సూచనలు**

పిల్లల ఉన్నత విద్య కోసం ఉట్నూర్‌లోని వికాసం పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధుల సమీకరణతో పాటు, బోధన సిబ్బంది నియామకం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని చెప్పారు. పెన్షన్, ఇతర సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, జిల్లా యంత్రాంగం ద్వారా తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పుట్టబోయే పిల్లల్లో లోపాలను నివారించేందుకు ప్రతి గర్భిణీ తప్పనిసరిగా టిఫా స్కానింగ్ చేయించుకోవాలని, దీనిపై వైద్య ఆరోగ్యశాఖ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేశ్వర్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, కోఆర్డినేటర్ తిరుపతి, రిసోర్స్ పర్సన్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజీతో సమస్యలు పరిష్కరించుకోండి

**కోర్టుల చుట్టూ తిరగవద్దు - ఈ నెల 21న జాతీయ మెగా లోక్ అదాలత్**

**పోస్టర్లు ఆవిష్కరించిన వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**



**హన్మకొండ, డిసెంబర్ 12 (మనసులో మాట):**

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడమే ఉత్తమమని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఈ నెల 21వ తేదీన (ఆదివారం) జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌పై అవగాహన కల్పిస్తూ వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను శుక్రవారం సీపీ ఆవిష్కరించారు.

**రాజీయే రాజమార్గం**

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. చిన్న చిన్న గొడవలతో కక్షలు పెంచుకొని, కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని హితవు పలికారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ కల్పించిన ఈ లోక్ అదాలత్ అవకాశాన్ని వినియోగించుకుంటే బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీ మార్గమే రాజమార్గమని, దీనివల్ల ఇరువురి మధ్య సత్సంబంధాలు ఉంటాయని పేర్కొన్నారు.

**పరిష్కరించుకోదగిన కేసులు ఇవే..**

రాజీ పడదగిన వివిధ రకాల కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని సీపీ తెలిపారు. ముఖ్యంగా క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన గొడవలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం ఉందని వివరించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది ఇప్పటికే రాజీ పడదగిన కేసులను గుర్తిస్తున్నారని తెలిపారు. ఆయా కేసుల్లోని ఇరువర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, వారు రాజీ పడేలా అవగాహన కల్పిస్తారని చెప్పారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏఎస్పీ శుభం, ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్లు రమేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# 'స్వచ్ఛ ఏవం హరిత' రేటింగ్‌కు జిల్లా నుంచి 8 పాఠశాలలు

**హెచ్ఎంలను అభినందించిన కలెక్టర్ పమేలా సత్పతి**

**విటమిన్ గార్డెన్స్ ఏర్పాటుకు ఆదేశం**

**కరీంనగర్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

'స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ' రేటింగ్‌లో కరీంనగర్ జిల్లా సత్తా చాటింది. జిల్లా నుంచి 8 ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా పాఠశాలలు కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ ఎంపికయ్యేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ రేటింగ్ కోసం నిర్దేశించిన 6 కాంపోనెంట్లను (అంశాలను) పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసి, ప్రతి విభాగంలోనూ నూరు శాతం మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం కోసం విటమిన్ గార్డెన్లను (కిచెన్ గార్డెన్స్) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు.

**ఎంపికైన పాఠశాలలు ఇవే..**

గ్రామీణ, పట్టణ విభాగాల్లో జిల్లా నుంచి మొత్తం 8 పాఠశాలలు ఎంపికయ్యాయి. చిగురుమామిడి మండలం ఎంపీయూపీఎస్ కొండాపూర్, తిమ్మాపూర్ మండలం ఎంపీయూపీఎస్ ఇస్లాంనగర్ (ఉర్దూ మీడియం), గంగాధర మండలం ఎంపీయూపీఎస్ కాసారం, అదే మండలం జెడ్పీహెచ్ఎస్ ఒడ్యారం, మనకొండూర్ మండలం జెడ్పీహెచ్ఎస్ పచ్చునూర్, జెడ్పీహెచ్ఎస్ అన్నారం, జమ్మికుంట మండలం పీఎంశ్రీ ఎంపీయూపీఎస్ ధర్మారం, కరీంనగర్ పట్టణంలోని జీహెచ్ఎస్ కుమ్మర్వాడి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి.

## అండర్-11 నేషనల్స్‌లో
# తెలంగాణ సత్తా

**సైనా శర్మకు రన్నరప్ టైటిల్**

**డబుల్స్ లో రేయాంశ్-అవ్యయ్ జంటకు కాంస్య పతకం**

**క్రీడాకారులపై కోచ్‌ల ప్రశంసలు**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

జాతీయ స్థాయిలో జరిగిన అండర్-11 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షట్లర్లు అద్భుత ప్రతిభ కనబరిచారు. తమ ఆటతీరుతో అందరినీ ఆకట్టుకుని పతకాలను సాధించారు. ముఖ్యంగా గర్ల్స్ సింగిల్స్ విభాగంలో ప్రతిభావంతురాలు సైనా శర్మ మెరిసి రన్నరప్‌గా నిలిచారు. టోర్నీ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన సైనా, ఫైనల్ మ్యాచ్‌లోనూ తనదైన శైలిలో బలమైన పోరాటం చేసింది. అయితే తుది పోరులో స్వల్ప తేడాతో ఓటమి పాలై రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. టోర్నమెంట్ ఆసాంతం ఆమె ప్రదర్శన ప్రేక్షకులను, నిర్వాహకులను విశేషంగా ఆకట్టుకుంది.

**డబుల్స్‌లో కాంస్య పతకం**

మరోవైపు బాయ్స్ డబుల్స్ అండర్-11 విభాగంలోనూ తెలంగాణ కుర్రాళ్లు సత్తా చాటారు. రేయాంశ్ బనాలా, అవ్యయ్ భీమవరపు జంట సమర్థవంతమైన ప్రదర్శనతో కాంస్య పతకాన్ని (బ్రాంజ్ మెడల్) కైవసం చేసుకుంది. మ్యాచ్‌లోని కీలక సందర్భాల్లో ఇద్దరూ చూపిన సమన్వయం, చాకచక్యం వారిని పతకం దిశగా నడిపించింది. జాతీయ వేదికపై చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ చూపడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**భవిష్యత్ ఆశాకిరణాలు**

ఈ ముగ్గురు చిన్నారుల విజయం పట్ల భాస్కర్ బాబు బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్‌లు భాస్కర్ బాబు, గోవర్ధన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయస్సులోనే జాతీయ వేదికపై ఇలాంటి విజయాలు సాధించడం ఎంతో ప్రోత్సాహకరమని, భవిష్యత్తులో వీరు మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సైనా శర్మ, రేయాంశ్, అవ్యయ్ విజయాల పట్ల వారి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు ఆనందంలో మునిగిపోయారు.

# బంగారు భవిష్యత్తుకు బాటలు

- **నేడే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష**
- **తడబాటు వద్దు.. లక్ష్యమే ముద్దు: విద్యార్థులకు హెచ్ఎం ఇల్లూరి క్రాంతి కుమార్ సూచనలు**

**కొడంగల్, డిసెంబర్ 13 (మనసులో మాట):**

గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆశల సౌధాలు, వారి బంగారు భవిష్యత్తుకు వేదికలైన జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాలకు నేడు (శనివారం) దేశవ్యాప్తంగా పరీక్ష జరగనుంది. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ పరీక్ష కొనసాగుతుంది. ఈ సందర్భంగా కొడంగల్ మండలం హుస్సేన్ పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతి కుమార్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్ష రాసే సమయంలో తడబాటు వద్దని, లక్ష్యం మీదే దృష్టి పెట్టాలని, ప్రశాంతంగా పరీక్ష రాస్తే నవోదయలో సీటు సాధించడం సులువని ఆయన తెలిపారు.

**గ్రామీణ విద్యార్థులకు వరం**

ఆర్థిక, సామాజిక కారణాలతో వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే నవోదయ లక్ష్యమని క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఇందులో సీటు సాధిస్తే 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య, వసతితో పాటు ఒత్తిడి లేని చదువులు, క్రీడలు, మానసిక ఉల్లాసానికి పెద్దపీట వేస్తారని తెలిపారు. ఇక్కడ చదివిన ఎందరో విద్యార్థులు డాక్టర్లు, పోలీస్ ఆఫీసర్లు, సాంకేతిక నిపుణులుగా స్థిరపడ్డారని గుర్తుచేశారు. ఒక్కో విద్యాలయంలో ఉండే 80 సీట్లలో 75 శాతం సీట్లు గ్రామీణ విద్యార్థులకే కేటాయించడం గొప్ప అవకాశమని ఆయన వివరించారు.

**పరీక్షా విధానం - మెలకువలు**

ప్రవేశ పరీక్ష మొత్తం 100 మార్కులకు గాను 80 ప్రశ్నలతో రెండు గంటల పాటు జరుగుతుందని హెచ్ఎం వివరించారు. ఇందులో మూడు విభాగాలు ఉంటాయని, మేధాశక్తి (మెంటల్ ఎబిలిటీ) విభాగంలో 40 ప్రశ్నలకు 50 మార్కులు, గణితంలో




20 ప్రశ్నలకు 25 మార్కులు, భాషా నైపుణ్యంలో 20 ప్రశ్నలకు 25 మార్కులు ఉంటాయని తెలిపారు. ఒక్కో ప్రశ్నకు 1.25 మార్కులు కేటాయించారని, నెగిటివ్ మార్కులు ఉండవని స్పష్టం చేశారు. మేధాశక్తి విభాగంలో బొమ్మల రూపంలో ఉండే ప్రశ్నలకు సమయస్ఫూర్తితో సమాధానం ఇవ్వడం ద్వారా సులభంగా 45 మార్కుల వరకు సాధించవచ్చని సూచించారు.

**గణితమే కీలకం.. ఓఎంఆర్‌లో జాగ్రత్తలు**

నవోదయ సీటు సాధించడంలో గణిత విభాగం అత్యంత కీలకమని క్రాంతి కుమార్ తెలిపారు. 5వ తరగతి స్థాయిలోని అన్ని చాప్టర్ల నుంచి ప్రశ్నలు వస్తాయని, ఇందులో ఎక్కువ మార్కులు సాధించిన వారికి సీటు వచ్చే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. అలాగే భాషా విభాగంలో ఇచ్చే పాసేజ్‌లను నిశితంగా గమనించి సమాధానాలు గుర్తించాలన్నారు. పరీక్ష రాసేవారంతా చిన్నపిల్లలు కావడంతో ఓఎంఆర్ షీట్లలో సమాధానాలు గుర్తించేటప్పుడు తడబడే అవకాశం ఉందని, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను మాత్రమే వాడాలని సూచించారు. ఏదైనా ప్రశ్నకు సమాధానం తెలియకపోతే సమయం వృథా చేయకుండా తర్వాతి ప్రశ్నకు వెళ్లాలని, చివరలో మిగిలిన వాటిని పూర్తి చేయాలని సలహా ఇచ్చారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, హాల్ టికెట్, ప్యాడ్ మర్చిపోవద్దని ఆయన సూచించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ సత్తా

- ఉనికి కాపాడుకున్న బీఆర్ఎస్
- వాడిన కమలం
- రెపరెపలాడని ఎర్రజెండాలు
- ఏకగ్రీవాల్లోనూ హస్తానిదే జోరు






**ఖమ్మం, డిసెంబర్ 12 (మనసులో మాట):**

తొలి దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటూ హస్తం పార్టీ హవా కొనసాగించింది. ఇదే సమయంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కొన్ని స్థానాల్లో గెలుపొంది తన ఉనికిని కాపాడుకోగలిగింది. ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న ఖమ్మం జిల్లాలో ఈసారి ఎర్రజెండాల ప్రభావం పెద్దగా కనిపించలేదు. ఇక రేపు తెలంగాణలో తామే అధికారంలోకి రాబోతున్నామని చెప్పుకునే భారతీయ జనతా పార్టీ గుర్తు 'కమలం' జిల్లాలో పూర్తిగా వాడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల తరహాలో పోటాపోటీగా సాగిన ఈ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి.

### ఖమ్మం జిల్లాలో ఏకపక్షం

జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న రఘునాధపాలెం మండలంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. ఇక్కడ మొత్తం 37 గ్రామపంచాయతీలుండగా, ముందుగానే 5 స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఫలితాల్లోనూ సత్తా చాటి రఘునాధపాలెం మండలంలో మొత్తం 26 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ 11 పంచాయతీలతో సరిపెట్టుకోగా, సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. ఇక్కడ సీపీఎం ఖాతా తెరవలేకపోయింది. మధిర మండలంలో కాంగ్రెస్ 18 స్థానాలు సాధించగా, బీఆర్ఎస్ 6 పంచాయతీలను గెలుచుకుంది. ఇక్కడ సీపీఎం ఒక స్థానం గెలువగా, సీపీఐ శూన్యంతో సరిపెట్టుకుంది.

### ఎర్రుపాలెం, వైరా, చింతకాని, బోనకల్లులో..

ఎర్రుపాలెం మండలంలో మొత్తం 31 పంచాయతీలకు గాను 26 చోట్ల కాంగ్రెస్ విజయం సాధించగా, బీఆర్ఎస్ కేవలం 5 స్థానాల్లో గెలిచింది. ఇక్కడ వామపక్షాలు పూర్తిగా చతికిలపడ్డాయి. బోనకల్లు మండలంలో 22 పంచాయతీలకు కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 4 స్థానాల్లో గెలువగా, సీపీఎం 3 చోట్ల విజయం సాధించింది. వైరా మండలంలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ మొత్తం 22 పంచాయతీలకు గాను 20 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక్కడ బీఆర్ఎస్, సీపీఎం చెరో స్థానానికే పరిమితమయ్యాయి. చింతకాని మండలంలో మొత్తం 28 పంచాయతీలకు 14 కాంగ్రెస్, 3 బీఆర్ఎస్ గెలుచుకోగా.. సీపీఎం 4, సీపీఐ 5 స్థానాల్లో గెలిచి కొంత పర్వాలేదనిపించాయి. కొణిజర్ల మండలంలో 27 పంచాయతీలకు గాను 18 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగురవేయగా, బీఆర్ఎస్ 3 చోట్ల గెలిచింది. ఇక్కడ సీపీఎం, సీపీఐ చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ హస్తం హవా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక పంచాయతీలను గెలుచుకుంది. అశ్వాపురం మండలంలో 24 పంచాయతీలకు గాను 15 చోట్ల కాంగ్రెస్, 9 చోట్ల బీఆర్ఎస్ విజయం సాధించాయి. భద్రాచలంలోని ఏకైక పంచాయతీ కాంగ్రెస్ వశమైంది. బూర్గంపాడు మండలంలో 18 పంచాయతీలకు 10 కాంగ్రెస్, 5 బీఆర్ఎస్ ఖాతాలో చేరాయి. చర్ల మండలంలో 26 పంచాయతీలకు కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 7 గెలుచుకోగా.. సీపీఐ 3 స్థానాలను దక్కించుకుంది. ఇక్కడ ఇతరులు 4 చోట్ల గెలిచారు. దుమ్ముగూడెం మండలంలో 37 పంచాయతీలకు గాను 13 కాంగ్రెస్, 5 బీఆర్ఎస్ గెలవగా.. సీపీఎం 6, సీపీఐ 4 స్థానాల్లో విజయకేతనం ఎగురవేశాయి.

### మొత్తం ఫలితాల సరళి ఇలా..

కరకగూడెం మండలంలో 16 పంచాయతీలకు 9 కాంగ్రెస్, 6 బీఆర్ఎస్ గెలుచుకున్నాయి. మణుగూరు మండలంలో 14 పంచాయతీలకు 8 కాంగ్రెస్, 2 బీఆర్ఎస్, 1 సీపీఎం, 2 సీపీఐ గెలుచుకున్నాయి. పినపాక మండలంలో 23 పంచాయతీలకు గాను 14 చోట్ల కాంగ్రెస్ గెలిచి తన హవా కొనసాగించగా, బీఆర్ఎస్ 6, సీపీఎం 1 స్థానంలో గెలిచాయి. మొత్తంగా చూస్తే ఖమ్మం జిల్లాలో 192 పంచాయతీలకు గాను కాంగ్రెస్ 136, బీఆర్ఎస్ 34 స్థానాల్లో గెలిచాయి. సీపీఐ 6, సీపీఎం 10 చోట్ల గెలిచాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 159 పంచాయతీలకు కాంగ్రెస్ 87, బీఆర్ఎస్ 41 స్థానాలు గెలుచుకున్నాయి. ఈ జిల్లాలో సీపీఐ 8, సీపీఎం 6 చోట్ల విజయం సాధించాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీజేపీ ఒక్క సర్పంచ్ స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది.

# అభివృద్ధి పనులకు ఆటంకం కలగవద్దు

**కాంపౌండ్ వాల్స్ కూల్చివేతను వేగవంతం చేయండి**

**సుల్తానాబాద్‌లో పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, డిసెంబర్ 12 (మనసులో మాట):**

అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న నిర్మాణాలను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని పురపాలక కార్యాలయం, బాలికల ఎస్సీ హాస్టల్, ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### అడ్డంకులు తొలగించండి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఆర్ అండ్ బీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపీడీఓ కార్యాలయాల కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులను త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల్లో జాప్యం ఉండకూడదని హెచ్చరించారు. అదే సమయంలో ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డిసెంబర్ 16 కల్లా విద్యుత్ స్తంభాల తరలింపు రోడ్డు విస్తరణ, ఇతర పనుల దృష్ట్యా అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి వరకు ఉన్న విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ల షిఫ్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనులన్నీ డిసెంబర్ 16 లోపు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు డెడ్‌లైన్ విధించారు. అలాగే ఆసుపత్రి వద్ద మురుగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.

### పాత భవనాల తొలగింపు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ నిరుపయోగంగా ఉన్న పాత భవనాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్, ఆర్ అండ్ బీ డి.ఈ. రవికిరణ్, ఏఈ గుణశేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ కిషోర్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఆలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులపై అవగాహన తప్పనిసరి

**పొరపాట్లకు తావుండకూడదు**

**రిపోలింగ్‌కు ఆస్కారం ఇవ్వొద్దు**

**మూడవ విడత ఎన్నికల సిబ్బందికి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి దిశానిర్దేశం**

**నిజామాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 17న జరగనున్న పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు) పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం ముప్కాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా పోలింగ్ విధులపై అధికారులకు అవగాహన కల్పించారు. హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ్ణంగా చదివి, ఎలాంటి సందేహాలు ఉన్నా ముందుగానే నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.

### నిబంధనల అమలులో అలసత్వం వద్దు

ఎన్నికల ప్రవర్తన నియమావళిని, కమిషన్ మార్గదర్శకాలను సిబ్బంది సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో ఏమాత్రం పొరపాట్లు జరిగినా, అలసత్వం వహించినా కఠినమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమయ పాలనను పక్కాగా పాటించాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సమయంలోనే వాటిని జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించాలని తెలిపారు.ఓటరు స్లిప్ కేవలం సమాచారం కోసమేనని, అది గుర్తింపు కార్డు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 18 రకాల ఐడి కార్డులలో ఏదైనా ఒక దానిని ఓటరు కచ్చితంగా తీసుకురావాలని, దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం వద్ద బీఎల్ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఆర్.ఓ (రిటర్నింగ్ ఆఫీసర్) కు మినహా పోలింగ్ కేంద్రాల్లోకి మరెవరికీ సెల్ ఫోన్ తీసుకెళ్లే అనుమతి లేదని తేల్చిచెప్పారు.అంధులు ఓటు వేసే సందర్భంలో పీఓలు, ఓపీఓలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటింగ్ కంపార్ట్మెంట్ లోనికి వెళ్లకూడదని కలెక్టర్ ఆదేశించారు. వారికి సహాయకులుగా వచ్చిన వారి కుడి చేతి మధ్య వేలుకు సిరా చుక్క వేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, రిపోలింగ్ కు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు, కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.

# జనగామ కలెక్టర్‌కు 'జల్ ప్రహరీ సమ్మాన్'

**రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**భూగర్భ జలాల పెంపులో విశేష కృషి**

**జనగామ, డిసెంబర్ 12 (మనసులో మాట):**

భూగర్భ జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో చేసిన విశేష కృషికి గాను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రతిష్టాత్మక 'జల్ ప్రహరీ సమ్మాన్' పురస్కారానికి ఎంపికయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) నుంచి ఈ అవార్డుకు ఎంపికైన ఏకైక జిల్లా కలెక్టర్ ఆయనే కావడం విశేషం. కలెక్టర్‌కు ఈ అరుదైన గౌరవం దక్కడంతో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

### ఎన్నికల కోడ్ కారణంగా గైర్హాజరు

న్యూ ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్ వేదికగా జరిగిన 6వ జల్ ప్రహరీ సమ్మాన్ కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా దేశవ్యాప్తంగా ఎంపికైన 22 మంది పురుషులు, 11 మంది మహిళలకు ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. అయితే, జనగామ జిల్లాలో ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ వంటి సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, నీటి సంరక్షణలో అంకితభావంతో పనిచేసే వారిని గుర్తించి గౌరవించాయి.

### సమన్వయంతో సత్ఫలితాలు

సాధారణంగా భూగర్భ జలాలు తక్కువగా ఉండే జనగామ జిల్లాలో నీటి నిల్వలను పెంచేందుకు కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, వ్యవసాయం, అటవీ, నీటిపారుదల, ఉద్యానవన శాఖల అధికారులను సమన్వయం చేస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా నీటి సంరక్షణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా చెక్ డ్యాములు, చిన్న కుంటల నిర్మాణం, గుట్టల ప్రాంతాల్లో కాంటూర్ కందకాల తవ్వకం, ప్రభుత్వ భవనాలపై వర్షపు నీటి సంరక్షణ పనులు, ఈజీఎస్ ద్వారా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు (సోక్ పిట్స్), వాటర్ షెడ్ పథకం ద్వారా గల్లీ ప్లగ్గింగ్ (రాతి కట్టలు), ఫామ్ పాండ్ల నిర్మాణం వంటి వినూత్న పద్ధతులను అమలు చేశారు.

### లక్షకు పైగా పనులు

జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే సుమారు లక్షకు పైగా నీటి సంరక్షణ పనులను పూర్తి చేసినట్లు కలెక్టర్ జల శక్తి శాఖకు నివేదిక సమర్పించారు. అలాగే 'మన జిల్లా - మన నీరు' కార్యక్రమంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 2 లక్షలకు పైగా పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం




చేశారు. మరోవైపు వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీలను ఏర్పాటు చేసి, ఏటా 25 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. కలెక్టర్ చేపట్టిన ఈ చర్యల ఫలితంగా జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగినట్లు 'డిస్ట్రిక్ట్ గ్రౌండ్ వాటర్ అసెస్మెంట్ రిపోర్ట్' స్పష్టం చేసింది. ఈ నివేదిక ఆధారంగానే కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కలెక్టర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

# నేడు పరిగికి మంత్రి వివేక్

**రూ.45 కోట్లతో ఏటీసీ భవనానికి శంకుస్థాపన**

**మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా**

**ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**



**పరిగి, డిసెంబర్ 12 (మనసులో మాట):**

పరిగి నియోజకవర్గంలో నూతనంగా నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర గనులు, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగి పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.45 కోట్లతో నైపుణ్య కేంద్రం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు, నియోజకవర్గంలోని యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా పరిగి నియోజకవర్గంలోని నస్కల్ వద్ద 2 ఎకరాల విస్తీర్ణంలో, రూ.45 కోట్ల వ్యయంతో ఈ ఏటీసీ భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు సమీపంలోని లగచర్ల పారిశ్రామిక వాడల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర: నిన్న జరిగిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ప్రభంజనం సృష్టించారని ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహమ్మదాబాద్, గండీడ్ మండలాల్లో దాదాపు 75 శాతం స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని వివరించారు. మహమ్మదాబాద్ మండలంలో మొత్తం 22 పంచాయతీలకు గాను 17 స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు, 5 స్థానాల్లో ఇతరులు గెలుపొందారు. గండీడ్ మండలంలో మొత్తం 27 పంచాయతీలకు గాను 17 స్థానాల్లో కాంగ్రెస్, 10 స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం చేసుకుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, రాబోయే మూడో విడత ఎన్నికల్లోనూ పరిగి నియోజకవర్గంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని కలిసిన నూతన సర్పంచులు

**బీఆర్ఎస్ విజేతలకు అభినందనలు తెలిపిన పైలెట్**

**ఘనంగా సన్మానం**



**తాండూరు నియోజకవర్గం, డిసెంబర్ 12 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పరిధిలో జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా పార్టీ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచులు శుక్రవారం తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

### ఆత్మీయ స్వాగతం సన్మానం

విజయం సాధించిన సర్పంచులను రోహిత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి, వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ గ్రామాల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి భారీ సంఖ్యలో గెలుపొందిన సర్పంచులు పాల్గొన్నారు.

### బషీరాబాద్, తాండూరు నుంచి..

బషీరాబాద్ మండలానికి సంబంధించి పర్వతపల్లి, కుప్పనకోట్, కొర్విచేడ్, కొర్విచేడ్ గని, మల్కన్ గిరి, దామర్ చేడ్, కోత్లాపూర్, క్యాద్గిరా, ఇందరచెడ్, గంగ్వార్, అల్లాపూర్, కమసానపల్లి(%వీ%), నవల్గా, గొటిగాకలాన్, మంతటి, నీళ్లపల్లి, జమ్లానాయక్ తాండా, నంద్యానాయక్ తాండా గ్రామాల సర్పంచులు మాజీ ఎమ్మెల్యేను కలిశారు. అలాగే తాండూరు మండలం నుంచి కోటబాసుపల్లి, మిట్టబాసుపల్లి, చింతామణిపట్నం, జిన్గుర్తి, కొత్లాపూర్, సంగెంకలాన్, సిరిగిరిపేట్, పర్వతాపూర్, బెల్కటూర్, అల్లాపూర్ గ్రామాల నూతన సర్పంచులు రోహిత్ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

### యాలాల, పెద్దేముల్ సర్పంచులు

యాలాల మండలం నుంచి ఎన్కేపల్లి, పేర్కంపల్లి, దౌలాపూర్, రాఘవాపూర్, నాగసముందర్, దేవనూర్, గోరెపల్లి, పేర్కంపల్లి తాండా, ముకుందాపూర్ గ్రామాల సర్పంచులు మాజీ ఎమ్మెల్యేను కలిశారు. వీరితో పాటు పెద్దేముల్ మండలానికి చెందిన రుక్మాపూర్, పాషాపూర్, ఊరెంటితాండా, ఎర్రగడ్డతాండా, బుద్ధారం, బాయిమీది తాండా, మంబాపూర్ గ్రామాల నుంచి గెలుపొందిన సర్పంచులు కూడా రోహిత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు.

# చిన్ననాటి స్నేహితుల ఆత్మీయ కలయిక

**సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ చౌదరికి ఘన సన్మానం**

**ఖమ్మం, డిసెంబర్ 12 (మనసులో మాట):**



ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన నాగండ్ల దీపక్ చౌదరిని ఆయన చిన్ననాటి స్నేహితులు (పదో తరగతి బ్యాచ్) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిత్ర బృందం దీపక్ చౌదరిని శాలువాలతో ఘనంగా సత్కరించి, ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తన చిన్ననాటి మిత్రుడు కీలక పదవిలో నియమితులు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడుతూ.. చిన్ననాటి స్నేహితులు తనను గుర్తుంచుకొని, స్వయంగా వచ్చి కలవడం, సత్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారి హృదయాల్లో తనకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, మిత్రుల పట్ల ఎల్లప్పుడూ స్నేహభావంతో ఉంటానని పేర్కొన్నారు. ఈ స్నేహబంధం కలకాలం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీపక్ చౌదరి స్నేహితులు హెచ్.కె.టి. రహీం, ఎస్.కే. ఎహసన్ ముస్తకిన్, షకీల్, షోయబ్ అహ్మద్, సుజా, మహమ్మద్ జునైద్, ఖాజా, కమల్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# డీజే మోగితే సీజ్ చేస్తాం

**యజమానులపై కేసులు నమోదు**

**వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరిక**

**ఎన్నికల దృష్ట్యా ఆపరేటర్ల బైండోవర్**



**వికారాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

జిల్లాలో పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. రెండో విడత (ఫేస్-2) ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని డీజే యజమానులు, ఆపరేటర్లకు పోలీసులు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి, వారిని బైండోవర్ చేశారు.

### ప్రత్యేక కౌన్సెలింగ్

ఎస్పీ ఆదేశాల మేరకు వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు డీజే నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమావళి, అనుమతుల విధానం, మరియు నిషేధిత చర్యల గురించి వారికి వివరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే జరిగే పరిణామాలను వివరిస్తూ కౌన్సెలింగ్ ఇచ్చారు.

### ర్యాలీలు, శోభాయాత్రలు నిషేధం

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ర్యాలీలలో డీజే సౌండ్ సిస్టమ్ వాడితే వెంటనే ఆ పరికరాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఎక్కడైనా భారీ శబ్దంతో సంగీత పరికరాలు వినియోగించినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**అది అందరి ప్రాథమిక హక్కు**

**ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యం**

**సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్**



**నారాయణపేట, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, పేద, ధనిక తేడా లేకుండా అందరికీ నాణ్యమైన వైద్యం అందాలని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ తెలిపారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 'యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే' సందర్భంగా శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ పాల్గొని రోగులకు, ప్రజలకు అవగాహన కల్పించారు.

### నాణ్యమైన వైద్యం - సమాన హక్కు

ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం డిసెంబర్ 12న జరుపుకునే ఈ రోజు లక్ష్యం ఆర్థిక ఇబ్బందులు లేకుండా అందరికీ నాణ్యమైన వైద్యం అందించడమేనని స్పష్టం చేశారు. "నా ఆరోగ్యం - నా హక్కు" అనే నినాదంతో ముందుకు సాగుతూ, అందరికీ సంపూర్ణ ఆరోగ్యం, సురక్షితమైన భవిష్యత్తును అందించేందుకు కృషి చేయాలన్నారు. అనారోగ్యం వచ్చినప్పుడు వైద్య ఖర్చుల భారం వల్ల ఏ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకూడదని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సూచించారు.

### ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం

ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. టీబీ, డెంగ్యూ వంటి వ్యాధులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారిని ఎక్కువగా బాధిస్తాయని, వీటి నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. సుశిక్షితులైన వైద్య సిబ్బంది, అత్యాధునిక సదుపాయాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం లేకుండా అందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, మంచి అలవాట్ల ద్వారా వ్యాధులను దరిచేరనీయకుండా చూసుకోవచ్చని హితవు పలికారు.

### చట్టాలపై అవగాహన

అనంతరం ఉచిత న్యాయ సేవలు, పోక్సో చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ ఎస్. బాలాజీ రావు, ఎం.పీ.హెచ్.ఈ.ఓలు విజయ్ కుమార్, అశోక్ కుమార్, రూరల్ హెడ్ కానిస్టేబుల్ వి. కుర్మన్న, పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

- వేగంగా 100 పడకల ఆసుపత్రి పనులు
- చెన్నూరులో పర్యటించిన కలెక్టర్ కుమార్ దీపక్
- పాఠశాల, ఆసుపత్రి, అమృత్ పనుల పరిశీలన



**చెన్నూరు, డిసెంబర్ 12 (మనసులో మాట):**

ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తోందని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో పర్యటించిన ఆయన, అక్కడ నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### వైద్య రంగానికి పెద్దపీట

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు స్థానికంగానే అత్యుత్తమ వైద్య సేవలను సకాలంలో అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ 100 పడకల ఆసుపత్రిని నిర్మిస్తోందని చెప్పారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గుత్తేదారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను కూడా కలెక్టర్ సందర్శించారు. ఈ పనుల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

### విద్యార్థులకు సకల సౌకర్యాలు

అనంతరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, అక్కడ చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. పాఠశాలలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో అలసత్వం వహించవద్దని హెచ్చరించారు.

### ఇంటింటికీ తాగునీరు

మండల కేంద్రంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలోని ప్రతి నివాసానికి నిరంతరాయంగా తాగునీటిని అందించేందుకు ఈ పనులు చేపట్టామని, వీటిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అందుబాటులోకి 'పోర్టబుల్ ఎక్స్ రే' మిషన్

**రూ.23 లక్షల వ్యయంతో కొనుగోలు**

**21 నుంచి గ్రామీణ ప్రజలకు సేవలు**

**కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, డిసెంబర్ 12 (మనసులో మాట):**

జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులు, సామాన్య ప్రజల సౌకర్యార్థం కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల సహకారంతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల తన చాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్‌లతో కలిసి ఆయన ఈ మిషన్‌ను ప్రారంభించారు.

### రూ.23 లక్షలతో.. ఏఐ అనుసంధానం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.23 లక్షల వ్యయంతో ఈ అత్యాధునిక పోర్టబుల్ ఎక్స్ రే మిషన్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ పరికరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీతో అనుసంధానం చేశామని తెలిపారు. దీనివల్ల పరీక్ష నిర్వహించిన వెంటనే రిపోర్టును నేరుగా రోగికి, సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, అలాగే వైద్య నిపుణులకు పంపించే వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రజలకు వ్యయప్రయాసలు తగ్గడంతో పాటు, వైద్య సేవలు వారి ముంగిటకే వస్తాయని పేర్కొన్నారు.

### మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టి

ఈ నెల 21వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా దీని ద్వారా సేవలు ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లోని సుమారు 1 లక్షా 76 వేల మందికి పరీక్షలు నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. ప్రధానంగా 60 ఏళ్లు పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి, బరువు తక్కువగా ఉన్నవారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులకు ఈ మిషన్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. ఈ మిషన్ నిర్వహణ కోసం ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతిాల్గొన్నారు.

# భద్రాచలం-విష్ణుపురం సెక్షన్‌లో రైల్వే జీఎం తనిఖీలు

**అమృత్ భారత్ స్టేషన్ పనుల పరిశీలన**

**రూ.25 కోట్లతో అభివృద్ధి.. భద్రతపై అధికారులకు దిశానిర్దేశం**



**విష్ణుపురం/భద్రాచలం, డిసెంబర్ 12 (మనసులో మాట):**

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ శుక్రవారం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని భద్రాచలం రోడ్ - విష్ణుపురం సెక్షన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రైల్వే భద్రత, స్టేషన్ల అభివృద్ధి పనులను జీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### రూ.25 కోట్లతో స్టేషన్ అభివృద్ధి

తనిఖీలో భాగంగా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్) కింద రూ.25.41 కోట్ల వ్యయంతో చేపట్టిన పునరాభివృద్ధి పనులను జీఎం క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా నిర్మిస్తున్న 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదల, అదనపు షెల్టర్లు, లిఫ్ట్‌ల ఏర్పాటు, వెయిటింగ్ హాల్, స్టేషన్ ముఖద్వారం భవనం, సర్క్యులేటింగ్ ఏరియా పనులను ఆయన తనిఖీ చేశారు. ప్రయాణికులకు కల్పించబోయే సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులన్నీ నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### సిబ్బంది సమస్యలపై ఆరా

అనంతరం స్టేషన్‌లోని క్రూ లాబీని సందర్శించిన జీఎం, అక్కడ లోకో పైలట్లు, ట్రైన్ మేనేజర్లకు అందుబాటులో ఉన్న వసతులను సమీక్షించారు. సిబ్బందితో స్వయంగా మాట్లాడి వారి రోజువారీ విధుల్లో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే స్టేషన్‌లోని 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' (ఓఎస్ఓపీ) స్టాల్‌ను, ప్లాట్‌ఫామ్‌లపై ఉన్న ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు జీఎంను కలిసి తమ విజ్ఞప్తులను అందజేశారు.

### భద్రతపై ప్రత్యేక దృష్టి

భద్రాచలం రోడ్ నుంచి విష్ణుపురం వరకు రైలులో ప్రయాణిస్తూ 'రియర్ విండో ఇన్స్‌పెక్షన్' ద్వారా ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల పనితీరును జీఎం నిశితంగా పరిశీలించారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైళ్ల రాకపోకల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# ఇంజినీరింగ్ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక పోర్టల్

**పారదర్శకతే లక్ష్యం**

**మూడు రోజుల్లో ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, డిసెంబర్ 12 (మనసులో మాట):**

జిల్లాలో జరుగుతున్న వివిధ ఇంజినీరింగ్ పనుల పర్యవేక్షణను మరింత సులభతరం చేసి, పారదర్శకతను పెంచే దిశగా జిల్లా యంత్రాంగం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో (ఈఈ) ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

### ఒకే వేదికపై సమగ్ర వివరాలు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ ఇంజినీరింగ్ శాఖలకు ఏ పథకం కింద ఎంత నిధులు కేటాయించారు, ఏయే పనులు చేపట్టారు, వాటి ప్రస్తుత పురోగతి ఎంత అనే వివరాలు పారదర్శకంగా ఉండాలన్నారు. పనులు పూర్తి చేయాల్సిన గడువు, ఇంకా ప్రారంభం కాని పనులు, కాంట్రాక్టర్ల సమస్యలు, స్థల సేకరణ ఇబ్బందులు వంటి అన్ని అంశాలను ఒకే వేదికలో సమగ్రంగా పొందుపరుస్తూ ఈ నూతన పోర్టల్ రూపొందించామని వివరించారు. దీనివల్ల పనుల



పర్యవేక్షణ ఎంతో సులభతరం అవుతుందని స్పష్టం చేశారు.

### ఫీడ్‌బ్యాక్ ఆధారంగా తుది రూపం


అధికారులు ఈ పోర్టల్‌ను పరిశీలించి మూడు రోజుల్లో తమ ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారుల సలహాలు, సూచనల ఆధారంగా పోర్టల్‌ను మరింత మెరుగుపరిచి తుది వెర్షన్ విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఇంజినీరింగ్ శాఖకు ప్రత్యేక ఐడీ కేటాయించి పోర్టల్‌లో లాగిన్ అయ్యే సదుపాయం కల్పిస్తామన్నారు. అనంతరం అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన పనుల వివరాలు, కేటాయించిన నిధులు, పురోగతిని పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈలు బసవ ప్రసాద్, తిరుపతి రావు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ శ్వేతా, జాతీయ రహదారుల డీఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

**నిజామాబాద్, డిసెంబర్ 12 (మనసులో మాట):**

జిల్లాలో మొక్కజొన్న విక్రయాలు జరిపిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం తొలి విడత డబ్బులను జమ చేసిందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చెల్లింపుల ప్రక్రియ ప్రారంభమైందని, ఇందులో భాగంగా జిల్లాలోని మొక్కజొన్న రైతులకు తొలి విడతగా రూ. 10.00 కోట్ల నిధులు విడుదల అయ్యాయని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

33 కేంద్రాల ద్వారా సేకరణ ఈ సందర్భంగా కలెక్టర్ సేకరణ వివరాలను వెల్లడిస్తూ.. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 33 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కేంద్రాల ద్వారా రైతుల నుంచి ఇప్పటివరకు 2,63,016 క్వింటాళ్ళ మొక్కజొన్న పంటను సేకరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ. 2400 చొప్పున మద్దతు ధర కల్పిస్తూ రైతుల ఖాతాల్లో నేరుగా బిల్లులు చెల్లిస్తోందని పేర్కొన్నారు. వెంటవెంటనే చెల్లింపులు తొలి విడత నిధులు విడుదలైనట్లే, మిగతా మొక్కజొన్న నిల్వలకు సంబంధించిన బకాయిలను కూడా వెంటవెంటనే రైతుల ఖాతాలలో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ స్పష్టం చేశారు.



# మళ్లీ ఒలింపిక్స్ బరిలోకి రెజ్లర్ వినేశ్ ఫొగాట్

ప్రముఖ ఇండియన్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ శుక్రవారం కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన రిటైర్‌మెంట్‌ను వెనక్కు తీసుకుంటున్నానని, 2028 ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. పారిస్ ఒలింపిక్స్‌లో నిర్దేశిత వెయిట్ కంటే 100 గ్రాములు ఎక్కువ ఉండడంతో వినేశ్ ఫొగాట్ (31 ఏళ్లు)ను అనర్హురాలిగా ప్రకటించి, ఫైనల్‌లో ఆడనివ్వలేదు. రన్నరప్ పతకం కూడా ఇవ్వలేదు. దీనితో ఆమె బరువైన హృదయంతో రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. వాస్తవానికి ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన తొలి భారతీయ మహిళగా వినేశ్ ఘనత సాధించారు. కానీ ఆమె ఒలింపిక్స్ మెడల్ కల పారిస్ ఒలింపిక్స్‌లో చెదిరిపోయాయి. ఈ నేపథ్యంలో దాదాపు 18 నెలల తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్టు పెట్టారు. తన రెజ్లింగ్ కెరీర్‌ను తిరిగి ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పారిస్ ఒలింపిక్స్‌తో మీ కెరీర్ ముగిసిందా అని చాలా మంది అడుగుతూనే ఉంటారు. చాలా కాలంగా ఈ ప్రశ్నకు నా దగ్గర సమాధానం లేకుండా పోయింది. నేను నా రెజ్లింగ్ మ్యాట్ నుంచి, ఒత్తిడి నుంచి, అంచనాల నుంచి, చివరికి నా సొంత ఆశయాల నుంచి కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది. కానీ ఇన్నేళ్లలో మొదటిసారిగా నేను కాస్త ఊపిరిపీల్చుకోగలిగాను. నా సుదీర్ఘ ప్రయాణంలోని ఎత్తుపల్లాలను అర్థం చేసుకోవడానికి నేను కొంత సమయం తీసుకున్నాను. నేను కెరీర్?లో ఎన్నో ఎత్తులు చూశాను. అందులో ఈ ప్రపంచం ఎన్నడూ చూడని హృదయ విదారకర ఘటనలు, త్యాగాలు ఎన్నో ఉన్నాయి. ఇదంతా చూసిన తర్వాత నేను ఓ సత్యాన్ని తెలుసుకున్నాను. నేను ఇప్పటికీ ఈ రెజ్లింగ్ క్రీడను ప్రేమిస్తున్నాను. నేను ఇప్పటికీ పోటీ చేయాలని అనుకుంటున్నాను. ఇన్నేళ్ల నిశ్శబ్దంలో నేను మరిచిపోయిన ఓ విషయాన్ని మళ్లీ కనుగొన్నాను. అదేమిటంటే 'నాలో ఆ ఫైర్ ఇప్పటికీ ఉంది'. క్రమశిక్షణ, దినచర్య, పోరాటం- అది నా స్వభావంలోనే ఉంది. నేను ఎంత దూరం పయనించినా, అందులో ఒక భాగం రెజ్లింగ్ మ్యాట్‌పైనే ఉండిపోతుంది. అందుకే నేను ఎలాంటి భయాలు లేకుండా, పరిస్థితులకు లొంగిపోకుండా 2028 లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతున్నానని తెలిపారు. వినేశ్ ఫొగాట్ గతేడాది హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజక వర్గం నుంచి పోటీ చేసి 6,000 ఓట్ల తేడాతో గెలిచారు. దీనితో ఆమె ఓ వైపు రాజకీయ జీవితం గడుపుతూనే, మరోవైపు రెజ్లింగ్‌పై దృష్టి సారించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒలింపియన్ వినేశ్ ఫొగాట్, రెజ్లర్ సోమ్‌వీర్ రథీని వివాహం చేసుకున్నారు. వారికి 2025 జులైలో ఒక మగ బిడ్డ జన్మించాడు. ఈ విధంగా చూస్తే, తల్లి అయిన తరువాత తిరిగి బరిలోకి దిగుతున్న ఎలైట్ భారతీయ అథ్లెట్ల జాబితాలో వినేశ్ చేరనున్నారు. వినేశ్ తన తాజా ఇన్‌స్టా పోస్టులో తన చిన్నారి బాబు గురించి కూడా ఓ విషయం చెప్పారు. "ఈసారి నేను ఒంటరిగా నడవడం లేదు. నా కొడుకు కూడా నా జట్టులో చేరుతున్నాడు. అతనే నాకు అతిపెద్ద ప్రేరణ. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో అతనే నా చీర్‌లీడర్" అని అన్నారు.

# అండర్ 19 ఆసియా కప్ 2025లో భారత్ శుభారంభం

అండర్ 19 ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆతిథ్య యూఏఈ జట్టును 234 పరుగుల భారీ తేడాతో చిత్తుచేసింది. ఈ విజయంలో వైభవ్ సూర్యవంశీ మెరుపు ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయి ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ సూర్యవంశీ కేవలం 95 బంతుల్లో 171 పరుగులు సాధించగా.. భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఈ 400 ప్లస్ స్కోరు అండర్-19 వన్డేల్లో భారత్‌కు అత్యధికం కాగా.. అండర్-19 ఆసియా కప్ చరిత్రలోనే అత్యధిక స్కోరుగా నిలిచింది. బీహార్లోని సమస్తిపూర్‌కు చెందిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ, యూఏఈ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్సర్లు, 9 ఫోర్లు బాదాడు. అండర్-19 స్థాయిలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ 30 బంతుల్లో అర్ధ సెంచరీ, కేవలం 56 బంతుల్లో సెంచరీ పూర్తి చేయడం విశేషం. 9 ఫోర్లు, 14 సిక్సర్లతో కూడిన అతని 171 పరుగుల ఇన్నింగ్స్, యూత్ వన్డేల్లో భారత్ తరఫున రెండో అత్యధిక స్కోరుగా నిలిచింది. 2002లో అంబటి రాయుడు ఇంగ్లాండ్‌పై చేసిన అజేయ 177 పరుగులు అగ్రస్థానంలో ఉంది. వైభవ్ ఆరోన్ జార్జ్ (69)తో కలిసి 212 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సూర్యవంశీతో పాటు విహాన్ మల్హోత్రా (69), ఆరోన్ జార్జ్ (69) అర్ధ సెంచరీలతో రాణించారు. ఆ తర్వాత వేదాంత్ త్రివేది (38), అభిజ్ఞాన్ కుందు (32 నాటౌట్), కనిష్క్ చౌహాన్ (28) ధాటిగా ఆడటంతో భారత్ 400 పరుగుల మార్కును దాటింది. 434 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో యూఏఈ జట్టు ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. 4 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి, త్వరత్వరగా కీలక వికెట్లు పడగొట్టుకుంది. 48 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే యూఏఈ తరఫున పృథ్వీ మధు (50), ఉద్దిష్ సూరి (78 నాటౌట్) పోరాడి అర్ధ సెంచరీలు నమోదు చేశారు. ఈ ఇద్దరూ కలిసి 85 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పినా, లక్ష్యం మరీ పెద్దది కావడంతో ఫలితం లేకపోయింది. నిర్ణీత 50 ఓవర్లలో యూఏఈ 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ 234 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టోర్నీని ఆత్మవిశ్వాసంతో ప్రారంభించింది.



## 171 పరుగులతో వైభవ్ సూర్యవంశీ ఊచకోత

దుబాయ్ వేదికగా అండర్- 19 ఆసియా కప్ 2025 ప్రారంభమైంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్?లో భారత్- యూఏఈ తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. టీమ్ఇండియా చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. దీంతో భారత్ అరుదైన రికార్డ్ సృష్టించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ, భారత్?ను మొదట బ్యాటింగ్?కు ఆహ్వానించింది. సూర్యవంశీతోపాటు అరోన్ జార్జ్ (69 పరుగులు), వివాన్ మల్హోత్ర (69 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 భారీ స్కోర్ సాధించింది. అండర్ 19 విభాగంలో టీమ్ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఈ క్రమంలో యువ భారత్ 21ఏళ్ల రికార్డ్‌ను బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్‌కు ముందు 2004లో టీమ్ఇండియా చేసిన 425 పరుగులు టాప్?లో ఉండేది. ఈ ఏడాది వైభవ్ సూర్యవంశీ అత్యుత్తమ ఫామ్?లో దూసుకుపోతున్నాడు. మ్యాచ్ ఏదైనా, ఫార్మాట్ ఏదైనా, ప్రత్యర్థి ఎవరైనా వైభవ్ మాత్రం అస్సలు తగ్గేదేలే అన్నట్లు ఆడుతున్నాడు. సెంచరీ బాదడమే తన పని అన్నట్లు బంతిని కసితీరా బాదేస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంతరీతో సత్తాచాటిన అతడు, తాజా మ్యాచ్‌లోనూ శతకంతో మెరిశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకు న్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. రెండో వికెట్‌కు అరోన్ జార్జితో కలిసి వైభవ్ 146 బంతుల్లో 212 పరుగులు జోడించాడు. టీమ్ఇండియా ఇన్నింగ్స్‌లో చివర్లో వేదాంత్ త్రివేది (38 పరుగులుబీ 34 బంతుల్లో, 3x4) ఆకట్టుకున్నాడు. అభిజ్ఞాన్ కుందు (32 పరుగులు 17 బంతుల్లో, 3x4, 1x 6), కాన్సిక్ చౌహాన్ (28 పరుగులు 12 బంతుల్లో, 1x4, 3x6) మెరుపులు మెరిపించారు. యూఏఈ జట్టు బౌలర్లలో ఉద్దిశ్ సురి, యుగ్ శర్మ చెరో 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో 1 వికెట్ తీసుకున్నారు. కాగా, ఈ మ్యాచ్?లో భారత్ 234 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఛేదనలో యూఏఈ ఓవర్లన్నీ ఆడి 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. చివర్లో ఉద్దిశ్ సూరి (78లి) రాణించాడు. పృథ్వీ మధు (50) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. టీమ్ఇండియా బౌలర్లలో దీప్‌వశ్ 2, కిషన్ కుమార్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో 1 వికెట్ దక్కించుకున్నారు.



# ముస్తాక్ అలీ ట్రోఫీలో అదరగొట్టిన నితీష్ కుమార్ రెడ్డి

నితీష్ కుమార్ రెడ్డి సంచలనం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి దుమ్మురేపాడు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోరులో కీలకమైన హ్యాట్రిక్ సాధించి ఆంధ్ర జట్టును గెలుపు దిశగా నడిపించాడు. ఆంధ్ర జట్టు కేవలం 112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ.. నితీశ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌ను ఛేజింగ్‌లో ఆదిలోనే దెబ్బతీశాడు. ఆంధ్ర తరఫున ఆడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి తన తొలి టీ20 హ్యాట్రిక్‌ను నమోదు చేసుకున్నాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు వచ్చి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్ లోని మూడో ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా వికెట్లు తీసి ఈ ఘనత సాధించాడు. హర్ష్ గావ్లీని ఔవుట్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. తరువాత బంతికి హర్‌ప్రీత్ సింగ్ భాటియాను కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపాడు. చివరి బంతికి, ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నితీశ్ రెడ్డి ఈ ట్రిపుల్ స్ట్రైక్‌తో మధ్యప్రదేశ్ స్కోరు 14/3గా మారింది. నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 112 పరుగుల స్వల్ప స్కోరు వద్ద ఆంధ్ర జట్టు ఆలౌట్ అయినప్పటికీ, నితీశ్ ఆ జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. నితీశ్ 27 బంతుల్లో 25 పరుగులు చేసి, ఆంధ్ర జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి దోహదపడ్డాడు. కాగా నితీశ్ ఈ హ్యాట్రిక్‌కు ముందు, తన టీ20 కెరీర్‌లో 37 మ్యాచ్‌లలో కేవలం 8 వికెట్లు మాత్రమే తీశాడు. 2/17 ఉత్తమ ప్రదర్శనగా ఉంది. ఈ హ్యాట్రిక్‌తో నితీశ్ తన బౌలింగ్ పరాక్రమాన్ని నిరూపించుకున్నాడు.

# భారత్ దారుణ ఓటమికి అనేక కారణాలు

తొలి టీ20లో దక్షిణాఫ్రికా జట్టుపై వంద పరుగులకు పైగా తేడాతో నెగ్గిన భారత్ రెండవ T20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. తెలుగు తేజం తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినప్పటికీ, ఇతరుల నుంచి సహకారం లేకపోవడంతో ఇండియాకు ఓటమి తప్పలేదు. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగులు చేసింది. అయితే ఛేజింగ్‌కు బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ డకౌట్ అయ్యాడు. టాస్ గెలిచిన తర్వాత కూడా ఇండియా తప్పుడు నిర్ణయాల కారణంగా ఘోరంగా ఓడిపోయింది. భారత్ మొదటి 2 ఓవర్లలోనే స్టార్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వికెట్లు కోల్పోయింది. మూడో స్థానంలో అక్షర్ పటేల్‌ను పంపించారు, అతను పవర్‌ప్లేలో అంచనాలను అందుకోలేకపోయాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెగ్యూలర్‌గా వచ్చినట్లు మూడో స్థానంలో బ్యాటింగుకు వచ్చి ఉంటే, అతని 30- 40 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ మ్యాచ్‌కు ప్లస్ అయ్యేది. అక్షర్ నంబర్ 3కి రావడంతో తిలక్ వర్మతో సహా అందరు బ్యాట్స్‌మెన్‌ల స్థానాలు కిందకు జరిగాయి. ఫినిషర్ పాత్ర పోషించే శివమ్ దూబే ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఎవరైతే పవర్ హిట్టర్, స్టార్ బ్యాటర్ కాదో అతడ్ని కీలక స్థానంలో బ్యాటింగ్ కు దింపడంతో మిగతా బ్యాటర్ల స్థానాలు మారాయి. భారత T20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేలవమైన ఫామ్ కంటిన్యూ చేస్తున్నారు. గిల్ ఖాతా తెరవకుండానే డకౌట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేశాడు. ఈ ఏడాది గిల్ ఒక్క T20 అర్ధ సెంచరీ కూడా చేయలేదు. కెప్టెన్ సూర్య T20 సగటు ఈ సంవత్సరం కేవలం 14.4గా ఉంది. గిల్, సూర్యకుమార్ బాధ్యతగా ఆడకపోవడం ఇండియా ఓటమికి ఒక ప్రధాన కారణం. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, 7.3 ఓవర్లలో భారత్ స్కోరు 67/4. ఆ సమయానికి భారత జట్టు 12.3 ఓవర్లలో 147 పరుగులు చేయాల్సి ఉంది. అలాంటి సమయంలో ఏ బ్యాటర్ వచ్చినా జట్టు వేగంగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు సాధిస్తాడని ఆశిస్తుంది. కానీ హార్దిక్ ఆ సమయంలో చాలా నెమ్మదిగా ఆడాడు. 23 బంతుల్లో హార్దిక్ పాండ్యా 20 పరుగులు చేశాడు. ఇది భారత జట్టుకు మరింత భారంగా మారింది. భారత జట్టు ఓటమికి పునాది మొదటి ఇన్నింగ్స్‌లోనే పడింది. T20 జట్టులోని ఇద్దరు భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఘోరంగా విఫలమయ్యారు. వీరిద్దరూ కలిసి ప్రత్యర్థి జట్టుకు 99 పరుగులు సమర్పించుకున్నారు. బుమ్రా 4 ఓవర్లలో 45 పరుగులు ఇవ్వగా, అర్ష్‌దీప్ తన ఓవర్లలో ఏకంగా 54 పరుగులు ఇచ్చాడు. ఓ ఓవర్ లో అయితే అర్షదీప్ ఏకంగా 7 వైడ్ బాల్స్ వేశాడు. అక్షర్ పటేల్ మూడో ఓవర్లోనే, అది కూడా కీలకమైన 3వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. పవర్‌ప్లేలో వచ్చి వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉండగా, ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వరకు 17 బంతులు ఆడిన అక్షర్ పటేల్ కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. అక్షర్ పటేల్ ఇన్నింగ్స్ వేగాన్ని పెంచలేకపోయాడు. 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేయడంతో తరువాత బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. దాంతో మిగతా బ్యాటర్లు కీలక సమయంలో పరుగులు రాబట్టలేకపోయారు.




# ఫామ్‌లో ఉన్న వారిని విస్మరించడంపై బీసీసీఐ సీరియస్

ప్రస్తుతం భారత టీ20 జట్టు ఎంపికలో నిలకడ లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ముఖ్యంగా భారత జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న గౌతమ్ గంభీర్ టాలెంటెడ్, ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను పట్టించుకోకుండా తనకు నచ్చిన ఆటగాళ్లకు మాత్రమే ప్లేయింగ్ 11 లో ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశంపై బీసీసీఐ అధికారులు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. గంభీర్ ఎంపికలో అత్యంత వివాదాస్పదంగా మారిన అంశం%ౌ% సంజు సామ్సన్ లాంటి టాలెంట్ పక్కన పెట్టడం. సంజూ సామ్సన్ 2024 లో వరుసగా 3 సెంచరీలు సాధించి మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, అతనికి నిరంతరం అన్యాయం జరుగుతోందని విమర్శకులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా గత 21 టీ20 ఇన్నింగ్స్‌లలో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయని శుభ్‌మన్ గిల్‌కు మాత్రం నిరంతరం ఓపెనర్‌గా అవకాశాలు ఇస్తున్నారు. దీని వెనుక%ౌ% 2026 టీ20 వరల్డ్ కప్ తర్వాత భారత జట్టుకు మూడు ఫార్మాట్‌లకు ఒకే కెప్టెన్‌ను నియమించాలనే బీసీసీఐ ఆలోచన ఉండవచ్చని సమాచారం. బ్యాట్స్‌మెన్ల ఎంపిక మాత్రమే కాక, బౌలర్ల ఎంపికపైనా విమర్శలు వస్తున్నాయి. యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆస్ట్రేలియా సిరీస్, ఆసియా కప్ వంటి ముఖ్యమైన మ్యాచ్‌లలో పక్కన పెట్టి, అతని స్థానంలో హర్షిత్ రాణాకు నిరంతరం అవకాశాలు ఇచ్చారు. హర్షిత్ రాణా నిలకడగా ఎక్కువ పరుగులు ఇచ్చినా, అర్ష్‌దీప్‌ను కేవలం బ్యాకప్ బౌలర్‌గా మాత్రమే ఉపయోగించడంపై బీసీసీఐ అధికారులు గంభీర్‌ను సూటిగా ప్రశ్నించారు. ఫామ్‌లో ఉన్న అర్ష్‌దీప్‌ను పక్కన పెట్టడం చాలా చెత్త సెలక్షన్ అని ఒక బీసీసీఐ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత సౌతాఫ్రికా సిరీస్‌లో అర్ష్‌దీప్‌ను ఆడిస్తున్నా, అతను పవర్‌ప్లేలో బాగా వేసినా, ఆ తర్వాత ఇబ్బంది పడుతున్నాడు. ఫామ్‌లో ఉన్నప్పుడు అతనికి ఇచ్చిన విరామమే ఈ సమస్యకు కారణమని భావిస్తున్నారు. ఈ కారణాలన్నీ దృష్టిలో ఉంచుకుని, ఒకవేళ టీమిండియా సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌ను కోల్పోతే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రైయిక్స్

## అఖండ-2లో బాలయ్య శివతాండవం



బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘ-ర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.




## వారణాసి తరవాత మహేశ్‌తో వంగా డైరెక్షన్?




సూపర్ స్టార్ కృష్ణ నట వారసుడిగా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన మహేష్ బాబు, తొలి సినిమాతోనే తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలో ఉన్న అగ్రశ్రేణి స్టార్స్‌లో ఒకరిగా తన స్థానం పటిష్టం చేసుకున్నాడు మహేష్. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ సినిమా 'వారణాసి'తో ప్రపంచవ్యాప్తంగా తన సత్తా చాటించేందుకు సన్నద్ధమవుతున్నారు.. 'వారణాసి'తో వచ్చే ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి తన తదుపరి కెరీర్ ఎలాన్‌ను మహేష్ అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్నాడు. బాలీవుడ్ నుంచి పలువురు టాప్ డైరెక్టర్లు మహేష్ కోసం కథలు సిద్ధం చేసినప్పటికీ, ప్రస్తుతం ఆయన ఎవరి కథనూ వినట్లేదని తెలిసింది. ఇదిలా ఉండగా, ఒకప్పుడు సందీప్ రెడ్డి వంగా ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తుందని అనుకున్నా కూడా ఆ సినిమా అనుకోని కారణాల వల్ల ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఆ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయ్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రభాస్‌తో స్పిరిట్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న సందీప్ రెడ్డి వంగా, మహేష్ కోసం గతంలో చెప్పిన కథను మళ్లీ తీసుకొచ్చినట్లు సమాచారం. మహేష్ ,ఆయన భార్య నమ్రత కలిసి ఆ కథను పూర్తిగా చర్చించి, మహేష్ ఇమేజ్‌కి ఇది బాగా సరిపోతుందని భావించినట్టు తెలుస్తోంది. దీంతో సందీప్‌ను పిలిపించి సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా కొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది.

## 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ




తెలుగు ఓటీటీ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.



## దివి బికినీ బ్లాస్ట్

బిగ్ బాస్ బ్యూటీ దివి వాద్యా అంటే మనందరికీ ఒక క్యూట్ ఇమేజ్ మైండ్ లో ఉంది. ఆమె నవ్వు, మాటతీరు, పద్ధతిగా కనిపించే డ్రెస్సింగ్ స్టైల్ ఆమెకు ఒక ప్రత్యేకమైన ఫాలోయింగ్ ను తెచ్చిపెట్టాయి. కానీ నిన్న ఆమె తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఒక్కసారిగా సర్ ప్రైజ్ అయ్యారు. గతంలో కూడా గ్లామరస్ గా కనిపించింది. కానీ ఈసారి అంతకుమించి అనేలా షాక్ ఇవ్వడం వైరల్ అవుతోంది. ఎప్పుడూ లేనిది దివి ఇంత బోల్డ్ గా కనిపించడం వెనుక కారణం ఏంటా అని అందరూ చర్చించుకుంటున్నారు.సముద్ర తీరంలో బ్లూ కలర్ బికినీలో ఆమె దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. అయితే, దీన్ని అందరూ చూస్తున్నట్లుగా కేవలం ఒక 'గ్లామర్ షో' లాగానో, లేక సినిమా అవకాశాల కోసం విసిరిన గాలం లాగానో చూడలేం. ఈ ఫోటోలలో ఆమె బాడీ లాంగ్వేజ్ గమనిస్తే ఒక కొత్త విషయం అర్థమవుతుంది. ఇది సినిమా ఇండస్ట్రీకి పంపుతున్న సిగ్నల్ కంటే, తనకు తాను చెప్పుకుంటున్న ఒక స్టేట్ మెంట్ లా ఉంది. ఇన్నాళ్లు తన చుట్టూ ఫ్యాన్స్ గీసిన 'హెూమ్లీ' అనే గీతను చెరిపేసుకుని, తన సొంత వ్యక్తిత్వాన్ని స్వేచ్ఛగా ప్రకటిస్తున్నట్లుంది. నా శరీరం, నా ఇష్టం, నా కాన్ఫిడెన్స్ అని ధైర్యంగా ప్రపంచానికి చాటిచెబుతున్నట్లుగా ఆమె ఆటిట్యూడ్ కనిపిస్తోంది. ఒక సెలబ్రెటీగా, ఇన్ని రోజులు ఒక ఇమేజ్ లో ఉండి, హఠాత్తుగా ఇలాంటి ఫోటోలు షేర్ చేయాలంటే చాలా ధైర్యం కావాలి. జనం ఏమనుకుంటారో, ట్రోల్ చేస్తారేమో అనే భయాలను పక్కనపెట్టి, తనకు నచ్చినట్లుగా, తాను కంఫర్టబుల్ గా ఉ ండటంలోనే అసలైన ఆనందం ఉందని ఆమె నిరూపిస్తోంది. ఇది ఇతరులను మెప్పించడానికి కాకుండా, తన కోసం తాను తీసుకున్న నిర్ణయంలా ఉంది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861